

## బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

మంత్రి కొండా సురేఖ

16వ పేజీలో...




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 18, సెప్టెంబర్ 2025 16 పేజీలు






# కలెక్టర్‌నే.. తప్పుపడతావా

- కర్షకుల కన్నీళ్లు తుడిచిన కలెక్టర్‌పై అక్కసు ఎందుకు
- ఏజెన్సీలో నకిలీ విత్తన దందాకి అడ్డుకట్టతో ఎగిసిన అహంకారం జ్వాలలు
- బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో కలెక్టర్ సంగతి చూస్తానని ఆర్గనైజర్ బెదిరింపు
- ఆర్గనైజర్ చేసిన కామెంట్స్ పై మంత్రి సీతక్క ఫైర్
- కేటీఆర్ రైతుల పక్షమా.. నకిలీ విత్తన దళారుల పక్షమా..
- ఏజెన్సీ రైతులు బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- బిఆర్ఎస్ నేత ముసుగులో ఏజెన్సీలో ఆర్గనైజర్ నకిలీ విత్తన దందా..
- ఆర్గనైజర్ వ్యాఖ్యలపైకేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్న మంత్రి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** ఏజెన్సీ ప్రాంతంలో అమాయక గిరిజనుల ఆర్థిక అవసరాలని ఆసరాగా చేసుకుని చట్టాలకు విరుద్ధంగా నకిలీ విత్తన దందా పై ఉవ్వెత్తున ఎగిసి రైతు ఉద్యమం పాఠకులకు విదితమే.కలెక్టర్ ను ఉద్దేశించి బిఅర్ఎస్ నాయకుడు,బహుళ జాతి విత్తన కంపనీ ఆర్గనైజర్ మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.ఈ క్రమంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన రైతులకు బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలు,విత్తనాలు అందజేసిన ఆర్గనైజర్ల మెడలు వంచి రైతులకు నష్ట పరిహారం ఇప్పించిన కలెక్టర్ పై అంత అక్కసు ఎందుకని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో..





9వ పేజీలో...

## వరంగల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖ**

వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ వీ సిటీ ఎదురుగా గల ।దీవీది మైదానంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా



16వ పేజీలో...

## ఆరోగ్యవంతమైన కుటుంబమే.. దేశ సంక్షేమం

- రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

## కలెక్టర్‌నే తప్పుపడతావా

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఏజెన్సీలో నకిలీ విత్తన దందాకి అడ్డుకట్టతో ఎగిసిన అహంకారం జ్వాలలు..**

నకిలీ మొక్కజొన్న విత్తనాల దందాకి అడ్డుకట్ట పడటంతో బిఆర్ఎస్ పార్టీ ముసుగు వేసుకున్న మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్ లో ఆహంకార జ్వాలలు ఎగిసిపడుతున్నాయని మంత్రి సీతక్క అన్నారు. ఈ ఘటనను జీర్ణించుకోలేక కేటీఆర్ సమక్షంలో ములుగు జిల్లా కలెక్టర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఘాటుగా స్పందించారు. నకిలీ విత్తనాలతో రైతుల పాలిట మృత్యువుగా మారి బిఆర్ఎస్ పార్టీ ముసుగుతో రాజకీయ పబ్బం గడుపుతున్న, మొక్కజొన్న విత్తనాల ఆర్గనైజర్ రైతులకు న్యాయం చేసిన కలెక్టర్ నే కేటీఆర్ సమక్షంలో తప్పుపట్టారన్నారు. విత్తనోత్పత్తి అక్రమాలను జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తదితరులు గుర్తించి నష్టపోయిన రైతులకు అండగా నిలిచిన విషయం ఈ సందర్భంగా మంత్రి సీతక్క గుర్తు చేశారు.

**రైతు సమస్యలకు రాజకీయ రంగు పూస్తారా..**

రైతు సమస్యలకి రాజకీయరంగు పూసిన బిఆర్ ఎస్ పార్టీ ముసుగుతో మొక్కజొన్న విత్తనాల వ్యాపారం చేస్తున్న ఆర్గనైజర్ వ్యాఖ్యల పై మంత్రి సీతక్క మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో ములుగు కలెక్టర్ సంగతి చూస్తామని మొక్కజొన్న విత్తనాల విక్రయదారుడు, బీఆర్ఎస్ నాయకుడు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అంటారా అని ప్రశ్నించారు. నకిలీ మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన 900 మంది చిన్న కారు, సన్న కారు, ఆదివాసి రైతులకు నష్టపరిహారం అందడంలో కృషి చేసినందుకు కలెక్టర్ ను తప్పుపడతావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారం పేరుతో రాజకీయ ముసుగులో కొన్ని సంవత్సరాలుగా నకిలీ విత్తనాల వ్యాపారం చేస్తూ రైతులని దగా చేసిన నరసింహమూర్తి వ్యాఖ్యలను విన్న కేటీఆర్ రైతు పక్షపాతా.....లేక దళారులు, నకిలి విత్తన వ్యాపారం చేస్తూ రాజకీయ ముసుగు తొడుక్కున్న ఆర్గనైజర్ల పక్షపతా...అని ప్రశ్నించారు.

రైతుల చావుకు కారణమైన నకిలీ విత్తన కంపెనీల పక్షమా...? లేక కర్షకుల పక్షమా...? కేటీఆర్ తెలపాలన్నారు. నకిలీ మొక్కజొన్న విత్తనోత్పత్తివిత్తనాలు రైతులకు అంటగట్టి గిరిజరైతుల చావుకు కారణమైన దళారుల నుండి రైతులకు నష్టపరిహారం అందివ్వడం ములుగు జిల్లా కలెక్టర్ చేసినది తప్పా...? అని అన్నారు. రైతుల పక్షాన నిష్పక్షపాతంగా పనిచేసే కలెక్టర్ ను కేటీఆర్ సమక్షంలోనే అవమానించినట్టు మాట్లాడుతుంటే కేటీఆర్ స్పందించకపోవడం దురదృష్టకరం అన్నారు. ఆర్గనైజర్ తన యావదాస్తి అమ్మి అయినా సరే కలెక్టర్ ను రాష్ట్రంలో లేకుండా చేస్తా అనడం ఎంతవరకు సభబని అన్నారు. కలెక్టర్ పై చేసిన వ్యాఖ్యలను పునః పరిశీలించుకునికేటీఆర్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు. తన ఆస్తినంతా ధారపోసి బిఆర్ఎస్ ఆధికారంలోకి రాగానే కలెక్టర్ సంగతి చూడాలనడం ఆయన దురహంకార ధోరణికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనోత్పత్తి సాగులో రైతులకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన బహుళ జాతి కంపెనీలు. బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ సేకరించిందని మంత్రి సీతక్క వివరించారు. ఆ వివరాలను బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలు సూక్ష్మంగా పరిశీలించి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాయన్న విషయం కేటీఆర్ గ్రహించాలన్నారు. విత్తనోత్పత్తి సాగులో జరిగిన తప్పును, రైతులు పంట నష్టపోయిన అంశాన్ని విత్తనోత్పత్తి సంస్థలు రాతపూర్వకంగా అంగీకరించాయని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు అందాల్సిన నష్టపరిహారం గత కొన్ని సంవత్సరాలుగా దోచుకుంటున్న ఆర్గనైజర్ కి బహుళ జాతి మొక్కజొన్న విత్తనోత్పత్తి కంపెనీ ప్రతినిధులు ఈ కథలోకి ఎంట్రీ కావడంతో ఆర్గనైజర్ అక్రమాలు బయటపడ్డాయని అన్నారు.

## ఖమ్మం అభివృద్ధి దిశగా భారీ అడుగులు

**సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త, సెప్టెంబర్ 17:

నగరంలోని అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలను కూడా సమానంగా అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ - కైకొండాయగూడెం లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి శంఖుస్థాపన చేశారు. కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం...రూ.133.4 లక్షల వ్యయంతో 6 సిసి రోడ్లురూ.176.1 లక్షల వ్యయంతో 9 సిసి రోడ్లుమొత్తం రూ.309.5 లక్షలతో 15 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారంఅభివృద్ధి నుండి వెనుకబడిన కాలనీలకు ఊరట....మంత్రి మాట్లాడుతూ - "1వ డివిజన్ లోని మారుతినగర్, బాలాజినగర్ పరిధిలో 8 కాలనీలు ఇప్పటివరకు అభివృద్ధి కి నోచుకోలేదు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతాల్లో పనులు ప్రారంభించాం. మళ్లీ వర్షాకాలం రాకముందే అన్ని రోడ్లను పూర్తి చేస్తాం. అనంతరం డ్రెయినేజ్ పనులు కూడా చేపడతాం" అని తెలిపారు. హామీలు నెరవేర్చడమే లక్ష్యం.. .రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ప్రజలకు ఇచ్చిన ఒక్క మాటను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. "భవిష్యత్తులో ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నగరపాలక సంస్థ డీఈ ధరణి కుమార్, ఏఈ నరేంద్ర తేజ, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌ల పక్షాన ఉంటాం

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి కి వినతి**

ఖమ్మం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త::

మా ప్రభుత్వం ఎల్లప్పుడూ జర్నలిస్ట్ ల పక్షానే ఉంటుందని, ఎవరి పైన తప్పుడు కేసులు పెట్టబోదని జర్నలిస్టులు కూడా తమ విధులను బాధ్యతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఖమ్మంలోని ఉపముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ సాంబశివరావు, మరో ఇద్దరు రిపోర్టర్లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. జర్నలిస్టులపై నమోదు చేయబడిన కేసులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి న్యాయం చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్ రావు, ఐజేయు జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కలవకొలను హరీష్ రాజు, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, పొన్నెబోయిన పానకాలరావు, కిరణ్, నరేష్, బండారు శేఖర్, వెంకటేశ్వర్ రెడ్డి, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పాషా, జోషేప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకితభావంతో పని చేయాలి

**డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు**

**ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ నిబంధనలు పాటించాలి**

**వారం రోజుల పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులను వైద్య అధికారులు తనిఖీ చేయాలి**

**ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్య సేవలు పట్ల సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం**

ఖమ్మం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ప్రజారోగ్యం పట్ల ఆసుపత్రులు అంకిత భావంతో పని చేయాలని డిప్యూటీ సిఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు బుధవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, వైద్య అధికారులతో కలిసి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రభుత్వ, 627 ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు అంకితభావంతో మంచి సేవలు అందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎన్ని అవాంతరాలొచ్చినా ప్రజలకు ఇబ్బంది కావొద్దన్న ఆశయంతో చాలా ఆసుపత్రు లను ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ పరిధిలో చేర్చుకొని జిల్లా స్థాయిలో కోఆర్డినేటర్ ల ద్వారా మానిటరింగ్ చేస్తూ కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందని అన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఇన్స్టిట్యూట్లు, ఆసుపత్రులు ఆధునిక సౌకర్యాలతో పాటు క్లినికల్ ఎష్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం నియమ నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి పోల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ లో నాణ్యతలు పాటించాలని, పేషంట్ కు, పేషంట్ తో పాటు వచ్చేవారికి ఆసుపత్రు లలో కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలని, వైద్య సేవలకు, సర్జరీలకు తీసుకునే చార్జెస్ ను రాక్ రేట్స్ చార్ట్ ప్రజలకు కనపడే విధంగా అందుబాటులో ఉంచాలని అన్నారు. వైద్యశాఖ అధికారులు మరో వారం రోజుల పాటు కనీస అవసరాలు, ట్రీట్మెంట్ ప్రోటోకాల్ పద్ధతి, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమ, నిబంధనలు ప్రైవేట్ ఆసుపత్రులు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేయాలని, ప్రజలకు సరైన వైద్యం అందించని, కనీస వసతులు లేని ఆసుపత్రులను, ప్రజల నుండి ఆరోపణలు వచ్చిన ఆసుపత్రులను గుర్తించి రూల్స్ కు విరుద్ధంగా ఉన్న వాటిపై చర్యలు తీసుకోవాలని, వైద్య అధికారులు అప్రమత్తంగా వుండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి, గవర్నమెంట్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.నరేందర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా.చందు నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా మానేజర్ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు హత్యను ఛేదించిన పోలీసులు

## తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్

నెల్లికుదురు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



ఇటీవల మండల కేంద్రంలో ఓ వృద్ధురాలును హత్యచేసి బావిలో పడేసి కలకలం రేపిన సంఘటనకు సంబంధించిన కేసును ఛేదించి,నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్ తెలిపారు. బుధవారం స్దానిక నెల్లికుదురు పోలీస్‌స్టేషన్లో తొర్రూరు సిఐ గణేష్,నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్‌బాబుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ కృష్ణకిషోర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మృతురాలు వీరగాని రాధమ్మ ఇంటిపక్కనే ఉన్న పక్కఇంటిలో గతంలో వీరగాని ఉప్పలయ్య,వీరగాని మహేష్‌లు ఇద్దరు అన్నదమ్ములు ఉండేవారని,అనంతరం వారు స్వంత ఇండ్లు నిర్మించుకుని దూరంగా ఉంటూ జీవనం కొనసాగిస్తున్న తరుణంలో నిందితుడు ఉప్పలయ్యకు కొంతకాలంగా ఒంట్లో అరోగ్యం బాగుండటం లేదు,ఈ క్రమంలో ఏది చేసిన కలిసిరావడం లేదని దానికి కారణం పెద్దమ్మ ఐన మృతురాలు వీరగాని రాధమ్మ తనకు మంత్రాలు చేసిదన్న అనుమానం పెంచుకుని ఏలాగైనా రాధమ్మను చంపాలనే అలోచనను తమ్ముడు వీరగాని మహేష్‌కు వీరగాని ఉప్పలయ్య చెప్పడంతో సరే అనుకున్న వారిందరు అన్నదమ్ములు ఓ పథకం ప్రకారం ఇనుపరాడ్‌ను తీసుకుని ఈ నెల 12న రాధమ్మ గుడుంబా అమ్ముతుండటంతో తాగడానికి అని వెళ్ళి రాత్రి 11గంటల సమయంలో రాధమ్మ పిలువడంతో ఇంటినుండి బయటకి వచ్చిన రాధమ్మను ఇనుపరాడ్‌తో చంపి పక్కనే ఉన్న చేదబావిలో పడేశారు.ఇదంతా జరిగాక దువ్వరాజు అనే వ్యక్తికి వీరు ఫోన్‌చేసి బైక్ తీసుకరమ్మని చెప్పగా,రాజు బైక్ తీసుకొచ్చాడు ఈ బైక్‌పై రాజుతోపాటు అ ఇద్దరు ఉప్పలయ్య,మహేష్‌లు ముగ్గురు కలిసి మాహాబాద్ రొడ్డులోని ఎచ్‌పి పెట్రోల్ బంక్‌లో పెట్రోలు కొట్టించుకుని బ్రాహ్మణకొత్తపల్లి అకేరువాగు బ్రిడ్జివద్దకు వెళ్ళి వాగులో స్నానం చేసి జరిగిన విషయాన్ని దువ్వరాజుకు చెప్పి భయపడ్తుండగా,ధైర్యం కోసం రంగానాయక స్వామి ఆలయం పక్కన దొంతుల నాగమణి బెల్టుషాపుకు రాజును తీసుకుని వెళ్ళి మందు తాగించి అన్నదమ్ములు ఉప్పలయ్య,మహేష్‌లు ఇంటికి పంపించారు.ఈ కేసులో నిందితులకు సహాకరించిన రాజు నిందితుడే కాబట్టి ఉప్పలయ్య,మహేష్,రాజు ముగ్గుర్ని అరెస్టుచేసినట్లు డిఎస్పీ తెలిపారు.హత్య కేసులో గుర్తు తెలియని నిందితుల వివరాలు రాబట్టి,అతి తొందరగా నిందితులను పట్టుకుని,మృతికి సంబంధించిన విషయాన్ని అత్యంత ప్రతిభకనపర్చి కేసును చేదించిన తొర్రూరు సిఐ గణేష్,నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్‌బాబు,పోలీస్ సిబ్బంది శంకరయ్య,రవీందర్,సత్యనారాయణ,యాకయ్య, సుదీర్‌లను డిఎస్పి అభినందించారు.

## నేరాలు-దారుణాలు

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదినోత్సవ వేడుకలు

నర్మెట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



ప్రధానమంత్రి నరేంద్రమోడీ 75వ జన్మదినోత్సవాన్ని బిజెపి శ్రేణులు బుధవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించడంతోపాటు కేక్‌కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు మాట్లాడుతూ మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు బైరగోని ఆంజనేయులు, రంగ్ మురళి, మెతుకు సిద్దులు, రాజబోయిన శ్రీనివాస్, జహంగీర్, చెవుల రాజు, జంగిటి నాగేశ్వర్, గంగం గాల్రెడ్డి, పాతూరి నారాయణరెడ్డి, శ్రీనివాస్, బొల్లం అవినాష్, అరవింద్, చలం, శంకరయ్య, రంజిత్, కపిల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కోసం గ్రామస్థుల ధర్నా

బచ్చన్నపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :

చిన్న రామచర్ల స్కూల్లో పనిచేసి డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి ని చిన్నరామంచర్ల స్కూలుకు బదిలీ చేయాలని గ్రామస్తులు బుధవారం ధర్నా చేశారు. చిన్నరామచర్ల స్కూల్లో పనిచేసి విద్యార్థుల సంఖ్యను పెంచిస్కూలు అభివృద్ధికోసం పని చేసినటువంటి ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డిని తిరిగి చిన్న రామంచర్లస్కూలుకు బదిలీ చేయాలని పిల్లల కుటుంబ సభ్యులు గ్రామస్తులు స్కూల్‌ముందు ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్నటువంటి ప్రజాసంఘాల నాయకులు గంధమల మనోహర్, బుర్రి సుధాకర్, మాజీ సర్పంచ్ అజాం మాట్లాడుతూ స్కూలు అభివృద్ధి కోసం పిల్లల సంఖ్యను పెంచేవిధంగా తల్లిదండ్రులకు భరోసా కల్పించినటువంటి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి ని తిరిగి స్కూల్‌కి బదిలీ చేయాలని మండల, జిల్లా విద్యాధికారులను కోరారు. లేనిచో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, పిల్లల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## తనభూమి హద్దులతో సర్వేచేసి ఇవ్వాలని తహసీల్దార్‌కు వినతి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :



తమ పట్టాభూమి చూపించాలని బాధితురాలు గుర్రాల లలిత నర్సిరెడ్డి తహసీల్దార్ రామనుజచారికి బుధవారం వినతిపత్రం అందించారు. చిన్నరామచర్ల గ్రామానికి చెందిన గుర్రాల లలిత నర్సిరెడ్డిలో చిన్నరామచెర్ల గ్రామరెవెన్యూ అధికారులు 224, 225, సర్వే నెంబర్లు 856/2011 డాక్యుమెంట్తో నాలుగు ఎకరాల ఐదు గంటల భూమి కొనుగోలు చేసి అదే భూమిలో నాటి నుండి ఇప్పటివరకు బోరువేసి పొలముచేసి మక్కా పంటవేశామన్నారు. భూమికి నాలుగు వైపులా కనీలు పాతి ఇనుప కంచతో కంచ ఏర్పాటు చేశామని, వ్యక్తి భూమికి కోర్టు ఆర్డర్ ఐఎ నెం 567/2025 ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉందన్నారు. కాగా, చిన్న రామచర్లకు కొందరు వ్యక్తులు అక్రమంగా తన భూమిలోకి చొరపడి బోరుతోపాటు వేసిన పంటలు కూడా ధ్వంసం చేశారన్నారు. కాగా, తన భూమిని హద్దులతో పాటు సర్వేచేసి ఇవ్వలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందించినట్లు బాధితురాలు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినం సంబరాలు

నర్మెట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



ప్రజాపాలన దినోత్సవం నర్మెట మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో పాఠశాలలో రాజకీయపార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. బిజెపి శ్రేణులు తెలంగాణ విమోచన దినంగా సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండలప్రత్యేక అధికారి కే.జితేందర్‌రెడ్డి తహసిల్దార్ ఎండి.మహసిన్ ముస్తాబా, ఎంపీడీవో అరవింద్ చౌదరి, డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, బిజెపి మండలశాఖ అధ్యక్షులు ధరావత్‌రాజు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు పలు సంఘాల నాయకులు తదితరులు జెండాను ఆవిష్కరించారు.

## ఎంపీడీఓను కలిసిన గ్రామపంచాయతీ సిబ్బంది

బచ్చన్నపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది బుధవారం ఎంపీడీవో మమతాభాయిని కలిసారు. అనంతరం ఇటీవల ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్న ఆమెకు సిబ్బంది ఆల్వాల దయాకర్ ఆధ్వర్యంలోశాలువా కప్పి సన్మానించారు. గ్రామ పంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్నా తమపేర్లు ఆన్లైన్‌లో నమోదు కాలేదని, ఫలితంగా నాన్మల్టీ పర్పస్ కింద మిగిలి పోయామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. దాంతో వేతనాలు తమకు సక్రమంగా రావడంలేదని సమస్యను ఆమె దృష్టికి తీసుకెల్లారు. అదేవిధంగా తమపేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని, వేతనాలు నెలనెల వచ్చేల చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు. ఈ విషయమై ఎంపీడీవో మాట్లాడుతూ నాన్ ఎంపీడబ్ల్యూ సిబ్బంది విషయమై ఉన్నత అధికారులకు నివేదిస్తామని తెలిపారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

బచ్చన్నపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాఆవిష్కరణ చేశారు. బుధవారం మండలకేంద్రంలో సెప్టెంబర్ 17విమోచన దినోత్సవాన్ని బిజెపి మండలఅధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలగే మండలకేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడారు. అలనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాదు సంస్థానాన్ని ముట్టడించింది. అప్పుడు సెప్టెంబరు 17న తెలంగాణా విమోచనం పొంది భారతదేశంలో కలిసిపోయిందన్నారు. విమోచనమైనా, విలీనమైనా హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో కలిసిపోయి, నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలన అంతమై తెలంగాణ ప్రజల గుండెల్లో ఆనంద కెరటాలను ఎగరేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

తరిగొప్పుల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :



ప్రజాపాలన దినోత్సవాన్ని తరిగొప్పుల మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. బిజెపి శ్రేణులు తెలంగాణ విమోచన దినంగా జరుపుకున్నారు. ఎంఆర్ఓ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, బిజెపి మండలఅధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు.




# నియంతల వ్యవహరిస్తున్న కాటారం మండల విద్యాధికారిణీ..!

**-పిఆర్‌టీయు(టిఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీందర్, తిరుపతి**

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కాటారం మండల విద్యాధికారిణీ నియంతల వ్యవహరిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం ఆరోపించారు. కాటారం మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ..మండల విద్యాధికారి శ్రీదేవి నియంతల వ్యవహరిస్తున్నారని, మండలంలోని విద్యాభివృద్ధి సమస్యలపై చర్చించడానికి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని రెండు నెలల క్రితం వినతి పత్రం సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు సమావేశం నిర్వహించలేదని, సెలవులు అడిగినా ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని, కొందరు ఉపాధ్యాయులను జిపిఎస్ లొకేషన్‌తో పాఠశాల నుండి ఫోటో వ్యక్తిగతంగా పంపించాలని బెదిరిస్తున్నారని, డిప్యూటేషన్ విషయంలో ఎలాంటి గైడ్‌లెన్స్ పాటించకుండా తనకు ఇష్టం వచ్చినట్లుగా ఉపాధ్యాయులను సర్దుబాటు పేరుతో, తనకు అనుకూలంగా ఉన్నవారికి కోరుకున్న పాఠశాల ఇచ్చారని, ఒక ఉపాధ్యాయుడు అధికారికంగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నుండి అనుమతితో సెలవుపై వెళ్ళినప్పటికీ అతనికి షోకాస్ నోటీస్ ఇవ్వడం జరిగిందని, దానిపై వివరణ అడిగిన సంఘ నాయకుడిని ఏకవచనంతో అడగడానికి నీవు ఎవరని దురుసుగా మాట్లాడారని



ఆరోపించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న సమస్యలను మండల విద్యాధికారికి తెలియజేయాలనుకున్న ఉపాధ్యాయుడికి సమాధానంగా పాఠశాల మూసివేసి ఇంట్లో పడుకో అని సమాధానమివ్వడం జరిగిందన్నారు. మండల విద్యాధికారి విధుల పేరుతో తన సొంత పాఠశాలకు ఏఘనామం పెట్టడం, జిల్లాలోని అన్ని మండలాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం పేరిట రూ.5,000/- నిధులు వచ్చినప్పటికీ కాటారం మండలంలో ఆ ఊసే ఎత్తకపోవడం జరిగిందన్నారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు లేనట్టుగా సంఘ నాయకులను సంప్రదించి, ప్రతి సంఘం నుంచి ముగ్గురు పేర్లు ఇవ్వమని చెప్పి పేర్లు మరి పెట్టి సన్మానం చేస్తామనడం ఇది చాలా విచారకరం, శోచనీయం అని అన్నారు. సంఘ నాయకులను ఏ విషయంలోను సంప్రదించకపోవడం అన్ని నాకే తెలుసు నేనేం చేసినా నడుస్తుంది నాకు ఎదురేలేదు అనేటువంటి నియంతృత్వ పోకడలో మండల విద్యాధికారి వ్యవహరిస్తున్నారనేది వాస్తవం అని అన్నారు. నన్ను ఎవరు ఏమి చేయలేరని అహంకారంతో ఉపాధ్యాయులను ముఖ్యంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను చులకనగా చూస్తున్నారని, మండలంలో ఏ కార్యక్రమం తీసుకున్న ఆ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోకపోవడం నామమాత్రంగా చేయడం, మండలంలో ప్రతి పాఠశాలను తనిఖీల పేరుతో కేవలం ఉపాధ్యాయులను వేధించడం, వాళ్లు దారిలో కానీ మండల విద్యావరణంలో ఒక కేంద్రంలో కానీ వారికి తారాస పడితే వారిని ఇష్టమొచ్చినట్టు ఏకపదజాలంతో దూషించడం, ఇలాంటివి ఎన్నో సంఘటనలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయుల పరంగా ఎన్నో అవస్థలు, వ్యవస్థలు పడుతున్నప్పటికీని వారి దృష్టికి తీసుకొస్తే వారు మాట్లాడే భాష చాలా అవమానకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి విద్యాధికారిణీ వెంటనే మార్చాలని, వారిని విధుల నుంచి వెంటనే తొలగించి వారి స్థానంలో వేరే మండల విద్యాధికారిని నియమించాలని, అప్పుడు పాఠశాలల యొక్క స్థితిగతులు మారుతాయని, ఒక స్నేహపూర్వక వాతావరణం మండల విద్యావనరుల కేంద్రంలో, మండలంలో ఏర్పడుతుందని ఉపాధ్యాయసంఘ నాయకులు, ఉపాధ్యాయులు కోరుకుంటున్నారని అన్ని సంఘాల ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు కోరారు. సమావేశంలో పిఆర్‌టీయు టిఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రవీందర్, అనపర్తి తిరుపతి, వేణుగోపాల్, రాజు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ప్రస్తుత సమాజానికి అవసరం

**-విద్యార్థి యువజనులు సాయుధ పోరాటాన్ని అధ్యయనం చేయాలి**

**-వారోత్సవాల సభలో జిల్లా కార్యదర్శి భూక్య నవీన్**

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర ప్రస్తుత సమాజానికి అవసరం అని,విద్యార్థి యువజనులు సాయుధ పోరాటాన్ని అధ్యయనం చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సాయుధ పోరాట వారోత్సవాల సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్ అన్నారు. బుధవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండలంలోని ఓడిపిలవంచ గ్రామంలో గుడికందుల దేవేందర్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సభకు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్య నవీన్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఆత్కూరి శ్రీధర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ జిల్లా కన్వీనర్ బంధు సుజాత, కో-కన్వీనర్ బుర్ర స్వాతి, జిల్లా కమిటీ సభ్యులు తోట జ్ఞానేశ్వర్‌లతో పాటు 50మంది యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

మహముత్తారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సంఘం చైర్మన్ సోమ శాంత కుమార్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీరా సుజాత, వేల్పుల సమ్మక్క, సొసైటీ సీఈఓ మార్క శ్రీధర్ గౌడ్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**-కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి**

**-ముగిసిన 69వ ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీలు**

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



69 వ ఎస్‌జిఎఫ్ఐ మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, కోకో టోర్నమెంట్ ఈనెల 15 నుండి17 వరకు కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ స్కూల్లో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. కాగా టోర్నమెంట్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోచ్ఛవ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ హెచ్ రాజేందర్, ఎంఈఓ శ్రీదేవి, ఆదర్శ కరస్పాండెంట్ కరుణాకర్, సాయి హాస్పిటల్ డాక్టర్ బండి శ్రీనివాస్, జోనల్ కన్వీనర్ విజయలక్ష్మి ్ర, మండల కన్వీనర్ రాధా, కో-కన్వీనర్ మంథని శ్రీనివాస్, పిఈటీ రమేష్, మజీమ, వీరన్న, శ్రీధర్, మహేందర్, కాటారం మండలంలోని వివిధ పాఠశాలల పిటి పిడిలు పాల్గొని బహుమతి ప్రధాన చేశారు.

## కబడ్డీ విభాగంలో ద్వితీయ బహుమతి కేజీబీవి కైవసం

**-విద్యార్థినీలను అభినందించిన కస్తూరిభా బృందం**

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



69వ ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి అండర్-14 కబడ్డీ విభాగంలో ద్వితీయ బహుమతి కేజీబీవి కాటారం విద్యార్థినీలు కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ చల్ల సునీత బుధవారం తెలిపారు. రేపు జోనల్ స్థాయిలో జరుగనున్న క్రీడల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థినీలను, పిఈటీ రాజేశ్వరిని ప్రిన్సిపాల్ చల్ల సునీత అభినందించారు.

## ప్రభుత్వ బడులలల్లో హాజరు శాతాన్ని పెంచాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి ముద్రమళ్ల రాజేందర్**

**-కాళేశ్వరం, పలుగుల, పూసుకుపల్లి పాఠశాలల సందర్శన**

కాళేశ్వరం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, పలుగుల, పూసుకుపల్లి గ్రామాల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ముద్రమళ్ల రాజేందర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. వారు యుడైస్, ఎఫ్ఆర్ఎస్, ఎఫ్ఎల్ఎన్, ఎండిఎం పలు రికార్డులను పరిశీలించి, పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. వారి వెంట ప్లానింగ్ కో-ఆర్డినేటర్ రాజగోపాల్, కిషన్ రెడ్డి, కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం అన్నపూర్ణ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు రాజేందర్, పెంటి శ్యామ్, శ్రీధర్, సిఆర్పిలు సతీష్, బాలయ్యలు ఉన్నారు.

## పట్టుబడిన వాహనాలకు నేడు వేలం నిర్వహణ

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వేర్వేరు కేసుల్లో స్వాధీనం చేసుకున్న పలు వాహనాలకు నేడు వేలం నిర్వహణ జరుగుతుందని ఎక్సైజ్ అధికారి కిష్టయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు ధరావత్తుగా 50% సోమ్మును ముందస్తుగా చెల్లించి, మిగిలిన సోమ్మును వాహనం పొందిన తరువాత అదేరోజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తుక్కు వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకోవాలని, వేలంలో వాహనం తీసుకున్న వారు జిఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇట్టి వేలం కార్యక్రమంను నేడు ఉదయం 11గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## స్త్రీల ఆరోగ్యాల పట్ల స్త్రీలకు అవగాహన

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం**

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో స్త్రీల ఆరోగ్యాల పట్ల స్త్రీలకు అవగాహన కల్పించి వీరికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. క్యాన్సర్ వ్యాధి గురించి బ్రెస్ట్ క్యాన్సర్ మోత్ క్యాన్సర్, అండాసియా క్యాన్సర్ ఇవే కాకుండా అన్ని రకాల స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు కంటి, టీబి వ్యాధుల గురించి పరీక్షలు నిర్వహిస్తారని తెలియజేశారు. బుధవారం నుండి మొదలుకొని అక్టోబర్ 2వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో క్యాంపులు నిర్వహించి వారికి తగిన సూచనలు మందులు వైద్యానికి సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేయించడం జరుగుతుందని స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక స్త్రీలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మౌనిక, డాక్టర్ హారిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, ల్యాబ్ టెక్నీషియన్ సాగర్, మహిళ హెల్త్ అసిస్టెంట్లు నిర్మల, కుమ్మరి రజిత, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవం

**-విమోచన కాదు విలీనమే**

**-ఎం సి పి ఐ(యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్**

**దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవం గా కమ్యూనిస్టు శ్రేణులు జరుపుకొని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులకు ఘనమైన నివాళిని అందించడం జరుగుతుందని ఎం సి పి ఐ (యు) పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అన్నారు. బుదవారం దుగ్గొండి మండలం రేబల్లె గ్రామంలో కుసుంబ బాబురావు అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దివంగత మద్ది కాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డిల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 నుండి 1951 వరకు జరిగిందని, ఈ రైతాంగ



సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన ప్రాధాన్యతను సంతరించుకున్నదని, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు దేశాలకు గొప్ప ఆదర్శవంతమైన పోరాట ప్రేరణను అందించిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటం భూమి,భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఈ పోరాటాన్ని కొంతమంది మతోన్మాదులు హిందూ ముస్లింలకు జరిగిన పోరాటంగా చిత్రీకరించడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. సాయుధ పోరాట ఫలితంగా పేద ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమి పంచబడిందని, 4500 మంది అమరులయ్యారని, మూడువేల గ్రామాలు కమ్యూనిస్టుల ఆధీనంలోకి వచ్చాయని, ఇక తెలంగాణ కమ్యూనిస్టు రాజ్యాంగ ఏర్పడుతుందని భావించిన నెహ్రూ ప్రభుత్వం, కమ్యూనిస్టుల చేతిలో పరాభవం తప్పదని గమనించిన నిజాం ప్రభువు, కుట్రపూరితంగా రాజకీయ ఒడంబడిక చేసుకుని 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేసి, కమ్యూనిస్టులపై తీవ్రమైన నిర్బంధాన్ని విధించారని, ఆ క్రమంలోనే రైతాంగ సాయుధ పోరాట వీరులు, ఓంకార్, బి ఎన్ రెడ్డి లాంటి అనేకమంది అజ్ఞాతంలోకి వెళ్లారని అన్నారు. ఈ సాయుధ పోరాటంలో దేవులపల్లి వెంకటేశ్వర్లు, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయబుల్లాఖాన్, షేక్ బందగి, చిట్యాల ఐలమ్మ, తదితరుల పోరాట చరిత్ర భావితరాలకు ఆదర్శమని అట్టి చరిత్రను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాల్లో చేర్చి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు, మాజీ సర్పంచ్ గీసపాక కొమురయ్య, సీనియర్ నాయకులు లాల్ మహమ్మద్, రజ్జబెల్లి, పకిడె చందర్ రావు, పేరబోయిన చేరాలు, ఐలోని, మేరుగు సుధాకర్ లాసాని బాపురావు తదితరులు పాల్గొన్నారు

# పాలను అందిస్తూ... చిన్నారులకు భరోసానిస్తూ

**-ఆదర్శంగా నిలుస్తున్న మాతృమూర్తి లిఖిత**

**ప్రభాతవార్త- చెన్నారావుపేట:**

తన పిల్లలు, తన కుటుంబం అనుకునే నేటి రోజుల్లో ఓ మాతృమూర్తి ఎలాంటి స్వార్థ్యం లేకుండా ఉచితంగా తన పాలను అందిస్తూ ఎంతో మంది చిన్నారులకు భరోసా కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన పల్నాటి లిఖిత ఇటీవలే ప్రసవించింది. తన చిన్నారి కూతురు వేదాన్యకు తగినంత పాలు అందుతున్నాయి. అయినప్పటికి తనదగ్గర



పాల ఎక్కువగా ఉండటంతో వాటిని వృదా చేయకూడదని సంకల్పంతో లిఖితకర్ణాకర్ దంపతులు ముందుకొచ్చారు. కాగా ఇటీవలే హన్మకొండలోని ప్రభుత్వ మాతృశిశు సంరక్షణ కేంద్రానికి నాలుగు లీటర్ల తల్లిపాలను అందించారు. అయినప్పటికి ఇట్టి మాతృమూర్తి పసికందులపై ప్రేమ అనురాగంతో మరోసారి తన పాలను దానంగా ఇచ్చేందుకు ముందుకొచ్చారు. దీంతో మంగళవారం ఏడు లీటర్ల తల్లిపాలను సంరక్షణ కేంద్రానికి ఉచితంగా అందించారు. ఎలాంటి స్వార్థ్యం లేకుండా పేద, అనాథ, చిన్నారులకు ప్రాణం పోస్తున్న ఈ తల్లిని చూసి ఎంతో మంది ఆశ్చర్యపోతున్నారు. ఉచితంగా పాలను అందిస్తున్న లిఖితను వారు అభినందించి ఈమెను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు ప్రశంసించారు.

# దేశ అభివృద్ధి ప్రధాత ప్రధాని నరేంద్రమోది

**-ఘనంగా ప్రధాని మోది జన్మదిన వేడుకలు**

**నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

దేశానికి దిశా నిర్దేశం చేసి, అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మహానాయకుడు నరేంద్ర మోదీ భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. బుదవారం భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోదీ గారి 75వ జన్మదిన వేడుకలు నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో పాల్గొని రక్తదాన మరియు కంటి పరీక్ష శిబిరలను ప్రారంభించారు. అనంతరం రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేసి, అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న మహానాయకుడు నరేంద్ర మోదీ అన్నారు. దేశ



అభ్యున్నతికి, వికసిత్ భారత్ లక్ష్య సాధనకు నరేంద్ర మోదీనాయకత్వం విశేషమైనది. సబ్కా సాథ్ – సబ్కా వికాస్ అనే స్ఫూర్తితో ప్రతి వర్గానికీ మోదీ పాలన చేరువైంది. నియోజకవర్గ యువత భారీగా రక్తదానం చెయ్యడానికి ముందుకు వచ్చారు మరియు యువత వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, ఓబీసీమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, దుంకదువ్వ రంజిత్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, ఖానాపురం మండల అధ్యక్షులు రాధారపు అశోక్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్, సీనియర్ నాయకులు కునమల్లా పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

భారత ప్రధాని నరేంద్రమోది జన్మదినాన్ని పురస్కరించుకొని మడల కేంద్రంలో బుదవారం బిజెపి మండల అధ్యక్షుడు తడుక వినియ్‌గౌడ్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్థానిక ప్రాథమిక వైద్య శాలలో రోగులకు పండ్ల పంపిణి చేపట్టారు. ఈ నేపథ్యంలో మండలంలోని కొంత మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు నర్సంపేట పట్టణంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,

# అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే దొంతి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలో బుదవారం ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ మేరకు లింగాపురం, కోనాపురం, ఉప్పరపల్లి, అక్కల్‌చెడ, అమీనాబాద్, బోజర్వు, లింగగిరి, రామవరం రూపాయలు 2కోట్ల 30లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు సైడు కాల్వల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకే కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఎలాంటి విబేదాలు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతారన్నారు. ఇట్టి నిర్మాణ పనులు నాణ్యత లోపం లేకుండా సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెల్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు, ఎంపిడివో శ్రీవాణి, మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మజీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, ప్రధాన కార్యదర్శి తూటి పావని, తప్పెట రమేష్, సంపత్‌రెడ్డి, బండి హరీష్‌తో పాటు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

**-ఎమ్మెల్యే దొంతి**

**దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి మందపల్లి, మదిరె, అడవిరంగాపురం గ్రామాల్లో బుదవారం సీసీ రోడ్ల శిలాపలకంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా సీసీ రోడ్లను ప్రారంభిస్తున్నామన్నారు. పార్టీ కోసం పనిచేసిన పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. రాష్ట్ర ప్రబుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం సైనికుడిలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పెండెం రామానంద్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, పార్వతమ్మ, ఆవుల నర్సింహరెడ్డి, ఎర్రల్ల బాబు, నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, అప్పాల శ్రీనివాస్, బొనగోని ఆగయ్య, గిన్నె స్వామి, మాదాసి సాంబయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దంజ్యానాయక్, రామారావు, పుప్పాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సునిత, విజేందర్, కూనమల్ల శ్రీనివాస్, రోహిత్, హింగోలి రాజేశ్వర్‌రావు, శివాజీ, రమ, చేరాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛోత్సవాలు

**నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



పట్టణంలోని జడ్పిహెచ్ ఎస్‌లో స్వచ్ఛోత్స వాల కార్యక్రమాన్ని బుదవారం చేపట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఐ.రామకృష్ణ మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని పరిసరాలను పరిశుభ్రంగా ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐ.రామకృష్ణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ నవీన్‌కుమార్, వార్డు ఆఫీసర్ సిద్దార్థ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి: మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుదవారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలసి వివిధ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్ అండ్ బి, పి ఆర్, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్ డబ్లు ఎస్ తదితర శాఖలలో చేపట్టిన నూతన పనులను, మౌలిక వసతుల కల్పన వంటి అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలో వివిధ శాఖలలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రామీణ ప్రాంతాల్లో సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి నెల త్రాగునీటి సరఫరా పై సమీక్ష నిర్వహించుకుని ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు.జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో నూరు శాతం టాయిలెట్ , త్రాగునీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్ ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్యం పై తగిన దృష్టి పెట్టాలని, నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా పై దృష్టి పెట్టాలని, నీటి నమూనాలను ఎప్పటికప్పుడు పరీక్షించి క్లోరినేషన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీటి కలుషితం కారణంగానే ఎక్కువ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయాలని అన్నారు. గత సంవత్సరం ఎక్కువ వ్యాధులు ప్రబలిన గ్రామాలు, వార్డులను గుర్తించి ఈ సీజన్లో జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా డెంగీ కేసులు నమోదు అయితే ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై శుక్రవారం సభ ద్వారా, స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏర్పడిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ఇంజనీరింగ్ విభాగాలు తక్షణ కృషి చేయాలని అన్నారు.విద్యాశాఖ అధికారుల తో సమావేశాలు నిర్వహించి ఉత్తమ ఫలితాలను సాధించుటకు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ అమలు.

మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించేందుకన్న మంత్రి సీతక్క.

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక క్యాంపుల నిర్వహణ.

స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన... మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా ప్రధాన ఆసుపత్రి బుదవారం ఆవరణంలో స్వస్తినారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబము, గ్రామము రాష్ట్రము, దేశం సౌభాగ్యంగా ఉంటుందని, నిపుణుల వైద్య బృందాలతో గ్రామాలలోకి వస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని , వైద్య పరీక్షలతో పాటు అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టాలని అధికారులను సూచించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్లోబలైజేషన్లో అలవాట్లలో మార్పుల వల్ల మనుషుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుందని దీనిని నివారించడానికి పోషకాహార ప్రాముఖ్యతను ప్రజలలోకి తీసుకుపోవాలని వైద్య సిబ్బందిని కోరారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ నిపుణులైన డాక్టర్లతో ప్రతి మండలంలో ఐదు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని దానితోపాటు అన్ని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లలో వైద్య శిబిరాలను సెప్టెంబర్ 17వ తారీఖు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు జిల్లా మొత్తం 65 క్యాంపులతో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముందస్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులను సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు.ఈ వైద్య శిబిరాలలో గుండెపోటు, మధుమేహము, థైరాయిడ్, దీర్ఘకాలిక కిడ్నీ సంబంధిత వ్యాధులు కంటి చర్మ సమస్యలు, గర్భిణీ స్త్రీల సమస్యలు వ్యాధి నిరోధక టీకాలు, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ ఉచిత వైద్య శిబిరాలకు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నుండి నిపుణులైన గైనకాలజిస్ట్ సైక్రియాసిస్ట్ ఈ ఎన్ టి జనరల్ మెడిసిన్ డెర్మటాలజిస్ట్ డెంటల్ వైద్య నిపుణులను పంపిస్తున్నామని వైద్య ఆరోగ్య శిబిరాలలో వైద్య పరీక్షలతో పాటు ఎవరైతే మహిళలకు శస్త్ర చికిత్సలు పడతాయో, వారిని రెఫర్ చేసి ప్రధాని ఆసుపత్రి ములుగులో శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణ కుమారి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జగదీశ్వర్, ప్రధాన ఆసుపత్రి వైద్య నిపుణులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్ డెమో సంపత్, డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయినిగూడెం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు,పాల్గొన్నారు.

# సబ్సిడీ పరికరం అందజేత.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** కలెక్టరేట్ ప్రాంగణంలో బుదవారం జరిగిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్క చేతుల మీదుగా శ్రీ వెంకటేశ్వర గ్రామీణ సమైక్య కంతనపల్లి కి ట్రాక్టర్ సహాయంతో నడిచే విత్తనాలు, ఎరువులు వేసే పరికరాన్ని సబ్సిడీ పై అందచేయడం జరిగింది. ఇందులో సబ్సిడీ 25 వేల రూపాయలు వ్యవసాయ శాఖ నుండి, నాన్ సబ్సిడీ 55 వేల రూపాయలను నీతి ఆయోగ్ నుండి మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్, సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ, కన్నాయి గూడెం మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్, నీతి అయోగ్ రావీష్, మాజీ ఎంపీటీసీ అరుణ్, మాజీ సర్పంచ్ కంతనపల్లి, గ్రామీణ సమాఖ్య అధ్యక్షురాలు, ఉపాధ్యక్షరాలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన దినోత్సవ సంబరాలు.

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. అనంతరం మంత్రి అసెట్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ములుగు వార్త

# వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ గా పీర్ల.కృష్ణబాబు.

ఉత్తర్వులు అందజేసిన జిల్లా విద్యాశాఖ అధికారి.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** వయోజన విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. అందులో భాగం గానే వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ గా పీర్ల కృష్ణ బాబును ఎంపిక చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పీర్ల కృష్ణ బాబు విద్యా బోధన చేస్తూ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటూ సేవా భావం కలిగిన వ్యక్తిగా ప్రజల్లో నమ్మకం ఉంది. గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులను చైతన్య పరుస్తూ విద్యా వంతమైన నవ సమాజ నిర్మాణానికి ఆయన వంతుగా కృషి చేస్తున్నారు . జిల్లా అధికారులు వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ గా పీర్ల కృష్ణ బాబును ఎంపిక చేయడంపై జిల్లా వ్యాప్తంగా ప్రజల నడి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లాస్థాయిలో ఎందరో వయోజన విద్య కోఆర్డినేటర్ కొరకు పోటీ పడినప్పటికీ ఏజెన్సీ మండలమైన వెంకటాపురం మండలానికి చెందిన పీర్ల కృష్ణ బాబుకి ఈ అవకాశం దక్కింది. వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం. జిల్లా వయోజన విద్యా కోఆర్డినేటర్ గా ఎంపికపై జిల్లా అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు పీర్ల కృష్ణబాబు తెలిపారు. వయోజనలను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే లక్ష్య ్యంగా ముందుకు పోతామని వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ పీర్ల కృష్ణ బాబు అన్నారు. సామాజిక సాధికారతలో భాగంగా ఉల్లాస కార్యక్రమం ప్రభుత్వం చేపడుతుందని ఆయన పేర్కొన్నారు వయోజనుల అందరికీ చదవడం రాయడం నేర్పించడమే ఉల్లాస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



# ఐడిఓసి నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) నిర్మాణ పనులను బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన కలెక్టరేట్ భవనం ను కలియ తిరుగుతూ స్టేట్ బోర్డు ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్, సమావేశ మందిరం, వీడియో కాన్ఫరెన్స్ హాలు, ఇతర శాఖల అధికారులకు కేటాయించే గదులను పరిశీలించారు.ఈఈ ఆర్ అండ్ బి కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా గ్రానైట్, ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ మ్యాన్ పవర్ ను పెంచి త్వరితగతిన పనులను పూర్తి చేయాలన్నారు. ఎంట్రన్స్ వద్ద రెడ్ సెల్ తో రోలింగ్ చేయించి సుందరీకరణ పనులు చేయాలని చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ అండ్ బి శ్యామ్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వైజ్ వర్కర్ల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్

**వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి ఎమ్మార్పీఎస్ నాయకులు వావిలాల స్వామి మాది**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 17:** గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వైజ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వావిలాల స్వామి మాదిగ డిమాండ్ చేశారు. ఐటిడిఏ ఆవరణంలో ఆరవ రోజుకు చేరుకున్న నిరవధిక సమ్మెకు హాజరై మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన పాఠశాలలు మరియు హాస్టల్లో పనిచేస్తున్న డైలీవేజి వర్కర్స్ ను పర్మనెంట్ చేయులనీ ,జీవో నెంబర్ 64ను నిలిపివేసి పాత పద్ధతిలోనే జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి అని మరియు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. 212 జీవోను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలి మిగతా వారందరికీ నల్గొండ జిల్లాలో కొంతమందికి ఇస్తున్న విధంగా టైం స్కేల్ ఇవ్వాలి ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేయాలన్నారు గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలనీ, కొత్త మెనూ వల్ల పెరిగిన పని భారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలిఅని, పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలనీ, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులను డయల్వేజ్ వర్కర్లుగా నియమించాలనీ, విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం మరియు ఐడి కార్డులు ఇవ్వాలనీ ,12 నెలలకు వేతనాలు దసరా సెలవులు ,సంక్రాంతి వేసవి సెలవులకు కూడా చెల్లించాలనీ, 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలనీ ,దహన సంస్కారములకు ఖర్చులకు 50 వేలు ఇవ్వాలనీ, వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంటిజెన్సీ వర్కర్లను తరపున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశంమేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏటూరు నాగారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వేంపల్లిజాషువా మాదిగ , చీమల నాగ రాణి, తాటి సూర్య తేజ మడే నాగలక్ష్మి కొప్పులకమల ,చెన్నం నరసయ్య గౌరబోని సత్యం తెల్లం సాంబయ్య ధనసరి పుల్ల లావుడియా సమ్మ పాయం లక్ష్మీనారాయణ కోరగాట్లనర్సింగరావు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో తెలంగాణ విమోచన దినోత్సవం.

**మంగపేట సెప్టెంబర్17 ప్రభాతవార్త.**



మంగపేట లో కమలాపురం మేజర్ గ్రామపంచాయతీ లో అధికారికంగా జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య ఆధ్వర్యం లో జాతీయ పతాకాన్ని గ్రామపంచాయతీ ఇఒ చెన్న రంజిత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నిజాం పాలనలో ఉండడంతో భారత దేశమంతా ఏక కాలంలో విముక్తి కాలేకపోయిందని ఆ నాటి కమ్యూనిస్టు పార్టీలు,కాంగ్రెస్ పార్టీలు స్థానిక నాయకులతో కలిసి పోరాటం చేసిన తర్వాత నెహ్రూ ప్రధాన మంత్రిగా,సర్ధార్ వల్లబ్ భాయ్ పటేల్ ఉప ప్రధాన మంత్రిగా,కేంద్ర హోం మంత్రి గా నిర్ణయాలు తీసుకుని భారత దేశానికి ఎలాగైతే విముక్తి జరిగిందో అట్లాగే భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రానికి కూడా భారత దేశంలో విలీనం చేయాలి అందరూ కలిసి స్వతంత్ర దేశంగా ఉండాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు భారత దేశంలో కలపడం జరిగిందికాబట్టి ఆనాటి కమ్యూనిస్టు పోరాటంలో గాని కాంగ్రెస్ పోరాటంలో గానీ స్వతంత్ర పోరాటంలో చేసినటువంటి పార్టీలు కుల మతాలకు వ్యతిరేకంగా తెలంగాణ విలీనానికి సహకరించారు ఆనాటి విలీన ప్రాంతంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం నిర్వహించుకోవడం చాలా సంతోషం అన్నారు. ఈ యొక్క పోరాటాన్ని కూడా కులాలను,మతాలను అంటగట్టి విభజన రేఖలు సృష్టిస్తున్నారు కొందరు అలాంటిని మానుకోవాలని చెప్పారు. ప్రజా పాలన ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుంది ఆనాడు కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యర్యంలో నెహ్రూ పాలనలో ఈనాడు కూడా రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందని అన్నారుమరొక సారి తెలంగాణ ప్రజలకు విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పచ్చ శేషగిరిరావు సీనియర్ నాయకులు చింతా పున్నారావు జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు మిరియాల శైలజ యువజన నాయకులు బటర్ శెట్టి గౌతం కుమార్. సీనియర్ నాయకులు నిమ్మల రాంబాబు. గ్రామ కమిటీ ఉపాధ్యక్షురాలు పొలసాని సరళ రాణి. ప్రధాన కార్యదర్శి వడ్లకొండ భవాని. ప్రచార కార్యదర్శి ఊరు అనిత. కార్యదర్శి ఇనుగల కవిత. మహిళ గ్రామ బ్లాక్ అధ్యక్షురాలు చుంచు మమత. కోశాధికారి ఆది రేణుక. సహాయ కార్యదర్శులు లక్కీ సత్యవతి. గోమాసు పద్మ. పాల్గొన్నారు.

# అల్లిగూడెం గిరిజనుల కష్టాలు ఎన్నడు తీరేదో,,,?!!

**మేడారం (ప్రబాతవార్త 17)**

దేశం ఆదునిక పరిజ్ఞానంతొ ముందుకు పోతున్నది,ఆదివాసి గిరిజనులను అభివృద్ధి చేసెందుకు ఐ టి డి ఏ ను నెలకొల్పినారు. దీనిద్వార కోట్లాది రూపాయలను కేంద్ర,,రాష్ట ప్రభుత్వాలు మంజూరిచేస్తున్నాయి. కాని ఈ ఆదివాసి గూడెం గిరిజనులకు రోడ్డుసౌకర్యం నోచుకోలేదు. ఆ ఊరు పోవాలన్నా, ఎవరైన అదికారులు వెల్లాలన్నా వాగుదాటాల్సి వస్తుంది అరచేతిలొ ప్రాణాలు పెట్టుకుని దాటవలసి వస్తుంది. అంతెకాకుండా ఎవరికైనా వ్యాదులొస్తె రోడ్డుసౌకర్యం లేదు గుంతలు పడింది కావడికట్టి పేషంటును అందులోమొసుకుని రోడ్డుకు చేర్చాల్సిందే అంటున్నారు. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలానికి 50 కిలోమిటర్ల దూరంలొ దట్టమైన అడవుల్లొ పోచాపురం గుట్టదాటిపోతె ఏడుకిలోమిటర్లు కాలినడకన అల్లిగూడెంకు వేల్లాల్సి ఉంటుంది ప్రదానరోడ్డుకు ఈగ్రామం 3 కిలొమీటర్లు ఉంటుంది. ఈగ్రామంలొ ఉన్న ఇద్దరు మహిళలు గర్భిణితొ పురిటినొప్పులు వస్తె ఒకరిని వాజుదాటించాం, మరోకరిని వర్షంకురుస్తుంటె కావడిలొ



మొసుకుని రోడ్డుకు చేర్చామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈగూడెం గిరిజనుల కష్టాలు ఎన్నడుతీరునో అనేది ప్రశ్నార్థకంగా మారింది. కొడిశల క్రాష్ నుంచి అడవిలొ అయిదు కిలో మిటర్లు వెల్లితె పోచాపురం దర్గా గుట్టవస్తుంది. కిలోమీటర్ల కు పోచాపురం ఈగ్రామానికి ఎడమవైపున బందాల ఉంటుంది. కుడివైపున అల్లిగూడెం, నర్సాపురం, బొల్లెపెల్లి ఉంటుంది. అల్లిగూడెం కు 3 కిలోమిటర్లు దాటితె లింగాల గ్రామపంచాయితీ వస్తుంది. దట్టమైన అడవిలొ ఉంటున్న గిరిజనులు బాహ్యప్రపంచానికి దూరంగా ఉంటుంది ఈగ్రామంలొ చదువుకున్న గిరిజన యువతి యువకులు ఉన్నారటె ఆశ్చర్యమనిపిస్తుంది. ఇప్పటికి ఈగ్రామంలొ ఏమైన వ్యాదులొస్తె అడవితల్లిపై బారంవేసి చెట్లమందును వాడుతూ జీవిస్తున్నారు.

# రామప్పను సందర్శించిన విదేశీయులు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని బుధవారం జర్మనీ దేశానికి చెందిన క్రిష్టియన్ స్లావిక్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చరిత్ర, శిల్పకళా ప్రాముఖ్యత గురించి స్టేట్ టూరిస్ట్ గైడ్ జొన్నలగడ్డ సాయినాథ్, రామప్ప టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు వివరించారు. అనంతరం రామప్ప చెరువు, ప్రకృతి అందాలను తిలకించారు.






# సీసీ రోడ్లకు శంకుస్థాపన

**ప్రభాత వార్త వాజేడు**



ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్లను ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చింతూరు పంచాయతీలో గెర్రెగూడెం చింతూరు గ్రామంలో మంజూరు చేయడం జరిగింది ఈ రోడ్లకు వాజేడు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ప్రత్యేక దృష్టితో 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించడం ఎంతో సంతోష కరమని వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియ జేశారు. వాజేడు మండలానికి మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధం కృష్ణ గుద్దేటి వెంకటేశ్వర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం.

**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:**



వెంకటాపురం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పార్టీ గద్దెల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి తదనంతరం కారణజన్ముడు ప్రియతమ నేత భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు స్థానిక డాక్టర్ గారి తో కలిసిపండ్లు బ్రెడ్ పంచడం జరిగింది అలాగే నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా వెంకటాపురం మండలం వీరభద్రవరం పంచాయతీ లోగల కొప్పుల సాంబయ్య బందా సురేందర్ నరేష్ యువకులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది సీనియర్ నాయకులు ఉప్పల కృష్ణమూర్తి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ మండల ప్రధాన కార్యదర్శులు నోముల శ్రీ కిషన్ సాధన పల్లి విజయ్ కుమార్ సీనియర్ నాయకులు తంగెళ్లపల్లి ప్రసాద్ జల్లికంపల లక్ష్మీపతి ఉప్పల కృష్ణమూర్తి తుమ్మ సర్వేశ్ మండల ఉపాధ్యక్షులు తోటా సతీష్ అంకాల దుర్గ మండల కార్యదర్శి రామిల్ల రాజు కుంజ నరేందర్ చిట్టెం ఈశ్వరరావు యువ మోర్చా నాయకులు ముడుంబా లోకేష్ కల్వచర్ల నవీన్ కొప్పుల సాంబయ్య బందా సురేందర్ నాగేంద్రబాబు ముత్తయ్య బి ఎం ఎస్ ఆటో యూనియన్ నాయకులు అభిమానులు శ్రేయోభిలాషులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17 విలీనం, విమోచన కాదు ముమ్మాటికి విద్రోహ దినమే

పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి

సెప్టెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:బుధవారం కాళోజి జంక్షన్ లో పి డి ఎస్ యు హనంకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 విలీనం, విమోచన కాదు విద్రోహ దినం జరపాలని శిరీషీగ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 17 చరిత్రను పాలకవర్గాలు రాజకీయ పార్టీలు విలీనం, విమోచన పేరుతో చరిత్రలను వక్రీకరిస్తున్నారు అన్నారు. 1948 సెప్టెంబర్ 17 హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు పోరాటం చేసి 3 వేల గ్రామాలను స్వయంపాలన గ్రామాలుగా సాధించుకున్నాయి, 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు చేస్తున్న పోరాటాన్ని ఎదుర్కోలేక నిజాం రాజు నెహ్రూ పటేల్ ప్రభుత్వం దగ్గర తలవంచి రాజభరణం స్వీకరించి ఏవైతే ప్రజలు పోరాటం చేసి సాధించుకున్న 3 వేల గ్రామాలపై నిజాం సైన్యం, పటేల్ మిలటరీ కలిసి దాడి చేసి మహిళలను వివస్త్రను చేసి నాలుగు వేల మందికి పైగా ప్రజలను కాల్చి చంపి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు పంచిన పది లక్షల ఎకరాల భూమిని తిరిగి భూస్వాములకు కుచ్చుటోపి లకు అప్పజెప్పిన రోజును విద్రోహ దినంగా చూడాలి, కానీ రాజకీయ అవసరాల కోసం పాలకవర్గాలు రాజకీయ పార్టీలు విలీనం విమోచన పేరుతో చరిత్రను వక్రీకరిస్తూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రను వారి త్యాగాలను కనుమరుగు చేయాలని కుట్ర జరుగుతుందన్నారు. విద్యార్థులు తెలంగాణ సాయుధ పోరాటం స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తూ రాబోవు తరాలకు వాస్తవ చరిత్రను తెలపాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు హనంకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, జిల్లా నాయకులు ముషారఫ్, డానియల్, నాని, సాయి పాల్గొన్నారు.




## ప్రజలకు అండ కమ్యూనిస్టులే

సిపిఎం మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య

ఐనవోలు,ప్రభాతవార్త




నాడు తెలంగాణలో నిజాం రజాకార్లు,దొరలు భూ స్వా ములు పేద ప్రజలపై చేస్తున్న ఆగడాలకు వ్యతిరేకంగా జరి గిన పోరాటంలో పేదలకు అం డగా నిలబడింది కమ్యూ నిస్టు లేనని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు.బుధవ్వార తెలంగాణ రైతాంగ సాయు ధ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి తెలంగాణతల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. భూమి కోసం భుక్తి కోసం, విముక్తి కోసం వెట్టి చాకిరికిగురి అవుతున్న ప్రజలను ఐ క్యం చేసి వారి నియంత ఆగడా లకు వ్యతిరేకంగా పోరాటం చే సింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.సాయిధ పోరాటంలో బిజెపి పార్టీయే లేదని ఆ పోరా టాన్ని హిందూ,ముస్లిం పోరా టంగా చిత్రీకరించి హిందూ, ముస్లిం మధ్య పోరాటంగా తప్పుడు ప్రచారం చేస్తుంద న్నారు.కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గబ్బెద రామ్ కుమార్,కొంకాల నారాయరెడ్డి .దర్శనాల సంపత్.మడిగే నాగరాజు,గుండెకారి మహేం దర్,కొంకాల కవిత,పోచమ్మ, రైతు సంఘం నాయకులు కొంక టి శంకర్ రెడ్డి.,గుండెకారి బాబురావు,వరికల గోపాల్. లెంకల నరసయ్య,లెంకల న ర్సయ్య,గిరిక గోపాల్,ఏసి రెడ్డి రాజిరెడ్డి,ఎలుకమూరి లలి త,సరోజన ప్రమీల పద్మ,ఎల్ల మ్మ తదితరులు పాల్గొన్నా రు.

## విలీనం, విమోచన పేరుతో చరిత్రను వక్రీకరిస్తే ఊరుకోం

సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కార్యదర్శి నున్నఫ్పారావు

సెప్టెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:బుధవారం సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 విద్రోహ దినంగా జరపాలని పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులోబాగంగా హన్మకొండ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ నగర కార్యదర్శి నున్నా అప్పారావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణలో జరిగింది విలీనం, విమోచన కాదని, ముమ్మాటికీ విద్రోహమే అని అప్పారావు అన్నారు. హైదరాబాద్ సంస్థానంలో నిజాం రాజు చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గ్రామ,గ్రామాన లక్షలాది ప్రజలు తిరుగుబాటు చేసి పది లక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని, 3 వేల గ్రామాలను స్వయంపాలన గ్రామాలుగా సాధించుకొని కమ్యూనిస్టు ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో 1947 స్వాతంత్రం అనంతరం యూనియన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెహ్రూ పటేల్ సైన్యాలు కుట్ర పూరితంగా హైదరాబాద్ సంస్థానంలో ప్రజలకు రక్షణ కల్పించే పేరుతో యూనియన్ మిలిటరీని హైదరాబాద్ రాజ్యంలోకి తీసుకొచ్చి నిజాం రాజు కు రాజభరణం ఇచ్చి



లొంగ తీసుకొని, నిజామ్ సైన్యం పటేల్ మిలిటరీ కలిసి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలు పోరాడి సాధించుకున్న 3 వేల గ్రామాలపై దాడులు చేస్తూ, మహిళలను వివస్త్రాలను చేసి నాలుగు వేలకు పైగా ప్రజలను కాల్చి చంపి ప్రజలు పోరాడి సాధించుకున్న 10 లక్షల ఎకరాల భూమిని భూస్వాములకు కుచ్చుటోపిలకు అప్పజెప్పిన రోజుని విద్రోహ దినంగా చూడాలి అన్నారు. కానీ ఇవ్వాలా రాజకీయ పార్టీలు5 వాళ్ళ అవసరాల కోసం విలీనం, విమోచన పేరుతో చరిత్రను వక్రీకరిస్తున్నారు అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను, వాస్తవాలను ప్రజలకు రాబోవు తరాలకు చెప్పాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. తెలంగాణ రైతాంగ సాధ పోరాటం స్ఫూర్తితో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తీసుకొస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు శంకర్ సుమన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీ వినూత్న సేవా కార్యక్రమం 'యాత్రాదానం'

యాత్రాదానం పోస్టర్ ని ఆవిష్కరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

సెప్టెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. ఆర్టీసీ వైస్ ఛాన్సలర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశాలతో వ్యక్తుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా వారికి టీజీఎస్ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుంది. ఈ సందర్భంగా యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను బుధవారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ వరంగల్ 1 డిపో మేనేజర్ పుప్పాల అర్పిత తో పాటు అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ సంతోష్ కుమార్, మరియు టూర్ ప్యాకేజ్ ఆఫీసర్ రాతిపల్లి సాంబయ్య పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం యాత్ర దానం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసింది. వ్యక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్జీవోలు స్పాన్సర్ చేసి.. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్ళొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోవచ్చు.!!యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.స్థానిక ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్



చేసుకోవచ్చు. ఆర్టీసీ వరంగల్ 1 డిపో టూర్ ప్యాకేజ్ ఆఫీసర్ 8074562195, అసిస్టెంట్ మేనేజర్ 9866 373825, మరియు డిపో మేనేజర్ వరంగల్ 1 9959226047 కి కాల్ చేసి సమాచారం ఇస్తే సంబంధిత ఆర్టీసీ అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు.యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకువస్తున్న టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

# ఘనంగా పీఎం మోడీ జన్మదిన వేడుకలు

ఐనవోలు,ప్రభాతవార్త

మండల కేంద్రంలో బిజెపి మం డల పార్టీ ఆధ్వర్యంలో బుధ వారం తెలంగాణ విమోచన ది నోత్స వాన్ని పురస్కరించుకొనిప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా నాయకులు గుండెకారి కోటే శ్వరరావు హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు.అనం తరం పిఎం మోడీ జన్మదిన సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడారు నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి పొంది స్వే చ్ఛ వాయువులు పీల్చిన రో జుగా భావిస్తామన్నారు.కార్య క్రమంలో బిజెపి పార్టీ జిల్లా కో శిశాధికారి బొల్లపల్లి మహేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు నరికే రాజేష్,శక్తి కేంద్రం ఇం చార్జ్ గుండెబోయిన నరసిం హులు,మండల ప్రధాన కార్య దర్శి పొన్నల రాజు,నాయకులు కోట నాగయ్య, తాళ్లపల్లి వెంకటనారాయణ,తీగల రాజ గౌడ్, కొట్టం రాజు, సోల్తి ప్రసాద్, పొన్నాల శంకర్, వులి సాగర్,



# ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**గీసుకొండ,ప్రభాతవార్త 17 సెప్టెంబర్.**

గీసుకొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. గీసుకొండ మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ గావించారు. మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఎమ్మార్వో, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో, పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ మహేందర్, మండల ఆరోగ్య కేంద్రంలో మెడికల్ అధికారి మరియు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ సెక్రటరీలు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ చరిత్రలో 17 సెప్టెంబర్ కు ఒక ప్రత్యేకత ఉంది, అదేమిటంటే మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో మన దేశం రెండు రకాల పరిపాలన ప్రాంతాలుగా ఉండేది. 1. బ్రిటిష్ వారు ప్రత్యక్షంగా పరిపాలించిన బ్రిటిష్ ఇండియా ఒక భాగం, 2. స్వదేశీ రాజుల పరిపాలనలో ఉన్న సంస్థానాలు




మరో భాగం. మన హైదరాబాదు ప్రాంతం స్వదేశీ రాజుల పాలనలో ఉండేది ఈ హైదరాబాదు ప్రాంతాన్ని నిజాం అనే రాజు రజాకారులను తాపేదారులుగా పెట్టి హైదరాబాదు సంస్థానాన్ని పరిపాలించేవాడు ఈ రజాకారుల పాలన మన తెలంగాణ ప్రాంత ప్రజలను అత్యంత క్రూరంగా ఘోరంగా చిత్రహింసలకు గురి చేసే విధంగా మహిళలకు అనేక ఇబ్బందులను కూడా కలిగించేవారు ఈ క్రూరమైన పరిపాలనకు విరుద్ధంగా మన తెలంగాణ యోధులు ఆదివాసీ యోధుడు కొమురం భీం, తన అమరత్వంతో చరిత్రను వెలిగించిన దొడ్డి కొమురయ్య లాంటి అనేకమంది తెలంగాణ పోరాట యోధులు మన హైదరాబాదు సంస్థానాన్ని నిజాం పరిపాలన నుండి విముక్తి పొందడానికి అత్యంత కృషి చేశారు చివరకు వారి యొక్క కృషి ఫలితంగా సెప్టెంబర్ 17 1948న మన హైదరాబాద్ సంస్థను విముక్తి పొంది ఇండియన్ యూనియన్ లో కలవడం జరిగింది . దీన్ని పురస్కరించుకొని మన తెలంగాణ ప్రాంత ప్రజలు సెప్టెంబర్ 17న 77 సంవత్సరముల నుండి ఈ వేడుకలను జరుపుకుంటున్నాము ఇది ఒక ఆనందకరమైనటువంటి విషయం. దీనిని పురస్కరించుకొని మన తెలంగాణ ప్రభుత్వము ప్రజా పాలనా దినోత్సవంగా తెలంగాణ ప్రజలందరూ ఉత్సవాలను జరుపుకోవాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రమంతా ఆనందోత్సవాలతో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

వరంగల్ వార్త

## ఓంకార స్వరూపుడు విరాట్ విశ్వకర్మ

**సెప్టెంబర్ 17, ప్రభాతవార్త, వరంగల్ కలెక్టరేట్ :**



ఓంకార స్వరూపుడు, స్వయం భువు విరాట్ విశ్వకర్మ భగవానుడు అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుడి జయంతి కార్యక్రమం బుధవారం జరిగింది. విశ్వకర్మ చిత్ర పటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్వ లోకములను, శక్తులను, జీవులను సృష్టించి వానికి గల సృష్టి, స్థితి, లయ సుఖ, ప్రకాశముల కొరకు తన అంశచే మను, మయ, తృష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మర్షులను, బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఇంద్ర, సూర్యాది దేవతా మూర్తులను విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుడు సృష్టించడం జరిగిందన్నారు. ప్రతి కార్యములో విశ్వకర్మ అనుగ్రహం పొంది సుఖ సంతోషాలతో జీవించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారులు పుష్పలత, కందాల శంకరయ్య గౌడ్, వేముల వెంకటేశ్వర్లు గౌడ్, వేణు, సురేందర్, అశోక్, విశ్వకర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



భీమదేవరపల్లి లోప్రజా పాలన దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేష్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ ఎం రాజు, ఐసిడిఎస్, మండల విద్యా కార్యాలయం, మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఇన్చార్జ్ అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలోవివిధ పార్టీల నాయకులు, మహిళలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాల నిర్వహణ

**ప్రభాతవార్త గీసుకొండ.**



గీసుకొండ మండలంలో "స్వస్తు నారి శక్తి పరివార్ " అభియాన్ కింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికీ ఆరోగ్య భాగ్యాన్ని కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆరోగ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా గీసుకొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఉండబడినటువంటి మహిళలందరికీ వైద్య పరీక్షలు నేటి నుంచి . 2 అక్టోబర్ వరకు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారు. ఈ ప్రోగ్రాం యొక్క ఉద్దేశ్యం ఏంటంటే దేశములోని మహిళలందరూ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుంది అనే భావన. ఈ ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రభుత్వ జిల్లా వైద్య ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిద్ధమైంది. ఇది గ్రామస్థాయి నుంచి నగరాల వరకు పిహెచ్సిలు, యూపీహెచ్సీలు, ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలు, పిల్లల కోసం 15 రోజులపాటు స్పెషల్ డ్రైవ్ కింద ముమ్మరంగా ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తారు. దీనివల్ల వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న మహిళలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య సమస్యలు డాక్టర్లు తెలుసుకొని వారికి కావలసినటువంటి సలహాలను మరియు మందులను సమకూరుస్తారు. ఈ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల ద్వారా అధిక రక్తపోటు, షుగర్, ఒరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తారు. వీటిపై మహిళలకు సరియైన అవగాహనను కలిగిస్తారు. గిరిజన ప్రాంతాల్లో ప్రాంతాల్లో సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించి డిసీజ్ కార్డులను అందించి కౌన్సిలింగ్ ఇస్తారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న పరీక్షలు నిర్వహించి గైనకాలజీ, నేత్ర, ఈ ఎన్ టి, నిర్మటాలజి, సైక్రియా ట్రీ, డెంటల్ సర్జరీ తదితర వైద్యులు శిబిరాల్లో మహిళలకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈరోజు గీసుకొండ మండలంలో ప్రత్యేకంగా చిల్డ్రన్ స్పెషలిస్ట్ వచ్చి పిల్లలకి పరీక్షలు చేయడం జరిగింది. ఈ విధంగా వారం రోజులపాటు ఒక్కొక్కరి చొప్పున అన్ని విభాగాలకు సంబంధించిన డాక్టర్లు వచ్చి పరీక్షలు చేసి వారికి కావలసినటువంటి మందులను సలహాలను ఇచ్చేటట్టు గీసుకొండ మండల దవాఖాన అధికారి తెలియజేశారు. మన జిల్లాలో 15 రోజులపాటు నిర్వహించే స్వస్థనారి సత్ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రణాళిక జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో రూపొందించడం జరిగింది. ఇది మన తెలంగాణలోని మహిళలందరికీ ఆరోగ్యమే మహాభాగ్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మంచి ఉద్దేశం అని చెప్పుకోవచ్చు. ఈ ప్రోగ్రామును మన జిల్లాలో మన రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ దేశాయిపేటలోని యూ పి హెచ్ సి లో లాంచనంగా ప్రారంభించారు. దీనివల్ల తెలంగాణ రాష్ట్ర మహిళలందరూ వారి వారి ఆరోగ్యాలను చక్కబరచుకునే అవకాశం వచ్చింది ఇది వారి అదృష్టంగా భావిస్తారు.

## ప్రధాని మోడీ జన్మదిన వేడుక

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



ముల్కనూర్ లో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు బిజెపి కార్యకర్తలు నిర్వహించారు. బుధవారం రోజున మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి రక్తదాన శిబిరం పాల్గొని అనంతరం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ సీనియర్ నాయకులు ఊస కోయిల కిషన్, అంబిర్ కవిత, దొంగల వేణు గూడేల్లి సదానందం ,కంకల సదానందం, దొంగల రానా రమేష్ బొజ్జ పూరి పృథ్వి వికాస్ ప్రతాప్ వీరన్న భాస్కర్ రాజేందర్ రమేష్ జస్వంత్ ప్రశాంత్ అంజి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ

**వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త**



వరంగల్ వీ సిటీ ఎదురుగా గల ,దీవీది మైదానంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజనుద్దేశించి మంత్రి కొండా సురేఖ ప్రసంగించారు. ఆంతకుముందు "విశ్వకర్మ జయంతి సందర్భంగా ఐడిఓసీలో మంత్రి కొండా సురేఖ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి , డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఆర్డీఓ , పుర ప్రముఖులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలను దొంగలించిన దుండగులు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



కొత్తపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూమి వద్ద గొర్రెలను దుండగులు దొంగలించారు. స్థానిక ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన కంచర్ల రాజేందర్ యొక్క భీమదేవరపల్లి మండలంకొత్తపల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమి వద్ద కోళ్ల షెడ్డులో గొర్రెలను కోళ్లను, పెంచుతుండగా మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కోళ్ల ఫామ్ యొక్క పెన్షన్ను తొలగించి 9 గొర్రెలను ఎత్తుకెళ్లినట్టు బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**- అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన ప్రభుత్వవిప్ ఐలయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ప్రభుత్వవిప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఇంచార్జి కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్ పూలబొకేను అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం పోలీస్ అధికారుల నుండి ముఖ్యఅతిథి గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగాప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ముఖ్య అతిథితోపాటు ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్‌కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, జడ్పీ సీఈఓ మాధురిషా, ఆర్డీవో అమరవీరుల స్తూపనికి



నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వవిప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాదు సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77సంవత్సరాలు పూర్తిచేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని ఈ రోజును జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. 1948, సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో అరవై ఏండ్ల స్వీయ అస్థిత్వంకోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం జిల్లాలోని వివిధశాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. వేడుకల అనంతరం బుధవారం నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛోత్సవ్ పక్షోత్సవాలను పురస్కరించుకొని స్వచ్ఛతా హి సేవ 2025లో భాగంగా కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీపాయింట్ వద్ద ప్రభుత్వవిప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, ఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్, అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ సెల్ఫీఫోటోలు దిగి స్వచ్ఛతాయే మన నినాదం, ఆరోగ్యమే అన్నింటి కన్నా ప్రధానమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, వివిధ శాఖల అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

జనగామ వార్త

## ఈనెల 19న జాబ్‌మేళాకు ఇంటర్వ్యూలు

**జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**

నిరుద్యోగ యువతీ యువకులకు కిమ్స్ ఫౌండేషన్, రిసెర్చ్ సెంటర్లో 60ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్స్, హాస్పిటల్ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్‌గా హైదరాబాదులో పనిచేయవలసి ఉంటుందని పదవ తరగతి ఇంటర్ డిగ్రీ విద్యార్హతలుగా పేర్కొన్నారు. అలాగే 18నుండి 30సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని 14వేల నుండి 17వేల వరకు వేతనం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత, యువకులు ఈ నెల 19వ తేదీన ఉదయం 10:30గంటలకు తమ విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో కలెక్టర్ కార్యాలయం జనగామలో జరిగే జాబ్ మేళాలో పాల్గొనాలన్నారు. ఇతర వివరములకు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జై గీత మొబైల్ నెంబర్ 7995430401ని సంప్రదించాలన్నారు.

## ఘనంగా భగవాన్ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు

**జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**



కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్లఐలయ్య, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేశ్ కుమార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ బెన్షాలోమ్ లు భగవాన్ విరాట్ విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని అధికారులు, సంఘనాయకులతో చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగాప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ విశ్వకర్మ దైవికశిల్పి అని, దేవతలకోసం ఆయుధాలు, నగరాలు, రథాలను సృష్టించిన సృజనాత్మకత వ్యక్తిఅని, చేతివృత్తుల ప్రాచుర్యంలోకి తేవాలని, శ్రేయస్సు కోసం పనిముట్లు, యంత్రాలు తయారుచేసి కళాకారుల ప్రాముఖ్యత గుర్తించేందుకు పాటుబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్పి సి.ఇ.ఒ మాధురీషా, డి.సి.పి బి.రాజమహేంద్రనాయక్, ఎ.ఎస్.పి పండేరి చేతన్ నితిన్, జిల్లా విశ్వబ్రాహ్మణ కుల సంఘం అద్యక్షులు రామేశ్వరచారి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కుల మహిళా సంఘం ఉపాద్య క్షులు గంగాభవాని, జనగామ పట్టణ వడ్రంగిసంఘం అధ్యక్షులు సాంబయ్య, పట్టణ కార్పెంటర్స్ సంఘం ఉపాధ్యకులు సిద్దిరాములు, జిల్లా ఎ.ఎం.సి చైర్మన్ శివరాజ్ యాదవ్,



జిల్లా గౌడసంఘం (కే.జి.కే.ఎస్) ప్రధాన కార్యదర్శి బాల్ద్ వెంకటమల్లయ్య, జిల్లాకురుమ సంఘం ప్రధానకార్యదర్శి జాయమల్లేశం, జిల్లా రజక వృత్తిదారుల సంఘం అద్యక్షులు ఎదునూరి మదార్, రాష్ట్ర వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రిదుర్గయ్య, జిల్లా దిశాకమిటి మెంబర్ బి.శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎన్.ఎల్. నరసింహారావు, రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.




## భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**జనగామ టౌన్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**

కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్‌కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూములపై అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, రెవెన్యూ అధికారులతో బుధవారం సమీక్షించారు. సాదా బైనామకు సంబంధించి భూములు కొన్నవారికి, అమ్మిన వారికి నోటీస్‌లు ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి సాదాబైనామ రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 33వేల దరఖాస్తులను పరిష్కరించాలని చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాదా బైనామలలో 33వేల దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని నివేదించారు. తదనుగుణంగా అధికారులకు అదేశాలిచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్ట బోతున్నామని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి సుహాసిని, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. మన్నెంకొండ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**తరిగొప్పుల, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**



వ్యవసాయ యాంత్రికరణపై ఉప మిషన్(ఎస్ఎంఏఎం) పథకం ద్వారా వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తులను మహిళా రైతుల నుండి స్వీకరించబడతాయని మండల వ్యవసాయాధికారి విక్రమ్ మనోహిత్ బుధవారం తెలిపారు. మండలంలోని చిన్న, సన్నకారు రైతులు, ఎస్.టి, ఎస్.సి, మహిళ రైతులకు 50శాతం, బిసి, ఓసి తదితర రైతులకు 40శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరుగుతుందని, బ్యాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్, డిస్క్ హారో, కల్టివేటర్, ఎంబిప్లగ్, కేజ్‌వీల్స్, పుల్డర్, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్, వరిగడ్డి కట్టల మిషన్‌లు అందజేయబడతాయని, కావలసిన రైతులు తమ ఆధార్ కార్డు, పట్ట పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ట్రాక్టర్ సంబంధిత మిషన్లకి ఆర్సీకార్డు జిరాక్స్‌తో అప్లికేషన్‌ఫారం కు జతపరిచి తమ క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో మహిళ మృతి

**తరిగొప్పుల, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**



విద్యుత్తు ప్రమాదానికి గురై మహిళ మృతిచెందిన సంఘటన బుధవారం మండలపరిధిలోని బొంతగట్టునాగారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం బొంతగట్టునాగారానికి చెందిన పిల్లి లింగమ్మ(48) అనే మహిళ మంగళవారం ఉదయం రోజువారి దినచర్యలో భాగంగా ఎలక్ట్రిక్ హీటర్‌తో స్నానానికి నీళ్లు వేడిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని, మృతురాలిభర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## ఘనంగా ప్రజాపాలన జెండా దినోత్సవం వేడుకలు

**బచ్చన్నపేట, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బచ్చన్నపేట మండలకేంద్రంతోపాటు పలు గ్రామాలలోనూ జాతీయజెండా ఆవిష్కరణలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రామానుజాచారి, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి అంబికాసోని, స్థానిక పోలీస్ స్టేషన్ లో నర్మేట సీఐ అబ్బయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీఈవో కాష బాలస్వామి, మండల ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ శ్రీనివాస్, సెంట్రల్ బ్యాంక్‌లో మేనేజర్ గోపీనాయక్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రవి, ఎంఈఓ కార్యాలయంలో వెంకట్‌రెడ్డి, గ్రామపంచాయతీలో కార్యదర్శి అనీల్‌రాజ్, మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ గద్దె వద్ద మహాత్మచారి, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బంగారుమహేష్, పలు గ్రామాలలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీ గద్దెలవద్ద గ్రామశాఖ అధ్యక్షులు, పలు గ్రామాలలోనూ గ్రామపంచాయతీల వద్ద పంచాయతీ కార్యదర్శులు, జెండా ఆవిష్కరణలను ఘనంగా నిర్వహించారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని పేర్కొన్నారు. అదేవిధంగా పోరాడి తెచ్చుకున్న తెలంగాణ లో తెలంగాణ ప్రజలు నయా నిజాం (కేసీఆర్) నిరంకుశ పాలనను అంతమొందించి, ప్రజా పాలన తీసుకువచ్చిన సందర్భంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా ఓబిసి అధ్యక్షుడు ఓర్స్



తిరుపతి, నర్సంపేట మండలం అధ్యక్షులు కత్తి కిరణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కీర్తి, మాజీ కౌన్సిలర్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో పి.రవి, పోలీస్టేషన్లో ఎస్ఐ వి.గోవర్ధన్తో పాటు వివిధ పార్టీ కార్యాలయాల్లో స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలలో పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పతాకావిష్కరణ చేపట్టారు.

**ఖానాపురంలో :** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు, పోలిస్టేషన్లో ఎస్ఐ రఘుపతి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో సునిల్కుమార్, తహసీల్దార్ రమేష్లు జెండా ఆవిష్కరణ చేపట్టారు. ఈ అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆయా కార్యాలయాల సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** మండలంలోని ప్రజాపాలన వేడుకల్లో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను, ఎంఆర్వో రాజేశ్వర్రావు ఆవిష్కరించారు. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో డా.లెక్కల అరుంధతి, ప్రశాంతి మహిళా సమాఖ్య భవనంలో ఎపిఎం రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.కిరణ్రాజ్, దుగ్గొండి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గిర్నిబావి మహాత్మగాంధీ జోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఒడెల మల్లయ్య, మల్లంపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ మంజుల జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీ ఉమారాణి, రాంబాబు, మల్లయ్య, రాజ్కుమార్, రాజేందర్, అనిత, శరత్కుమార్, అధ్యక్షురాలు సరిత, కోశాధికారి హిమరాణి, జ్యోతి, సీసీలు శోభ, కవిత, రంజిత్, ఎంపివో శ్రీధర్గౌడ్ పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### తాపి సంఘం మండల కమిటి ఎన్నిక

**నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల తాపి సంఘాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా సిఐటియు జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘ సభ్యులు తెలియజేశారు. అధ్యక్షునిగా ఖ్యాతం మొగిళి, ఉపాధ్యక్షులుగా రెడ్డి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా బయ్య కుమారస్వామి, కార్యదర్శిగా కదిరిక రాజీరు. కోశాధికారిగా సామల లక్ష్మీనారాయణ, సభ్యులుగా బండి సారయ్య, గాదెర్ల మల్లయ్య, గాజుల ప్రభాకర్, ఎలకంటి చింటు, దార స్వామి, బాషబోయిన ఎల్లస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

### ఘనంగా విశ్వకర్మభగవానుడి జయంతి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మురళి మోహనచారి కరుణాకరా చార్యులు పతాక ఆవిష్కరణ చేశారు. పూజార్ల ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వశాంతి జరగాలని విశ్వకర్మ మహారుద్ర హోమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గండె.శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి మార్త, మార్కండేయ ట్రస్ట్ కమిటీ ఉపాధ్యక్షులు పురాం బద్రీనాథ్, కమిటీ మెంబర్ మురికి మనోహార్, నల్లబెల్లి మండల విశ్వకర్మ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మజీ ఎమ్మెల్యే పెద్ది

**దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పోశాల సారమ్మ, పోశాల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి బుధవారం పరామర్శించారు. కాగా ఇదే గ్రామానికి చెందిన మ్యాక కట్టమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. కాగా ఇటీవల రొట్టె ఉపేంద్ర అనారోగ్యంతో మృతిచెందారు. ఇదే గ్రామానికి చెందిన దండు వంశీకుమార్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.



కాగా ఇదే గ్రామానికి చెందిన ఈదుల సారమ్మ అనారోగ్యంతో మృతిచెందారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇటీవల పోశాల రాజు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన అనుమాండ్ల సమ్మిరెడ్డి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా అతన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్రావు, నాయకులు మేరుగు రాంబాబు, దొనపాటి జనార్ధన్రెడ్డి, మోడెం విద్యాసాగర్, ఎలకంటి కుమారస్వామి, తోటకూరి రమేష్, కత్తి యాకాంబ్రం, గిన్నె భాస్కర్, మొగిళి, తెప్ప శంకర్, సొదారపు రవికుమార్, కోమాండ్ల రమణారెడ్డి, పాలడుగుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడీ కృష్ణారెడ్డి**

**నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడీ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఈ నెల 10 నుండి 17 వరకు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో వారోత్సవాల సభ సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ 1945నుంచి1951 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోర్నాట కొనసాగింది ఆ క్రమంలో నెహ్రూ సైన్యం మరియు నైజం ప్రభుత్వ పోలీసులు గుండాలు దౌర్జన్యాలకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజలు 4000



మంది మరణించారని, ఆ సందర్భంగా ఆ పోరాటం ద్వారా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూములను సాధించుకొని భూమి లేని పేదలందరికీ పంపిణీ చేయడం జరిగింది నాలుగువేల గ్రామాలలో ఈ పోరాటం కొనసాగిందన్నారు. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వీర తెలంగాణ రైతన్న సాయుధ పోరాటం మహారాష్ట్రలోని కొంత ప్రాంతం కర్ణాటకలోని కొంత ప్రాంతం మిగతా తెలంగాణ ప్రాంతంలో నిర్వహించారన్నారు. ఈ పోరాటం స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా గుర్తించి అనేక దేశాలలో పోరాటాలు కొనసాగించడం జరిగింది ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉన్నారు కానీ నేడు కొన్ని పార్టీలు మేము అంటే మేమేవారసులమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆ పోరాటం అనేకమంది చదువురాని నిరుపేదల్ని బంధుకులు పట్టించి పోరాటం చేశారన్నారు. ఆ పోరాటంలో మొదటి అమరుడు దొడ్డి కొమరయ్య ఆ తర్వాత చాకలి ఐలమ్మ ఆంధ్ర మహసభ ద్వారా ఈ పోరాటం నిర్వహించారని, ఆ పోరాట స్ఫూర్తిని తీసుకొని నేడు దేశవ్యాప్తంగా ప్రజలు రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి పెట్టుబడుదారి విధానాలను ఎండగట్టి కార్పోరేట్ పార్టీల విధానాలు ఉండగట్టి తమ కావాల్సిన హక్కుల కోసం మరోసారి దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, కత్తి కట్టయ్య, సూరయ్య, ఎండి ఫరిదా, రుద్రారపు లక్ష్మి, పెండ్యాల సారయ్య, బేసిక మొగిలి, గోనె మల్లారెడ్డి, అన్వర్ వజ్జంతి విజయ, జగన్నాథం కార్తీక్, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, బి లక్ష్మి, కలకోటి అనిలు, గణిపాక విలియం కేరి, యాక లక్ష్మి మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణ పనుల పరిశీలన

**నల్లబెల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణ పనులను రాష్ట్ర అధ్యక్షులు నూతన కంటి ఆనందం, డివిజన్ నాయకులు పొదిల్లా రామచందర్లు పరిశీలించారు. 26 నాడు జరగబోయే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న ఐలమ్మ విగ్రహాన్ని అందరి సహకారంతో పూర్తి చేయాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి రాపాల లక్ష్మీ నారాయణని సూచించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి వైనాల జక్కయ్య పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్**

**పోషణ మాస ఉత్సవాలను విజయవంతం చేయాలి**

**ఆకట్టుకున్న ఆకుకూరల స్టాలు**

**పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు**

చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

బాలింత రోగాలు, శిశు మరణాలను నివారించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు కోరారు. ఈ మేరకు మండలంలోని జూకల్ గ్రామంలో రైతు వేదిక లో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ మాస ఉత్సవాలను వారు ప్రారంభించారు. తొలుత గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్



శర్మలను అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మలు, మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, గండ్ర, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు హాజరై మాట్లాడారు. మూడు సంవత్సరాల నుండి ఐదేళ్ల లోపు కిశోర బాల బాలికలను విధిగా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని, వారికి కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. ప్రతి నెల ఆరోగ్య పరిస్థితి, గ్రోతింగ్, పెరుగుదల లాంటి అంశాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. కిశోర బాల బాలికలతో పాటు గర్భవతులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పిస్తూ, వారికి సైతం పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. ప్రధానంగా కిశోర బాలబాలికలలో నిమోనియా రక్తహీనత ఏర్పడకుండా చూడాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో బాల బాలికలకు ఆటపాటలతో ఫ్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ను అందించాలని తెలిపారు. సమయానుకూలంగా కేంద్రాలను ప్రారంభించాలని, ఇందుకోసం సూపర్వైజర్లు నిత్యం కేంద్రాలను తనిఖీలు చేపట్టాలని తెలిపారు. నేటి నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు జరగనున్న పోషణ మాస ఉత్సవాలను నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇద్దరి పిల్లలకు అక్షరాభ్యాసం, ముగ్గురు గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పోషణ మాస ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం టీచర్లు ఏర్పాటుచేసిన, ఆకుకూరలు, కూరగాయల స్టాళ్లను తిలకించి, సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ ఇమామ్ భాషా షేక్, ఎంపీడీవో జయశ్రీ, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, సూపర్ వైజార్ లు జయప్రద, సరోజన, ఐ సి డి ఎస్ సిబ్బంది తిరుపతి అంగన్ వాడి టీచర్లు, హెల్పర్లు, మహిళలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## చిట్యాల లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



మండలంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలను అధికారులు, వివిధ పార్టీల నాయకులు, బుధవారం ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, వ్యవసాయ మార్కెట్ లో చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి,ఎస్సీ ,బీసీ బాలుర వసతి గృహాలలో వార్డెన్ లు వేణు సింగ్, సతీష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## బి ఎం ఎస్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి

భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త




భారత విశ్వకర్మ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని భూపాలపల్లి ప్రాంతంలో బిఎంఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనులు డిపార్ట్మెంట్ల వద్ద కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ మజ్దూర్ సన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న దేశవ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని భూపాల్ పల్లి ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్ల వద్ద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు పాండ్రాల మల్లయ్య ఈర్ల సదానందం బ్రాంచ్ కార్యదర్శిలు అల్లం శ్రీనివాస్ ,రాజకుమార్ , నారాయణ, రఘుపతి రెడ్డి నాయకులు రమేష్, శ్రవణ్ కుమార్, దామోదర్ రావు, రవికుమార్ కడారి శంకర్ ,కొత్తూరు మల్లేష్ , స్వామి, యూసుఫ్, కటకం శ్రీనివాస్, ఆయా గనుల ఫిట్ సెక్రటరీలు పొట్టి శ్రీరాములు, కె భాస్కర్ ,రాజు, భగవాన్, పవన్, నాగుల రాజయ్య, శీలం రాజు పాల్గొన్నారు

# మాత శిశు ఆరోగ్య పరిరక్షణే కుటుంబానికి పునాది

**రాష్ట్ర గిరిజన డెవలప్ మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్**

చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



మాతా శిశు ఆరోగ్య పరిరక్షనే కుటుంబ ఆరోగ్యానికి పునాది అని రాష్ట్ర గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ సమాజానికి మెరుగైన ఆరోగ్య పరిరక్షణ సేవలు అందించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రధానంగా మహిళలకు చిన్నారులకు ఆరోగ్య సాధికారత కల్పించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తల్లి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే, శిశు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఇద్దరి ఆరోగ్యం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు, గర్భిణీ లకు సమగ్ర వైద్య పరీక్షలు, చిన్నారుల కోసం టీకా కార్యక్రమాలు, పౌష్టికాహారాలపై అవగాహన ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి ఆరోగ్య సదుపాయాలు అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర హామీ ఇచ్చారు. ఈ పథకం విజయవంతం కావడానికి మండల, గ్రామాల అధికారులు ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని కోరారు. అనంతరం విశ్వబ్రాహ్మణుల ఐక్య సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విశ్వకర్మ భగవానుడు సృష్టికి మూలమని అన్నారు. విశ్వబ్రాహ్మణులు కులవృత్తులు చేస్తూ సమాజానికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. కులవృత్తులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, విశ్వకర్మలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. అనంతరం మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్న చందర్ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూలైన రూ 1.90 లక్షల చెక్కును అతనికి అందజేశారు. చందర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్, వైద్య బృందం, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగులకు అందుబాటులోకి రానున్న కమ్యూనిటీ హాల్

భూపాలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



భూపాలపల్లి పైలెట్ కాలని,బస్టాండ్ ప్రక్కన గల సింగరేణి కమ్యూనిటీ హాల్ ని సింగరేణి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలియజేశారు. కమ్యూనిటీ హాల్ విచ్చేసి యూనియన్ ప్రతినిధుల తో కలిసి జరుగుతున్న పనులను, పర్యవేక్షి ంచారు. సూపర్వైజర్లకు, సలహాలు సూచనలు చేశారు, అదేవిధంగా త్వరగా పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో. ఏజీఎం (సివిల్) రవికుమార్, ఎన్విరాన్మెంట్ అధికారి, పోశమల్లు, పర్సనల్ మేనేజర్, కావూరి మారుతి, సివిల్ ఎస్. ఈ బాలరాజు, సెక్యూరిటీ ఆఫీసర్, మురళీమోహన్, యూనియన్ ప్రతినిధులు ఏఐటీయూసీ, మోట పలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సిహెచ్ రమేష్ , తదితర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



మండల కేంద్ర శివారు రాంనగర్ కాలనీకి చెందిన సిఐఎస్ఎఫ్ జవాను ఆరెపల్లి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుం బాన్ని ఆదుకునేందుకు అతడి బాల్య స్నేహితులు ఉపక్రమించారు. ఈ మేరకు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం రూ32 వేల ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాస్, ఆరెపల్లి శరత్ బాబు, తౌటమ్ నవీన్, తూటి చెర్ల రాజేందర్, కటుకూరి రాజు, మారపల్లి అజయ్, పల్లవే న కుమార్, బుర్ర సతీష్, క్యాతం రాజు తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటాను ప్రకటించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త



సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో అర్జించిన లాభాల నుండి కార్మికులకు వాటా ప్రకటించి అందజేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడిదల సమ్మయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరో 15 రోజులలో దసరా పండుగ సమీపిస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం లాభాల వాటాను నేటి వరకు ప్రకటించకపోవడం సరికాదన్నారు. గని కార్మికుల శ్రమతో లాభాలు ఆర్జించిన సింగరేణి సంస్థ ప్రతి ఏటా మాదిరిగా లాభాల వాటాను దసరా పండుగ ముందు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణికి సంబంధించిన డిఎం ఎఫ్టి నిధులను తెలంగాణ రాష్ట్రంలోని పలు పాఠశాలలకు కేటాయిస్తున్న సంస్థ కార్మికులకు వాటాను పంచడంలో ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మధు, బ్రాంచ్ కార్యదర్శి భాషను పెల్లి కుమారస్వామి, నాయకులు వెంకట రాజం, అన్నాడి మల్లారెడ్డి, కాగితపు సురేష్, గుర్రాల రవికుమార్ ,అమ్మ అశోక్ , రాజేందర్, గాండ్ల మొగిలి, అప్రోచ్ బాషా పాల్గొన్నారు

# కలుపుమందు పిచికారి చేయడంతో ఎండిపోయిన వరిపొలం

**-ఫెర్టిలైజర్ షాప్ ఎదుట ధర్నా**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నకిలీ మందులపై వ్యాపారస్థులకు అనేకసార్లు అవగాహన సదస్సులు నిర్వహించినా, స్థానిక వ్యవసాయ అధికారులు పలుమార్లు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించిన కొందరి వ్యాపారస్థుల బుద్ధి మాత్రం మారడం లేదు. అధిక లాభాల కొరకు రైతులను నట్టేట ముంచుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితె.. మహబూబాబాద్ మండలంలోని శనిగపురం శివారు బోడతండాకు చెందిన కౌలు





రైతు బోడ రాంసింగ్ గత నెల 3న పట్టణంలోని శ్రీరాజరాజేశ్వరి పెర్టీలైజర్స్ అండ్ పెస్టిసీడ్స్ దుకాణంలో కలుపు మందు గ్రీన్లబుల్, రేఖా, రాడాన్ తీసుకెళ్లి తాను కౌలుకు చేస్తున్న 5ఏకరాల వరిపొలంలో పిచికారి చేయగా వరి పొలం మొత్తం ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సంబందిత షాప్ ఎదుట రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకోకు సంఘీబావం తెలిపిన నాయకులు మాట్లాడుతూ కల్తీ మందులు విక్రయించడం ద్వారా రైతులు పంట నష్టం పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పెట్టుబడికి రూ.1లక్షా 50వేలు అయిందని, ఎకరానికి రూ.12వేల చొప్పున 5ఏకరాలు కౌలుకు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎరువుల కంపెనీ బాధ్యులు రైతు బోడ రాంసింగ్ పొలం వద్దకు వెళ్లి పరిశీలించి నష్టం జరిగినందున పరిహారం చెల్లిస్తామని షాప్ వద్దకు రామ్మని చెప్పి వెళ్లిపోయారు. దీంతో బాధిత రైతు బుధవారం షాప్ వద్దకు రాగా షాప్ యజమాని మాకు సంబందం లేదు ఎం చేసుకుంటావో చేసుకో అని నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడంతో రైతు చేసేదేమి లేక షాప్ ఎదుట ధర్నాకు దిగాడు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ మహేందర్ రెడ్డి రైతుతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని చెప్పి ధర్నాను విరమింపజేశారు. ఈ మేరకు బాధిత రైతు దుకాణంపై పిర్యాదు చేశారు. ఈ ధర్నాలో పలువురు రైతులు పాల్గొన్నారు.

**-పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి:ఏవో తిరుపతిరెడ్డి**

శనిగపురం శివారు బోడతండాకు చెందిన రాంసింగ్ పొలం ఎండిపోవడంతో అతని పిర్యాదు మేరకు రైతు పొలాన్ని సంర్శించినట్లు వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి తెలిపారు. జరిగిన నష్టాన్ని గుర్తించి తగు న్యాయం చేస్తామని తెలిపారు. ఏవో వెంట ఎఈవో సాయిప్రకాస్, రైతులు రాములు, తదితరులు ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# నరేష్‌రెడ్డి వారసునిగా నేనోస్తున్నాను

**-మాజీ ఎంపి ఆర్.సురేందర్‌రెడ్డి ఆశీస్సులతో**

**-నూకల అభినవ్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి**

మరిపెడ,సెప్టెంబర్17,ప్రభాతవార్త:



దివంగత ప్రజా నాయకుడు నూకల నరేష్‌రెడ్డి వారసునిగా మాజీ ఎంపి ఆర్.సురేందర్‌రెడ్డి ఆశీస్సులతో ప్రత్యక్ష రాజకీయాల్లో శాశ్వతంగా కొనసాగుతానని తనయుడు నూకల అభినవ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పురుషోత్తయాగూడెంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడు నూకల నరేష్‌రెడ్డి విగ్రహావిష్కరణ ఈ నెల 23న ఏర్పాటు చేయడం జరుగుతుందని, మాజీ ఎంపి ఆర్.సురేందర్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నరేష్‌రెడ్డి అభిమానులు, స్నేహయూత్ సభ్యులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అనిరుద్ రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, రాముగౌడ్, బండి వెంకటరెడ్డి, రాంలాల్, అంబరీష, వెంకటరెడ్డి, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలి

బయ్యారం,సెప్టెంబర్17,ప్రభాతవార్త:



నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో తిరుగుబాటు బావుట ఏగురవేసి భూస్వాముల కబంధ హస్తాల్లో ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి మట్టి మనుషులకు తిరుగుబాటును నేర్పించిన ఘన కమ్యూనిస్టు పార్టీదే అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి నాటి పోరాటంలో అమరులైన వీరుల స్మారక కేంద్రాలను ఏర్పాటు చేసి సెప్టెంబర్ 17న విలీన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాదెండ్ల పద్మ, రాజు, కలింగరెడ్డి, రాజు, గౌరమ్మ, మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

బయ్యారం,సెప్టెంబర్17,ప్రభాతవార్త:



మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా బయ్యారం మండల తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడీవో దైవాదీనం, గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# యూరియా కోసం వెళ్తూ ఆటో బోల్తా

**-క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

బయ్యారం,సెప్టెంబర్17,ప్రభాతవార్త:



యూరియా కోసం వెళ్తున్న ఆటో బోల్తా పడి రైతులు గాయాలపాలైన సంఘటన బుధవారం బయ్యారం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితె మండలంలోని గురిమెళ్ల గ్రామానికి చెందిన రైతులు అర్ధరాత్రి యూరియా కోసం ఆటోలో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడగా అందులో ప్రయాణిస్తున్న బోడ కిషన్, మాలోతు మంగమ్మ, గలిగి సారయ్య, బోడ లక్ష్మి, వజ్జ సూరమ్మ, మాలోతు లక్ష్మి, వస్యలు ఉన్నారు. క్షతగాత్రులను మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**-క్షతగాత్రులకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ పరామర్శ:**

యూరియా కోసం వెళ్తూ ప్రమాదం బారిన పడిన రైతులను బుధవారం ఆమె పరామర్శించారు. యూరియా కొరత రైతుల ప్రాణాలమీదకు వచ్చిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో యూరియా అందేవిధంగా చూడాలని అన్నారు. ఆమె వెంట మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్, మురళినాయక్, సత్యనారాయణ, శ్రీను, గురిమెళ్ల నాయకులు ఉన్నారు.

**-గాయాలపాలైన వారికి యూరియా పంపిణీ:ఎస్సై తిరుపతి**

ఆటో ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పొందుతున్న గురిమెళ్ల గ్రామానికి చెందిన క్షతగాత్రులకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారుల సహాయంతో యూరియా పంపిణి చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. దీంతో బాధిత కుటుంబాలు అధికారులకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నగూడూరులో విశ్వకర్మ జయంతి

చిన్నగూడూరు,సెప్టెంబర్17,ప్రభాతవార్త:

మండలకేంద్రంలో విశ్వకర్మలు బుధవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంబుగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణించపడ్డాడన్నారు. విశ్వబ్రాహ్మణ గ్రామ అధ్యక్షులు ఎర్రోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పత్తిపాక వీరనారాయణ, కోశాధికారి వెంకటాచారి, సలహాదారులు పత్తిపాక చంద్రయ్య, జనార్ధన్, సతీష్, విశ్వబ్రహ్మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం విద్రోహదినమే

బయ్యారం,సెప్టెంబర్17,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ముమ్మాటికి విద్రోహదినమేనని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి డివిజన్ నాయకులు రామగిరి బిక్షం అన్నారు. బుధవారం స్థానిక తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద దిద్రోహదినంగా పాటిస్తూ సాయు పోరాటంలో అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో భాగస్వామ్యం చేస్తున్న క్రమంలో సుమారు 3వేల మంది ఉద్యమకారులను హత్య చేసి విలీనం చేసిందని ఇది ముమ్మాటికి విలీనమే గాని విమోచనం కాదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలనకు తెరలేపిందని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ పోరాటాన్ని హిందూ, ముస్లింల మద్య జరిగిన మత యుద్ధంగా చరిత్రను తప్పుగా చూపిస్తుందని తెలంగాణ ప్రజలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులు యువజనులు, ప్రజాస్వామిక వాదులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తుడుం వీరభద్రం, మురళి, బొల్లం సొమక్క, రాకేష్, ఐలయ్య, బుచ్చయ్య, నాగేశ్వరరావు, యుగంధర్, వెంకన్న పాల్గొన్నారు.

# బయ్యారం ఇంచార్జ్ వ్యవసాయ అధికారిగా రాజు

బయ్యారం,సెప్టెంబర్17,ప్రభాతవార్త:



బయ్యారం మండల వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారిగా కే.రాజు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన రాంజీ అనారోగ్య కారణాలతో డివిజన్ కార్యాలయానికి అనుసందానం చేయడంతో జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న కే.రాజు బయ్యారం ఏవోగా ఇంచార్జ్ బాధ్యతలపై వచ్చినట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని ప్రతి రైతుకు యూరియా అందే విధంగా కృషిచేస్తామని హామి ఇచ్చారు. ప్రజలు వ్యవసాయ సంబందించిన సలహాలు, సూచనలు కొరకు నేరుగా తనను కలవవచ్చని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

తొర్రూరు- ప్రభాతవార్త:

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా నూతన కమిటీ,రాష్ట్ర నాయకులు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..జర్నలిజం అనేది ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలని అన్నారు. అందరం కలిసి పనిచేసినప్పుడే ప్రజలకు మేలు చేయగలుగుతామని చెప్పారు. వార్తల సేకరణలో,వాటిని ప్రచురించడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిది అన్నారు.గత ప్రభుత్వాలకంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందన్నారుజర్నలిస్టులకు పింఛన్లు,వారి పిల్లలకు పాఠశాల ఫీజులల్లో రాయితీ, వివిధ కారణాలతో



మృతి చెందిన ప్రతి జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు.త్వరలోనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు కేటాయించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్,జిల్లా గౌరవ అధ్యక్షులు మహేందర్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్, మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు మోహన్ నాయక్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తేజావత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కోశాధికారి బాలు నాయక్, జాటోత్ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## గ్రంథాలయం నిర్మించాలని వినతి



నెల్లికుదురు,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:

మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయంతో విద్యార్థులు, మేధావులు,పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎప్పుడు కూలిపోతుందో అనే భయాందోళనలో ఉన్నారని, తక్షణమే నూతన గ్రంథాలయ నిర్మాణానికి సహకరించాలని సీనియర్ జర్నలిస్ట్ బొద్దు అశోక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం కి బుధవారం హైదరాబాద్ లో టీజేఎస్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ప్రొఫెసర్ కోదండరాం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నూతన నిర్మాణానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చినట్లు అశోక్ తెలిపారు.వినతి పత్రం అందించిన సమయంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి బైరి రమేష్,మాల మానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్,సీనియర్ నాయకులు రవికాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం

తొర్రూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి 75వ జన్మదినం పురస్కరించుకొని బుధవారం పట్టణ కేంద్రంలో కూరగాయల మార్కెట్ వద్ద నరేంద్రమోడి యువసేన ఆధ్వర్యంలో 15 వ వార్డు మాజీ కౌన్సిలర్ కొలుపుల శంకర్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని అన్నారు వారి నిరంతర కృషి వల్ల ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు కొనసాగుతున్నా యన్నారు. ప్రధాని జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేంద్రమోడి యువసేన నాయకులు, అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, పెద్ది సంతోష్, పెద్ది శంకర్, సర్వి వెంకటేష్, రాకేష్, సుధీర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం

నెల్లికుదురు,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:



ఎంపి వద్దిరాజు రవిచంద్ర నిధులనుండి మండలంలోని పెద్ద తండా రూ.5లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను బుధవారం ఎర్రబెల్లి మురళీధర్‌రావు,మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు చేతుల మీదుగా ప్రారంభించినట్లు పెద్దతండా మాజీ సర్పంచ్ బాదావత్ పరమేశ్వర్ తెలిపారు.ఈసందర్భంగా మాట్లాడుతూ...తండాలోని బాదావత్ కిష్టు ఇంటి నుండి బాదావత్ సంతోష్ ఇంటివరకు నూతన సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాకేందర్,బాదావత్ రమేష్,వెంకన్న, అర్జున్,లక్ష్మన్,శారధ,తండా వాసులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ప్రపంచంలోనే భారతదేశం ఆదర్శంగా నిలిచింది

### బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సతీష్

నర్సింహులపేట సెప్టెంబర్17 ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ప్రపంచంలోనే భారతదేశం ఆదర్శంగా నిలిచిందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సూరబోయిన సతీష్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏరా నాగి కుమార్ ఆలకుంట్ల జంపయ్య మెరుగు యాకయ్య సత్యనారాయణ రెడ్డి వీరన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



నెల్లికుదురు,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని ప్రజాపాలన దినోత్సవం నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో బాగంగా బుధవారం జాతీయజెండాను ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు.మండల కేంద్రంలోని తమశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ చంద నరేష్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కుమార్,స్దానిక పోలీస్‌స్టేషన్లో ఎస్సై చిర్ర రమేష్‌బాబులతోపాటు మండలంలోని అయా కార్యాలయాల్లో కార్యాలయ అదిపతులు జాతీయజెండాను ఆవిష్కరించారు.

## పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం

తొర్రూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



పోషకాహారంతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని సిడిపిఓ కే. కమలాదేవి తెలిపారు.డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో తొర్రూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు పోషణ్ బీ -పడాయి బీ పేరిట కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం బుధవారం కొనసాగింది. పోషణ మాసోత్సవాల్లో భాగంగా అంగన్వాడీ టీచర్లకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఏయే కూరగాయలు, ఆకుకూరల్లో పోషకాలు లభిస్తాయో వివరించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ....చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందజేస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం, బాలామృతం ప్లస్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవోలు సంకీర్తన, విజయలక్ష్మి క్క. సూపర్వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి గౌసియా, జలగం సునీత, శోభ, నాగమణి, సమన్వయకర్త నడిగడ్డ అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ప్రజా పాలన వేడుకలు

నర్సింహులపేట,సెప్టెంబర్17 ప్రభాత వార్త:

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ బాబు,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సురేష్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధిక,రైతు వేదికలో వ్యవసాయ అధికారి వినయ్ కుమార్,మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ రామ్మోహన్ రావు,పిఎసిఎస్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సంజీవరెడ్డి,గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు,వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల ప్రగతిని సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి అధికారులు ప్రసంగించారు.రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్ బాబు విద్యార్థినిలకు నోట్ బుక్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

ఇనుగుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



నూతన మండలంలో మొదటి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న కాకిరాల హరిప్రసాద్ డీఎల్పిఓ గా ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్తున్న క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ జిల్లా, మండల నాయకులతో కలిసి మండల కార్యాలయంలో బుధవారం వారికి శాలువా కప్పి సన్మానించి మండలంలో చేసిన సేవలకు గాను కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య,కాలేరు శివాజీ,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, పిఎసిఎస్ డైరెక్టర్ కొట్ట మహేందర్,దేవులపల్లి వెంకన్న,వల్లాల మురళి,రాజు, వెంకన్న నాయకులు పాల్గొన్నారు

## చరిత్రను మలుపు తిప్పిన సెప్టెంబర్ 17

ఇనుగుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు సెప్టెంబర్ 17 అని తాసిల్దార్ తరంగణి అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన సందర్భం 1948 సెప్టెంబర్ 17 తెలంగాణకు విముక్తి లభించిన రోజు దానినే తెలంగాణ విమోచన దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈఓ రూపా రాణి,రైతు వేదికలో ఏవో భూక్యా మహేందర్ లు జాతీయ జెండా ఆవిష్కరించారు అలాగే మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను పంచాయతీ కార్యదర్శులు ఆవిష్కరించారు కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బియ్యం ప్రైవేట్ ఇంట్లో!

**స్వాధీనం చేసుకున్న అధికారులు**

**కస్తూర్బాకు బియ్యంగా గుర్తింపు**

**ట్రాక్టర్ కిరాయి కింద ఇచ్చారట!?**

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

విద్యార్థులకు వండి వడ్డించాల్సిన ప్రభుత్వ బియ్యం ఓ ప్రైవేటు ఇంట్లో ప్రత్యక్షమయ్యాయి. ప్రభుత్వ బియ్యం ఇంట్లో ఉన్నట్లుగా ఫిర్యాదు అందిన నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకులానికి చెందిన బియ్యంగా వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్న అధికారులు వాటిని ఓ ప్రైవేటు డీలరుకు అప్పగించారు. ట్రాక్టర్ కిరాయి డబ్బుల కింద తనకు బియ్యం ఇచ్చారంటూ సదరు ఇంటి యజమాని చెప్పడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బ్రాహ్మణపల్లి కస్తూర్బా గురుకులానికి చెందిన 10 బస్తాల బియ్యం అదే గ్రామ శివారు ఇప్పలతండాకు చెందిన ఇస్లావత్ వీరన్న ఇంట్లో నిల్వ చేసి ఉంచారన్న ఫిర్యాదు మేరకు తొలుత పోలీసులు, ఆ తర్వాత ఆర్ఐ షబనాబేగం అక్కడికి వెళ్లి పరిశీలించారు. బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొందరు యువకులు కూడా జరిగిన విషయాన్ని ఆర్ఐకి వివరించారు. బియ్యం ఇంటికి తెచ్చి పెట్టిన విషయంపై వీరన్నను ఆర్ఐ ప్రశ్నించారు. గురుకులానికి బుధవారం తమ ట్రాక్టర్‌లో 70 బస్తాల బియ్యం తరలించడం జరిగిందని, ట్రాక్టర్ కిరాయి కింద గురుకులం అధికారులు తనకు 10 బస్తాల బియ్యం ఇచ్చారని వీరన్న ఆర్ఐకి చెప్పడం గమనార్హం! కాగా ప్రైవేటు



గృహంలో అక్రమంగా నిల్వ చేసి ఉంచిన ప్రభుత్వ బియ్యాన్ని సివిల్ సప్లయ్స్ అధికారుల సూచన మేరకు స్వాధీనం చేసుకొని ఏపూరు గ్రామ రేషన్ డీలర్ వెంకన్నకు అదేరోజు సాయంత్రం అప్పగించినట్లు ఆర్ఐ షబానాబేగం తెలిపారు. సూర్యాస్తమయం అయిన కారణంగా గురువారం పంచనామా నిర్వహిస్తామని సివిల్ సప్లయ్స్ అధికారులు చెప్పినట్లు ఆర్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం తమ గురుకులానికి బియ్యం వచ్చిన మాట వాస్తవమేనని అయితే అన్‌లోడింగ్ సమయంలో తాను లేనని, కార్యాలయ పనిమీద జిల్లా కేంద్రానికి వెళ్లానని, ఆ తర్వాత ఏం జరిగిందో తనకు తెలియదని కస్తూర్బా ఎస్ఓ సునిత తెలిపారు. ఏదిఏమైనా గురకులం నుండి బియ్యాన్ని అక్రమంగా బయటకు తరలించడానికి భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




## గూడూరులో ఆదివాసీల పెద్దల పండుగ

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



ఆదివాసీల సాంప్రదాయ పండుగల్లో ఒకటైన పెద్దల పండుగ (కొత్తల పండుగ)ను బుధవారం స్థానిక ఆదివాసీ కుటుంబాలు ఘనంగా జరుపుకున్నాయి. ప్రతి సంవత్సరం ఉత్తర కార్తె మొదటి పాదంలో తమ పూర్వీకులను స్మరించుకుంటూ ఆదివాసీలు అటవీప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా బుధవారం గూడూరుకు చెందిన పలు ఆదివాసీ కుటుంబాల వారు సమీప అటవీ ప్రాంతంలో తమ ఆచారవ్యవహారాలతో, సాంప్రదాయ దుస్తులు ధరించి వనదేవతలకు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఆదివాసీలు తమ తొలి పంటలను దేవతలకు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామ దొర పొడుగు కృష్ణమూర్తి, పటేల్ చాపల నాగయ్య, వడ్డె పూజారి దారం స్వామి, ఆదివాసీ కుల పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుక

*కొత్తగూడ సెప్టెంబర్ 17 ప్రభాత వార్త*



స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలోనీ విశ్వకర్మ కమ్యూనిటీ హాల్ వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణ గారు వేదమంత్రోచ్చరణాల మధ్య జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం విశ్వకర్మ అని ఈ పంచకర్మలు అందరికీ మూలం శ్రీ మద్విరాట్ విశ్వకర్మ అని కొనియాడారు అంతేకాకుండా ఈ దేశంలో అసలైన ఇంజనీర్లు విశ్వకర్మలు అని గుర్తు చేశారు ఈ జయంతిని పురస్కరించుకొని మాజీ మండల అధ్యక్షులు కంచర్ల వెంకటాచారి గారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపాక బ్రహ్మాచారి, ఉపేంద్ర చారి, కనకాచారి, కృష్ణచారి, కటకం రవీంద్రా చారి, రాగి విఘ్నేశ్వరాచారి, భిక్షపతి, సత్యం, అబ్బనాపూరి ఉపేంద్రాచారి, పరిపూర్ణ చారి, బోనాల ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం.

*..... కేసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త.*



.....మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాకాంతం కూడా మాట్లాడుతూ భూస్వాముల, పెత్తందార్ల, రజాకార్ల ఆగడాలకు అంతులేకుండా పోతున్న తరుణంలో, తెలంగాణలోఉన్న ప్రతిబిడ్డ పోరాటపటిమగలిగి నిజాం నిరంకుశత్వాన్నిఅంతం చేసినరోజు ఈ రోజు సెప్టెంబర్ 17 . తెలంగాణకు విముక్తి ,స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి విలువలను కాపాడుకోవాలని ఈరోజు గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆదివాసీ సాంస్కృతిసంప్రదాయలు వర్ధిల్లాలి

*కొత్తగూడ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త.*

మండలంలో గాంధీనగర్ లో ఆదివాసీ కొత్తల పెద్దల పండుగను గాంధీనగర్ లో ఉన్న సమ్మక్కసారాలమ్మ గుడి వద్ద గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో గ్రామస్థులు, తుడుం దెబ్బ, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడ లో ఉన్న కుమ్రం భీం విగ్రహం వద్ద భీం !! రాంజీ గోండ్ లకు పూలమాలలు వేసి నివాళిలు అర్పించడం జరిగింది. తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా రాంజీ గోండ్ ఆదివాసీల కోసం, తెలంగాణ ప్రజల విముక్తి కోసం నిర్మల్ కేంద్రం గ పోర్నాట చేసి రాంజీ గోండ్ తో సహా వెయియ్ మంది ఆదివాసీలని మర్రి చెట్టు కీ ఉరి తీయడం జరిగింది ఈ సందర్భంగా రాంజీ గోండ్ కీ నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గాంధీనగర్ లో ఉన్న సమ్మక్క సారాలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివాసీల కొత్తల పెద్దల పండుగను ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. పూజారి మద్దెల రాంబాబు ఆదివాసీ సాంస్కృతిసంప్రదాయలు, ఆచార, కట్టు బట్ల తో పూజలు చేసి కొత్త వెన్నులను అమ్మ వారి గద్దెల వద్ద తోరణలు కట్టి మొక్కులు చెల్లించడం జరిగిందన్నారు.

## ఘనంగా సన్మానం....

కేసముద్రం సెప్టెంబర్ 17 ప్రభాత వార్త..... కేసముద్రం ఎంపీగా మరియు ఇనుగుర్తి ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి జి హరిప్రసాద్ డిఎల్ గా ప్రమోషన్ పై సిర్పూర్ కాగజ్ నగర్ బదిలీ అయి వెళ్తున్న సందర్భంగా బుధవారం కేసముద్ర మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శి మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది జి హరి ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో జే క్రాంతి మాట్లాడుతూ ఎంపీగా మరియు ఇతర బాధ్యతలను సమర్ధవంతంగా పనిచేసి ప్రమోషన్పై వెళుతున్నందుకు ఒకపక్క సంతోషం మరొకపక్క బాధగా ఉందని తెలిపారు. అయినా ఉద్యోగరీత్యా తప్పనిసరిగా వెళ్లవలసి ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంజిఎన్ఆర్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది ఇతరులు పాల్గొని వారిని సత్కరించారు

## గంగారం లో ఘనంగా విశ్వకర్మ జయంతి

*గంగారం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి సందర్భంగా బుధవారం గంగారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ మండల అధ్యక్షుడు కాసుల కృష్ణమాచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణలు అందరూ కలిసి జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో,మంథోజి ప్రకాష్ చారి,దుడికట్ల నాగేంద్ర సత్యనారాయణ,మోహన్, రమేష్,గ్రామ పెద్దలు,బూర్క యాదగిరి,చిన్న వెంక్కటయ్య,చింత రవి,జెజ్జారి నర్స య్య,భూమయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మోడీ 75వ జన్మదిన వేడుకలు

*.కేసముద్రం ,సెప్టెంబరు 17 ప్రభాతవార్త..*

.. భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను పొట్టి శ్రీరాములు సెంటర్ లో భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రధాని మోదీజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేసముద్రం పట్టణంలోని ప్రధాన కూడలిలో బారీ కటౌట్లను పెట్టి మండల శాఖ తరుపున శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా అభిమానులకు పండ్లు మరియు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మండల అధ్యక్షుడిగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూగత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత ప్రధాన మం త్రులు బుల్లెట్ ప్రూఫ్ అద్దాల మధ్య స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిం చుకునే దుస్థితి ఉండేదని విమర్శించారు. నేడు నరేంద్ర మోదీ భారత ను ప్రపంచ దేశాల్లోనే మొదటి స్థానంలో నిలుపుతూ ఈ దేశ ఘన తను చాటి చెబుతున్నారని అన్నారు.బీజేపీ కార్యకర్తలు సామాజిక సేవా, రక్తదాన శిబిరాలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మోదీ నాయకత్వంలో భారతదేశం అనేక సంస్కరణలు, ఆర్థిక వృద్ధితో అంతర్జాతీయ గుర్తింపును సాధించింది. ఆయన సామాన్య జీవనం, అసాధారణ నాయకత్వ ప్రయాణం యువతకు స్ఫూర్తినిస్తోందని అన్నారుకార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

*గంగారం సెప్టెంబర్ 17 ప్రభాతవార్తగంగారం*



మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మున్నర్ బేగం,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలకిషన్,పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ రవికుమార్, విద్య వనరుల కేంద్రంలో ఏం ఈ ఓ రమాదేవి, పలు పాఠశాలలో ఆయా ఉపాధ్యాయులు ప్రజా పాలన సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, లతో కలసి సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై సమీక్ష**

**వరంగల్ బ్యూరో, 17 సెప్టెంబర్, ప్రభాత వార్త**

బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతం లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భం గా నిర్వహించిన సమావేశానికి మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథి గా హాజరైనగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలసి సమీక్షి ంచి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, కలరింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ



ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలిలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. తగినంత లైటింగ్ పారిశుద్ధం మంచినీటి సౌకర్యం , సీటింగ్ ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్ , వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్సు , అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, తెలంగాణ సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిరక్ష్యాన్లికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. ఉర్స్ తో పాటు కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ లలో కూడా ఏర్పాట్లు చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని విజయవంతంగా జరిగేలా ఘనంగా ఏర్పాట్లు చేయాలని మంత్రి అన్నారు. మహిళ సంఘాలచే ఫుడ్ స్టాళ్ల ఏర్పాటు చేయాలని తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని, లైటింగ్ డస్టింగ్ బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు ఏర్పాట్లు చేయడం తో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతునన్నదని, మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షి ంచుకొని ఏమైనా అసంపూర్తి గా మిగిలియున్న పనులు ఉంటే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని, నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ సందర్భంగా ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం, పార్కింగ్, సిసి కెమెరాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిసిపి సలీమా, డిఆర్ ఓ విజయలక్షి ్మ, పోలీస్, ట్రాఫిక్ అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, ఏసీపీ శుభం ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్, డిడబ్ల్యూ ఓ, ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కార్పొరేటర్ ప్రవీణ్ ఉర్స్, కాశిబుగ్గ, రంగశాయిపేట, శివనగర్ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్, కుమార్ మధుసూదన్ రాంమూర్తి సందీప్, బయ్యా స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాపాలన వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48గంటల నుండి ఒక్కొక్కటిగా ఇచ్చిన హామిలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి పథకం అమలు చేసి ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. నిరుపేదలు సైదం కార్పోరేట్‌స్థాయి వైద్యం పొందాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 5లక్షల నుండి 10లక్షలకు పెంచడంతో పాటు అధనంగా 163చికత్సలను అందులో చేర్చుడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే వంటగ్యాస్ సిలెండర్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద వర్గాలకు విద్యుత్ బిల్లుల బారం తగ్గించి గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు పథకంలోభాగంగా నియోజకవర్గానికి 3500చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణమాఫి పథకం కింద రైతులకు 2లక్షల వరకు రుణమాఫి చేయడం జరిగిందన్నారు. రైతుభరోసా కింద ఎకరానికి రూ.12వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నూతన రేషన్‌కార్డులను మంజూరి చేసి జిల్లాలో 558రేషన్ షాపుల ద్వారా 2.70లక్షల కార్డులకు 5,127టన్నుల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటకు మద్ధతు ధరతో పాటు రూ.500బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు రైతుభీమా పథకంలో భాగంగా రూ.5లక్షలతో భీమా చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు, జిల్లా సమాగ్రాభివృద్ధికి నిత్యం కృషిచేస్తున్నారని తెలిపారు. జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స ల్‌టొప్పొ, అనిల్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీటవేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్‌కు కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. బుధవారం జనగామ మండలం శామీర్‌పేటలోని చంపక్‌హిల్స్ వద్ద ఉన్న ఎంసిహెచ్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంను దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించగా జిల్లాలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ లతో కలిసి ఆలేరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంఅంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యంపట్ల శ్రద్ధ తీసుకోకపోవడంతో జన్మించే



శిశువులు ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యంగా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టిపెట్టి యాక్షన్‌ప్లాన్ రూపొందించి ఆరోగ్యంవంతమైన సమాజం కొరకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నదన్నారు .జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ మహిళ అంటేనే కుటుంబమని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపట్ల అశ్రద్ధ చేస్తున్నారనే భావనతో ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు 15రోజులు పాటు ప్రతీవైద్య కేంద్రంలోనూ నిరంతరం సేవలందించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య సేవలను ప్రతీమహిళ తప్పనిసరిగా వినియోగించుకొని సమాజానికి సంపూర్ణ ఆరోగ్యవంతమైన శిశువును అందించాలని కోరారు. మహిళా శిశుఆరోగ్యం కొరకు 14రకాల సేవలు ఈ మెగాశిబిరం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంతేగాక పట్టణంలోని ప్రజలకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రతిరోజు ప్రత్యేక నిపుణులచే సేవలు అందించడం జరుగుతుంద న్నారు. అలాగే జిల్లాలో నాలుగు సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 16ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ద్వారా మండల గ్రామస్థాయిలో వైద్యంఅందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ఆరోగ్యవంతమైన శిశువును అందించేందుకు తీసుకోవలసిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఐదు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జెడ్పి సీఈవో మాధురిషా, ఆర్డీవో గోపిరామ్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లికార్జున్ రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, ఎం.సి.హెచ్ పిఒ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో సుదీర్, డాక్టర్లు స్వర్ణకుమారి, అజయ్, కమల్, గర్భిణీ స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్దే లక్ష్యంగా సమయ సవరణ

**నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



విద్యార్థుల అభివృద్దే లక్ష్యంగా సమయ సవరణ సవరించడం జరిగిందని కళాశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రీపాల అన్నారు. బుదవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలాలు కళాశాలల సమయ సారిని సవరించినందుకు పిఆర్‌టియుటిఎస్ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డికి నర్సంపేట మైనారిటీ గురుకుల అధ్యాపకులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు, అధ్యాపకులకు నూతన టైం టేబుల్ ఒత్తిడి తగ్గించేదిగా ఉందని టైం టేబుల్ సవరించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారిపైన ఒత్తిడి తొలగించే విధంగా నూతన టైం టేబుల్ తయారు చేయుట కొరకు తీవ్రంగా కృషి చేసి అధికారులను ప్రభుత్వాన్ని ఒప్పించినందుకు ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీపాల, నర్సంపేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడం సాంబయ్య , శీలం మల్లయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షానా ఉమామహేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత శ్యామ్ ప్రసాద్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓదెల సురేందర్, మహిళా కార్యదర్శి కల్పన దేవి, మైనార్టీ పాఠశాల కళాశాల అధ్యాపకురాళ్ళు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమం

భూపాలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కృష్ణ కాలనీ లో గల సింగరేణి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగినది అని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. స్వయంగా పాఠశాల ముందు వైపు, వెనుక వైపు ఉన్న పిచ్చి మొక్కలను చెత్తా,చెదారలను, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులతో ,కలిసి శుభ్రం చేశారు. అనంతరం జియం మాట్లాడుతూ ... ప్రతి ఉద్యోగి, విద్యార్థి విద్యార్థినీలు ప్రతి పౌరుడిలో స్వచ్ఛ భారత్ ఆలోచన పదిలంగా ఉండాలని ఆయన కోరారు. పరిశుభ్రత ఒక్క వ్యక్తిగత పరిశుభ్రతకే పరిమితం కాకుండా, సమాజ సంక్షేమానికి మూల స్తంభంగా నిలుస్తుందన్నారు . సింగరేణి సంస్థలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి వారి పని ప్రదేశాలలో, నివాస ప్రాంతాలలో శుభ్రత పాటిస్తూ మిగతా సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. స్వచ్ఛతా నినాదాన్ని ప్రతిసారీ మన జీవితాల్లో భాగం చేసుకోవాలని కోరారు. అందరి కలిసిన కృషితోనే పరిశుభ్రత సాధ్యమౌతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) రవికుమార్, ఎన్విరాన్మెంట్ అధికారి పోశమల్లు, సివిల్ (ఎస్. ఇ) బాలరాజు, అశోక్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ మురళి మోహన్, హెల్త్ ఆఫీసర్, పద్మ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ, మోట పలుకుల.రమేష్, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి సి.హెచ్.రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రజా పాలన దినోత్సవం

భూపాలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో ఏరియా జనరల్ మేనేజర్ ఎ. రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిఎం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ... 1948లో నిజాం పాలన నుండి హైదరాబాద్ రాష్ట్రం విముక్తి పొంది, భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రాత్మక రోజును స్మరిస్తూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు, సామాన్య ప్రజలు చేసిన త్యాగాలు మరువలేనివి, అని నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాలు చేసిన వీరుల రక్త త్యాగాల ఫలితమే ఈ రోజు మనం ప్రజాస్వామ్య పాలనను అనుభవిస్తున్నాం అని అన్నారు. ఈ చరిత్రను గుర్తుంచుకుని, రాష్ట్ర అభివృద్ధికి మనమంతా కలిసి కృషి చేయాలి అని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ప్రజా పాలన దినోత్సవం మనకు స్వయం పాలన, ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తుందని అన్నారు.మనం మన సంస్థకి సంక్షేమం కోసం, పారదర్శకమైన పాలన కోసం నిరంతరం పనిచేయాలన్నారు. ఉద్యోగులు, సిబ్బంది ఈ బాధ్యతను గుర్తించి, సింగరేణి సంస్థకి పురోగతిలో భాగస్వాములు కావాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీయం, (ఐ ఈ డి) జోతి, ఏజీఎం సివిల్ రవికుమార్, ఏ జి యం ఇ !!యం మాధవ ఎర్రన్న, ఎన్విరాల్ మెంట్ అధికారి, టి. పోశ మల్లు, డీజీఎం ఫైనాన్స్, రాజేశ్వర్, డీజీఎం క్వాలిటీ, కృష్ణ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సర్వే అధికారి, సైలెంద్ర కుమార్, పర్చేస్ అధికారి, ప్రదీప్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి, మోట పలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సి ప్రతినిధి, రమేష్, మరియు ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది మరియు ఉద్యోగులు, పాల్గొన్నారు.



## ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యం

### జాతీయ జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, సెప్టెంబర్17, ప్రభాతవార్త



ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యమని, తెలంగాణ ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల అవసరాలు, అభ్యున్నతే ప్రజాపాలన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారదర్శకత, జవాబుదారీతనం ప్రజాపాలనకు మూల సూత్రాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## లింగయ్య కు ఘనంగా అభినందన సభ

చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



మండలంలోని జడల్ పేట ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకొని మండలానికి వన్నె తెచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక పాఠశాలలో లింగయ్యకు ప్రధానోపాధ్యాయురాలు వాసంతి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా పిఆర్టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగూరి సుబాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్ లు హాజరై మాట్లాడారు. ఉత్తమ అవార్డు గ్రహీత నూకల లింగయ్యకు సద్గురువుకు ఉండవలసిన లక్షణాలు ఉన్నట్లు చెప్పారు. క్రమశిక్షణ, అంకిత భావం, సమయపాలన కు పెట్టింది పేరుగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి శ్రీనివాస్, సూధం సాంబమూర్తి, కామెడి సతీష్ రెడ్డి, కానుగుల రఘుపతి, నక్క తిరుపతి, మహేందర్, భాస్కర్, సదయ్య, సుధాకర్, మధు, పావని, శరత్ బాబు, లక్ష్మి, లావణ్య, రజిత, సిఆర్పి తిరుపతి, నరేష్, ప్రసాద్, గాజర్ల శ్రీనివాస్, స్వరూపారాణి, మాజీ సర్పంచ్ కామెడి రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.

చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

మండల కేంద్ర శివారు రాంనగర్ కాలనీకి చెందిన సిఐఎస్ఎఫ్ జవాను ఆరెపల్లి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, టేకుమట్ల మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆది రఘు, సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జంబుల తిరుపతి, చంద్రమౌళి, మాజీ మహేందర్ రెడ్డి, కూన ప్రశాంత్ రెడ్డి, కట్టుకూరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు లాభాల బాట 35 శాతం ఇవ్వాలి

### ఈనెల 19న జరిగే ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలి..

### ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

భూపాలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

సింగరేణి కార్మికులకు వాస్తవ లాభాలను ప్రకటించి వెంటనే లాభాల వాటలో 35 శాతం వాటా కార్మికులకు ఇవ్వాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి త్రీ యూజీ లో మైన్ లో ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. 2024, 25 ఆర్థిక సంవత్సరానికి గాను యాజ మాన్యం ఇప్పటి వరకు వాస్తవ లాభాలను ప్రకటించలేదని, వెంటనే వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం కార్మికుల వాటాను చెల్లించాలని కోరారు. స్ట్రక్చర్ మీటింగ్లో ఒప్పందాలను అమలు చేయడంలో యాజమాన్యం దాటవేత ధోరణి అవలంబిస్తుందని, అందువల్లనే కార్మిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. స్ట్రక్చర్ మీటింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19న సింగరేణి వ్యాప్తంగా జిఎం కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని, ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఎం విజేందర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ, వర్కింగ్ ఇన్స్పెక్టర్, షిఫ్ట్ ఇంచార్జీలు, సేఫ్టీ, మైన్స్, టెంపుల్ , క్యాంటీన్ కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు గని కార్మికులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి తహసిల్దారుపై ఆర్డీవో కు ఫిర్యాదు

### సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్

చిట్యాల, (మొగుళ్లపల్లి) :



సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా అడిగిన సమాచారాన్ని సకాలంలో ఇవ్వడం లేదని మండల తాసిల్దార్ సునీత పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సమాచారాకు చట్టం జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ బుధవారం ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం తనకు తాసిల్దార్ కార్యాలయం నుండి 2024 జులై నుండి 2025 జూలై వరకు ఎస్బిఐ బ్యాంక్ అకౌంట్, జమ ఖర్చు వివరాలు జిరాక్స్ ప్రతులను కోరినట్లు చెప్పారు. దరఖాస్తు చేసిన 40 రోజులకు సైతం తాసిల్దార్ వివరాలు అందించలేదని పేర్కొన్నారు. దీంతో అప్పిలెట్ ఆర్డిఒ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఆర్డిఒ అందుబాటులో లేని కారణంగా ఇన్వార్డ్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న రాజేష్ కు ఫిర్యాదు కాపీని అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి పోశయ్య, కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## విశ్వకర్మల సేవలు మరువ లేనివి

చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

విశ్వకర్మ కులస్తుల సేవలు మరువలేనివని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ మండల శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. విశ్వకర్మ విశ్వానికి మూలమన్నారు. విశ్వకర్మ నుండే పంచదాయక కులాలు పుట్టాయని పేర్కొన్నారు. విశ్వకర్మల సేవలు చరిత్రలో లిఖించబడి ఉన్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భగవతాచారి, జిల్లా నాయకుడు రంగాచారి, మండల ప్రధాన కార్యదర్శి చిలుముల రాజమౌళి, నాయకులు కలవచర్ల కృష్ణమాచార్యులు, రాకేష్ చార్యులు, బలబత్తుల రాజేష్ చార్యులు, పోలోజు అఖిల్ చార్యులు, వద్దూరి బ్రహ్మాచార్యులు, మంచుజుల జగదీశ్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ

**ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్**

**భూపాలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు గుర్తుంటాయని, నాలుగు కోట్ల ప్రజల సంక్షేమమే గీటురాయిగా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని, తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులని, వారి ఆలోచనలే ప్రభుత్వ ఆచరణ, వారి ఆకాంక్షలే... ప్రభుత్వ కార్యాచరణ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77 సంవత్సరాల క్రితం తెలంగాణ గడ్డపై రాచరికానికి, నియంతృత్వానికి, పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా సాయుధ వీరులు నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను ముట్టడించి తెలంగాణ బానిస సంకెళ్ళ తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948న మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైందన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం రాచర ఆనాటి సాయుధ పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రస్థానంలో అత్యంత కీలకమైన రోజని, ఈ శుభదినాన్ని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసి... ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం 4 కోట్ల ప్రజల ఆకాంక్ష, వారి ఆలోచన, నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి, గడిచిన పదేళ్లలో ప్రజలు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో తమ బాధలు తీరతాయని ఆశించారో అవి నెరవేరలేదన్నారు. ప్రభుత్వ ఆశ, ఆలోచన, ఆచరణ ప్రతీది ప్రజా కోణమేనని, అందుకే ఈ శుభ దినాన్ని ప్రజా పాలన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా, బాధ్యతగా ఉండాలని, ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ఉండాలని, అమరుల ఆశయాలు ఉండాలని, యువత ఆకాంక్షలు ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ, విధ్వంసమైన తెలంగాణ పునరుజ్జీవనానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉద్యమ కాలంలో తెలంగాణ ఆకాంక్షలను గళమెత్తి వినిపించిన అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని గత సవంత్సరం డిసెంబర్ 9న అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసుకున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఏక కాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతులకు రుణమాఫీ చేశామని, ప్రతి ఒక్క అర్హుడు రుణమాఫీ లబ్ది పొందేలా చేశామని అన్నారు. 6 నెలల వ్యవధిలో 18 వేల కోట్ల రూపాయలు 22 లక్షల రైతుల ఖాతాల్లో వేసిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదని సగర్వంగా చెబుతున్నానని, ఇదీ రైతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క కమిట్మెంట్ అని స్పష్టం చేశారు. జిల్లాలో కోటి 58 లక్షల మంది ఆడబిడ్డలు ఉచిత బస్సు ప్రయాణాలు చేశారని, దీనివల్ల ఆడబిడ్డలకు 81 కోట్ల 11 లక్షల రూపాయలు ఆదా జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి దశలో జిల్లాకు 3 వేల 834 ఇళ్లు మంజూరు చేశామని, ప్రతి ఇంటి నిర్మాణానికి ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నామని, 2 వేల 570 ఇండ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉండగా 15 కోట్ల 85 లక్షల రూపాయలు చెల్లించామని పేర్కొన్నారు. రైతుబరోసా క్రింద కేవలం 9 రోజుల్లోనే 115963 మందికి 139 కోట్ల 54 లక్షల 73 వేల రూపాయలు పెట్టుబడి సాయం అందించామని, 29 వేల 683 మందికి 299 కోట్ల 34 లక్షల 47 వేల రూపాయలు రుణమాఫీ చేశామని తెలిపారు. ప్రభుత్వమే బీమా చెల్లిస్తూ అమలు చేస్తున్న రైతుబీమాలో నమోదైన 83,750 మందిలో మరణించిన 358 రైతు కుటుంబాలకు 17 కోట్ల 90 లక్షలు చెల్లించామని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, మహిళలు పెద్దఎత్తున బతుకమ్మను పేర్చి ఆట, పాటలతో కొలిచే వేడుకని, ఈ పండుగలను మహిళలు ఘనంగా జరుపుకోవాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 8 వేల 129 మహిళా స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్న 85,083 మంది మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. ఈ వేడుకల్లో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పి నరేష్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై గీతాలు ఆలపించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన స్వచ్ఛత హీ సేవ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి, స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేపించారు.



## విశ్వ కర్మ జయంతి వేడుకలు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో నీ ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వ కర్మ జయంతి వేడుకలలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డా బెల్లయ్య నాయక్, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, జ్యోతి ప్రజ్వలన చేసి, వివిధ కుల సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ మాట్లాడుతూ క్రీస్తు పూర్వం వేల సంవత్సరాల క్రితం రచించిన వేదాలలో విశ్వకర్మభగవానుని గురించి ప్రస్తావించబడిందని ఆనాటి కాలంలో విశ్వకర్మ మహర్షి మనకు కర్మయోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడని పేర్కొన్నారు. ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైందని తెలిపారు. అనేక రకాల అద్భుత కళ్ళకందాలు విశ్వకర్మ తయారు చేశారని, ఇప్పటికీ దేశంలో చాలా చోట్ల విశ్వకర్మలు చెక్కిన శిల్పాలు ఉన్నాయి అని ప్రపంచంలో మొట్టమొదటి ఇంజనీర్ అని విశ్వ కర్మ భగవానునని కొనియాడారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..విశ్వకర్మ భగవానుడు సృష్టికి మూలం అని ఆయన వారసులుగా విశ్వబ్రాహ్మణులు కుల వృత్తులు చేస్తూ సమాజానికి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. విశ్వకర్మలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ప్రభుత్వం కుల వృత్తులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. విశ్వకర్మలు కొన్ని చోట్ల దేవాలయాల్లో పూజారులుగా కొనసాగుతున్నారని వారికి ప్రభుత్వం నుండి దీప దూప నైవేద్యాల పథకం ద్వారా గౌరవ వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు విశ్వకర్మ భగవానుని చరిత్ర భవిష్యత్తు తరాలకి అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, సహాయ సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీకే 6వ గనిని పరిశీలించిన నాయకులు


**భూపాలపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు కేటీకే 6 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ బావిని సందర్శించడమైనది. అలాగే వన్ స్పీ 15 లెవెల్ లో జరిగినటువంటి ప్రమాదం గురించి మైన్ లోకి దిగి తెలుసుకోవడం జరిగినది. అలాగే మాన్ రైడింగ్ పనుల గురించి కూడా తెలుసుకోవడం జరిగినదిఈ కార్యక్రమంలో మధుకర్ రెడ్డి తో పాటు, ఏరియా స్ట్రక్చర్ కమిటీ మెంబర్ షేక్ హుస్సేన్, పిట్ సెక్రటరీ చిరుత లక్ష్మీనారాయణ, దాసరి శ్రీనివాస్, రవి, ఎస్ శ్రీనివాస్, రాజశేఖర్, లింగయ్య, రాములు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.

**చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



విద్యార్థుల ఫీజు బకాయిలను చెల్లించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని చెప్పారు. గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలను పెంచి, నాణ్యమైన భోజనము అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విద్యను కార్పొరేట్ సాయికి దీటుగా అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు నాగరాజు, వెంకటేష్, కుమార్, వంశీ, రాజేష్, రాకేష్, సుమన్, చింటూ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**చిట్యాల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ జన్మదిన వేడుకలను బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అద్భుత సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పంపిణీ చేసిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా మండల నాయకులు చెక్క నరసయ్య , సుద్దాల వెంకటరాజ వీరు, గజనాల రవీందర్, ఉండా సురేష్, మైదం శ్రీకాంత్, చింతల రాజేందర్, నల్ల శ్రీనివాస్ రెడ్డి, గోపగాని స్వామి, అశోక్ చారి, సంపత్, వీరస్వామి, వివేక్, రాజు, శ్రీకాంత్, ప్రభాకర్, ప్రవీణ్, సదానందం, శ్రీహరి, తిరుపతి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

మండలంలో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనం సందర్భంగా ప్రజాపాలన వేడుకలు అధికారికంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబీద్అలీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజేష్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో శ్రీవాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని సరోజతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా వెనుకబడిన సంక్షేమ తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ జిల్లా అధికారి నర్సింహస్వామి మాట్లాడుతూ విశ్వకర్మ చూపిన మార్గంలో భక్తిమార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఆరేంద్ర వెంకటేశ్వర్లు, వంగాల సోమనర్సయ్య, వెంకట్రాజయ్య చారి, మోత్కూరి శంకర్, కృపాకరాచారి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నారోజు సత్యమనోరమ, కనకాచారి, మండల అధ్యక్షులు పమ్మి సనాతనాచారి, పూర్ణాచారి, వెంకన్న, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలి

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:



భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని సీపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఫాతిమా హైస్కూల్ నుండి విఆర్ఎన్ గార్డెన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విఆర్ఎన్ లో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సాయుధ పోరాట ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో రైతాంగ సాయుద పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. సెప్టెంబర్ 10నుండి 17వరకు సాయుద పోరాట వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి మంత్రులు సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం ఘర్షణగా వక్రీకరిస్తున్నారన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తిని కొనసాగించడం ఒక్క ఎర్రజెండాకే సాధ్యమన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండాలు పట్టుకొని ఉద్యమించారన్నారు. అదే పోరాట స్ఫూర్తితో గ్రామగ్రామాన ఉద్యమాలు నిర్వహించాలన్నారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎర్రజెండా ఉంటుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అన్నారు. మహబూబాబాద్ ప్రాంతంలో నిరుపేదలు 5వేల గుడిసేలు వేసుకోగా పోలీసులు పలుమార్లు కూల్చివేశారని అన్నారు. తొలిసారిగా జిల్లాకు వచ్చిన జాన్‌వెస్లీను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఆకుల రాజు, గునిగంటి రాజన్న, శెట్టి వెంకన్న, సూర్ణపు సోమన్న, శ్రీనివాస్, ఉపేందర్, సీతారాంనాయక్, రావుల రాజు, రాజమౌళి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## బీజెపి ఆధ్వర్యంలో జాతీయపతాక ఆవిష్కరణ

బయ్యారం, సెప్టెంబర్17, ప్రభాతవార్త:

బీజెపి పార్టీ ఆధ్వర్యంలో బయ్యారం మండలకేంద్రంలో మండలపార్టీ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా భారత ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా మండల ఉపాధ్యక్షురాలు నద్దునూరి మంగమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఊకే రామ్మూర్తి, పొలేబోయిన నరేష్, జెర్రిపోతుల శ్రీను, రాంబాబు, జై ప్రసాద్, రామారావు, విశ్వేశ్వరరావు, కనకయ్య, చంద్రయ్య, శ్రీను, వినోద్, వీరబాబు, ఉపేంద్ర, వెంకటేశ్వర్లు, గాంధీ మోహన్, చారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 28న లంబాడీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 28న నిర్వహించే లంబాడీల ఆత్మగౌరవ శాంతియుత ర్యాలీ, సభను జయప్రదం చేయాలని జెఏసి చైర్మన్ డాక్టర్ బానోత్ జగదీశ్వర్‌నాయక్, వైస్‌చైర్మన్ గుగులోతు కిషన్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బోడ రమేష్‌నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ లంబాడీలు వలసవాదులు కాదని మూలవాసులని దేశానికి స్వాతంత్ర్యం రాకముందే లంబాడీలకు ప్రత్యేకమైన చరిత్ర ఉందన్నారు. కొంతమంది నాయకులు రాజకీయ లబ్ధి కొసం ఉద్దేశ్యపూర్వకంగా లంబాడీలపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉన్న లంబాడీ, ఆదివాసి గిరిజన సోదరుల మధ్యలో చిచ్చు పెట్టి లేని వైరం సృష్టిస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా అందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు డాక్టర్ వెంకట్రాములునాయక్, కన్వీనర్లు ధరావత్ వెంకన్ననాయక్, బోడ లక్ష్మణ్‌నాయక్, రాజ్‌కుమార్‌జాదవ్, భీమానాయక్, వీరునాయక్, హోలియానాయక్, వెంకన్ననాయక్, మోతిలాల్‌నాయక్, చక్రునాయక్, సురేష్, బిచ్చు, మోహన్, రవికుమార్, నందులాల్, రామ్‌చందర్, బాలాజి, రాము, శ్రీను, దాము, సిద్దు, రాందాస్, హరి, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## అలంకానిపేట పిహెచ్ సి లో ప్రత్యేక వైద్య శిబిరం

నెక్కొండ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళలను ఆరోగ్యవంతులుగా చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టి" స్వస్త్ నారి శ్వాశక్తి పరివార్ అభియాన్ " కార్యక్రమం ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరగనుంది ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ డిఎంఅండ్‌హెచ్ ఓ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ విజయపాల్ స్థానిక వైద్యాధికారి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో వారిని పరీక్షి ంచారు అలాగే అవసరమైన వారందరికీ వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో ప్రత్యేకమైనది అన్నారు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రజలు వినియోగించుకోవాలన్నారు కాగా ఇందులో భాగంగా నేడు అలంకాని పేట ఆరోగ్య కేంద్రంలో మానసిక వైద్య నిపుణులచే వైద్య శిబిరం ఉంటుంది కావున మానసిక సమస్యలు వంటివి పరీక్షి ంచుకొని అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె వైద్యురాలు స్వర్ణలత, నర్సింగ్ ఆఫీసర్లు సునీత, దివ్య, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డి, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



దేశ ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో బుదవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని స్థానిక బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల రాజశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అలాగే తెలంగాణ విమోచనం సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు, మురహరి విజయ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, బిజెవైఎం కార్యదర్శి ఎర్ర రాజు, వనపర్తి మల్లయ్య, చంద్రమౌళి, విజయ్‌కుమార్, లక్ష్మినర్సయ్య, నరేష్, కోరె రాకేష్, మహేందర్, కోరె మల్లయ్య, శ్రీను, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



అందుబాటులోకి వచ్చిన వివిధ రకాల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని స్థానిక వైద్యాధికారిని డా.సరోజ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి 2 వరకు స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా స్థానిక పిహెచసిలో బుదవారం గర్భిణీ స్త్రీలకు, కిషోరబాలికలకు, శిశువులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు వారందరిని పరీక్షించి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎంతో విలువైందన్నారు. రోజుకో మాదిరిగా వివిధ జబ్బులకు సంబంధించిన శిబిరాలు నిర్వహించి పరీక్షలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు భరత్‌రెడ్డి, స్వాతి, సిహెచ్‌వో భద్రయ్య, హెల్త్ సూపర్‌వైజర్సు ఈర్య, ప్రేమలత, సువార్త, స్టాఫ్‌నర్సు, ఎస్తేరు బెలుహ, ఫార్మసిస్టు లీలారాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



క్యాన్సర్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అసంక్రమిత అధికారి(ఎన్‌సిడి) డా.కోరిక రవీంద్రనాయక్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుదవారం ఎన్‌సిడి ఆధ్వర్యంలో బీపీ, షుగర్, క్యాన్సర్ గుండె జబ్బులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి పరీక్షలు చేసుకోవాలన్నారు. బీపీ ఉన్న వారు ఉప్పు కారం, మసాలలు తగ్గించాలన్నారు. షుగర్ ఉన్న వారు మత్తు పదార్థాలు తగ్గించుకోవాలన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. థైయిరైడ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. కిరణ్‌రాజ్, రాకేష్, సిమెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, పిహెచ్ఎన్ సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్17(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రజలకు సమగ్ర వైద్యసేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఐఎంఏ భవన్‌లో స్వస్థ నారి-స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సమగ్ర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటి హెల్త్‌సెంటర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు మరింత చేరువగా వైద్య సేవలు అందిస్తారన్నారు. సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు దేశవ్యాప్తంగా వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరాల్లో పౌష్టికాహారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఆయుస్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన కార్డులు అందజేస్తారని తెలిపారు. ఈ శిబిరంలో 371మందికిపరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగిందని, ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్, డియంహెచ్‌వో రవిరాథోడ్, డాక్టర్లు చింత రమేష్, శ్రీనివాసరావు, వెంకన్న, సుధీర్‌రెడ్డి, సారంగం, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, చైతన్య, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానుకోట జిల్లాలో ఐదు సొసైటిలు రద్దు

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ జిల్లాలో సహకార సొసైటిలను రద్దు చేసినట్లు సంబంధిత శాఖ జిల్లా అధికారి బుధవారం తెలిపారు. జిల్లాలోని కేసముద్రం, నెల్లికుదురు, తొర్రూరు, బయ్యారం, కురవి సొసైటిలను పలు కారణాలతో ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలిపారు. రద్దు చేసిన సొసైటిలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. బయ్యారం ఆదినారాయణ, కురవి సుమలత, నెల్లికుదురు మనోహర్‌రావు, కేసముద్రం ప్రవీణ్, తొర్రూరు రమేష్‌లకు బాధ్యతలు కేటాయించినట్లు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

గార్ల, సెప్టెంబర్17,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గార్ల మండలంలో బాలాజితండా, శేరిపురం, తిర్లాపురం, మర్రిగూడెం, సీతంపేట గ్రామాల్లో మహబూబాద్ ఎక్సైజ్, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ మహబూబాబాద్ టీంలు సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో తెలిపారు. ఈ దాడుల్లో 6గురి నిందితులపై కేసులు నమోదు చేసి, 23లీటర్ల సారాయి స్వాధీనం చేసుకొని 700లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐలు నాగేశ్వరరావు, నీరజ, ఎస్సైలు చంద్రశేఖర్, మౌనిక, కిరిటి, హెడ్‌కానిస్టేబుల్ మధు, కానిస్టేబుళ్లు వెంకటనర్సయ్య, వెంకటరమణ, శ్రీను, ఇబ్రహిం పాల్గొన్నారు.

# పుట్ట మధు ప్రాణ రక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే..!

**-మధుకు ఏం జరిగిన మంత్రి శ్రీధర్ బాబులే బాధ్యత వహించాలి..**

**-పుట్ట మధు ఇంటి ముట్టడి హేయమైన చర్య..**

**-కాటారంలో దిష్టిబొమ్మ దహనం..!**

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



పుట్ట మధు వెంటే చీమల దండులాంటి బీఆర్ఎస్ సైన్యం కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆందోళన పుట్ట మధు కోసం ప్రాణ త్యాగాలకు సైతం బీఆర్ఎస్ నాయకులు సిద్ధమేనని మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధుకు ప్రాణహాని ముప్పుపొంచి ఉందని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తు కాటారం కూడలిలో ఆందోళన, ధర్నా నిర్వహించారు. కాటారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ..మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌కు ప్రాణహాని పొంచివుందని ఆయనకు ఏమైనా జరిగితే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వెంట చీమల దండులాంటి బీఆర్ఎస్ సైన్యం ఉందని, పుట్ట మధుపై అభిమానంతో ఓట్లేసిన 72 వేలకు మందికి పైగా ఓటర్లు వెన్నంటి ఉన్నారనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తేరుగాలని సూచించారు. పుట్ట మధు కోసం ప్రాణ త్యాగాలకు సైతం తామంతా సంసిద్దంగా ఉన్నామని, బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఆంక్షలు 144 సెక్షన్లు పెట్టే ఆలోచన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇచ్చిన ఆరు గ్యారింటీలు 420 హామీలు అమలు చేయకుండా, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, అభివృద్ధి కార్యక్రమాలను గాలికి వదిలేసి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయకుండా అడ్డుకోవడమేనా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడైనా పుట్ట మధు ఇంటిని ముట్టడించడంలాంటి చర్యకు పూనుకోవడం అధికార పార్టీ అహంభావానికి నిలువెత్తు నిదర్శమని, అధికార కాంగ్రెస్ పార్టీ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సంసిద్ధమవుతున్నారన్నారు. ధర్నా, నిరసన కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కేదారి గీత, బిఆర్ఎస్ కాటారం మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, నాయకులు పూర వెంకటేశ్వర్ రావు, వెంకటరమణ, బాలరాజు, జక్కు శ్రావణ్, కొండగొర్ల వెంకటస్వామి, చీమల వంశీ, మున్వర్, తూటి మనోహర్, బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ఇంటి ముట్టడిలో బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

కాటారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధన్వాడలో గల రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇంటి ముట్టడిని బిఆర్ఎస్ నాయకులు చేపట్టే ప్రయత్నంలో భాగంగా పోలీసులు ముందస్తుగా అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. వారిని వెంటనే పోలీసులు తమ సిబ్బందితో అడ్డుకొని నిలువరించి అదుపులోకి తీసుకొని వదిలేసినట్లు తెలిసింది.

## రైతులందరికి యూరియా అందుతుంది

బయ్యారం, సెప్టెంబర్17,(ప్రభాతవార్త):

రైతులందరికి యూరియా అందుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని మండల తహశీల్దారు నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు రైతు సహకార ఉప కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భూమి సాగుచేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులను సమన్వయం చేసుకుంటూ అందరికి యూరియా అందేలా కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు, సొసైటి సిబ్బంది, ఎఈవోలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవంను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ జాతీయ పతాకం ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చరిత్ర శాస్త్రం విభాగం విభాగాధిపతి మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం రజాకారుల బందీ ఖానాలో ఉండి సామాన్య మానవుల మానప్రాణాలు హరించి వందల ఏళ్ల బానిస బ్రతుకులకు ముక్తి ప్రసాదించిన రోజు 1948 సెప్టెంబర్ 17. భారతదేశంలో విలీనమైన రోజు అని అప్పటి రెండు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరిన వేళ అని పేర్కొంటూ, తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా తెలంగాణ ప్రజల యొక్క ఆశయాలు నెరవేరాలని పేర్కొన్నారు. చరిత్ర శాస్త్రం విభాగ అధ్యక్షురాలు మాధవి మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర ఎప్పుడు పోరాటాలకు స్ఫూర్తి అని తెలంగాణ అంటేనే పోరాటం, ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలంగాణ ప్రజలు తెలంగాణ చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలను కొనసాగించారని తెలుపుతూ చరిత్రపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారికి వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చరిత్ర విభాగం నుంచి డాక్టర్ దేవేందర్, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ ఎం.సోమయ్య, ఎస్.కమలాకర్, డాక్టర్ ఎమ్. రాంబాబు, డాక్టర్ రాజీరు, డాక్టర్ బి.గాయత్రి, ఎస్.రజిత, డాక్టర్ సంధ్య, పీడీ రమేష్, రాకేష్, నిజాం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## గార్లలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

గార్ల, సెప్టెంబర్17, ప్రభాతవార్త:



మండలవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవ వేడుక్లను బుధవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శ్రీరాధ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రియాజ్‌పాషా, మండల ప్రత్యేక అధికారి దేశిరాంనాయక్‌లతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రాజకుమారి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఎంపిడివో మంగమ్మ, డిటి సంజీవ్, డిఈ వాసు, సజన్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలి

గార్ల, సెప్టెంబర్17, ప్రభాతవార్త:



రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని శాస్త్రవేత్తల సిఫారసు మేరకు ఎరువులు వినియోగించాలని తద్వారా అధిక దిగుబడులు సాదించవచ్చని మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిలీప్ సూచించారు. ప్రభుత్వం యూనివర్సిటీ ద్వారా పంపిణీ చేసిన జి.ఎల్ 1355 వరిని వ్యవసాయ అధికారి రామారావు, ఎఈవో కిరణ్, శాస్త్రవేత్తలు క్రాంతికుమార్, సుహాసిని లతో కలసి క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడాలని తద్వారా అధిక దిగుబడులు సాదించవచ్చన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ!

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం బుధవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ కంపెనీలు కళాశాలకు వచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఇది విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ కళాశాలలోని ప్లేస్మెంట్ సెల్, ఫిజిక్స్ విభాగం సహకారంతో ఉద్యోగ కల్పన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ఉపాధి కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్, ఫిజిక్స్ విభాగం అధ్యక్షులు డాక్టర్ వరలక్ష్మీ, నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు సందీప్‌కుమార్, సతీష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## యాంటీ ర్యాగింగ్ మాదకద్రవ్యాలపై అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



కేయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెమినార్ హాల్‌లో యాంటీర్యాగింగ్, మాదకద్రవ్యాల దుర్వినియోగ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేయూ సబ్ ఇన్స్పెక్టర్ పి.శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ర్యాగింగ్, మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క పరిణామాలను వివరిస్తూ, సైబర్ నేరాలపై విద్యార్థులను హెచ్చరించి సమాజంలో అవగాహన కల్పించాలని వారిని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమణ, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్‌ని జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎన్.సత్యశివప్రసాద్, ఆర్.దయాకర్, డాక్టర్ కె.శ్రీధర్, ఆర్.డి.ప్రసాద్, అమరేందర్, డి.ప్రియాంక పాల్గొన్నారు.

## పురుషుల మహిళల ఆర్చరీ జట్ల ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



యూనివర్సిటీ స్పోర్ట్ బోర్డు కేయూ ఆధ్వర్యంలో బుధవారం ఆర్చరీ పురుషులు, మహిళల జట్లు" సెలెక్షన్స్ నిర్వహించారు. అక్టోబర్‌లో జరగనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీలలో గురు కాశి యూనివర్సిటీ, పంజాబ్‌లో పాల్గొంటారని స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.టి.బి.టి. ప్రసాద్, డాక్టర్ కుమారస్వామి, రాజేష్, ఆంజనేయులు, పర్వీన్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా నిలిపే బాధ్యత మనందరిది

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా నిలిపే బాధ్యత మనందరిది" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో "తెలంగాణా ప్రజా పాలన దినోత్సవం" సందర్భంగా ఉదయం జాతీయ జెండాను ఎగురవేసి ఉద్యోగులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్‌లాల్, కే.అనితారెడ్డి, ప్రిన్సిపాల్‌లు ఆచార్య టి.మనోహర్, ఆచార్య ఎస్.నరసింహాచారితో పాటు ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, ఆచార్య ఎం.ఇస్తారి, డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎల్.రాము, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విమోచన దినోత్సవం జెండా ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విమోచన దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షులు ఉబ్బటి హరికృష్ణ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ దేశమంతా స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో ద్వారా విమోచనం కల్పించారని అన్నారు. సతీష్, కిరణ్, నిమ్మల రాజేష్, సాయి, గగన్, శివ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు..

మహాముత్తారం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలకేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాప్రయోజన కార్యక్రమాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు బంధు, రుణమాఫీ, విద్యార్థి సంక్షేమ పథకాలు, ఆరోగ్య పరిరక్షణ పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల అభ్యున్నతి కోసం చేపడుతున్న చర్యలు, ప్రతి కుటుంబానికి మేలు చేకూరుస్తున్నాయని కొనియాడారు. నిజమైన ప్రజాస్వామ్యం అంటే ప్రజల అవసరాలు విని, వాటికి సమాధానం చెప్పడం అని, ఆ మార్గంలో తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు. ప్రజలే పాలనకు మూల స్థంభమని భావిస్తూ ప్రభుత్వం ప్రజలతోనే ప్రజల కోసం పనిచేస్తోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలన దినోత్సవం ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని, దీనిని కొనసాగించేలా ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహా ముత్తారం అధ్యక్షులు లింగమల రాజయ్య, ఎఎంసీ డైరెక్టర్ పాగే రాజయ్య, బోర్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు నవరమ్ నాయక్, మహాముత్తారం టౌన్ యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ దామరకుంట తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంపుల రామయ్య, తాటి లచ్చయ్య, మహాముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు మాడం ప్రసాద్, యువజన కాంగ్రెస్ నాయకుడు లింగమల్ల రాజు, సోషల్ మీడియా ఇంచార్జి పుట్టల వెంకటేష్, గుండాల మహేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన జెన్కో ఉద్యోగులు

### -సందీప్ కుటుంబానికి జెన్‌కో ఉద్యోగులు

### రూ.50వేల అందజేత

కాళేశ్వరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కన్నెపల్లి, పంపు హౌస్‌లో ఆర్టిజన్ గ్రేట్-3గా విధులు నిర్వహిస్తున్న కన్నెపల్లి గ్రామానికి చెందిన వెన్నెపురెడ్డి సందీప్ రెడ్డి ఇటీవలే పురుగుల మందు సేవించి, చికిత్స పొందుతు మరణించాడు. జెన్కో ఉన్నతాధికారులు, డిఈ, ఏడిఈ, ఎఈ సారథ్యంలో తోటి ఉద్యోగులతో కలిసి సందీప్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలియజేశారు. ఈసందర్భంగా సందీప్‌రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## త్రాగునీటి ఎద్దడి నివారణకు నిధుల మంజూరు

**-మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం**

**-హర్షం వ్యక్తం చేసిన గణేష్ నగర్ కాలనీ వాసులు**

కాటారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



కాటారం డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్, మల్హర్‌రావు, మహముత్తారం, పలిమెల మండలాలలోని 55గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకై రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు రూ.ఒక కోటి 86లక్షల 81000 నిధులను డిఎంఎఫ్‌టి క్రింద మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కాటారం మండలం చింతకాని క్రాస్ గణేష్ నగర్‌లో స్థానికులతో కలిసి కాటారం ఏఎంసీ చైర్పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దబ్బెట రాజేష్, కాలనీ అధ్యక్షుడు చీర్ల సమ్మి రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర వెంకటేష్ గౌడ్, సత్తిరెడ్డి, కోటేశ్వర చారి, కాలనీవాసులు శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం గావించి హర్షతిరేకాలు వ్యక్తం చేశారు. గణేష్ నగర్ కాలనీ ప్రజల చిరకాల ఆకాంక్ష 40వేల లీటర్ల వాటర్ ట్యాంకర్ నిర్మాణంకై 49 లక్షల నిధులు మంజూరు పట్ల మహిళలు, కాలనీ వాసులంతా స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. మారుమూల ప్రాంత అభివృద్ధి ప్రదాత శ్రీధర్ బాబు రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు, నిధులతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తారని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల- సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డిలు ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి, శ్రీవాస రావు, సత్యనారాయణ చారి, తాళ్ళ తిరుపతి రెడ్డి, కాలనీ వాసులు మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాళేశ్వరంలో ప్రజాపాలన జెండా ఆవిష్కరణ

కాళేశ్వరం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం గ్రామ పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బల్దియాలో జాతీయ పతాకం ఆవిష్కరించిన మేయర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ను పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో బల్దియా మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజపాయ్ తో కలిసి జాతీయ పతాకం ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవంను అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గు చేటు

**-బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

**-బిజెపి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు**

కాటారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



బీజేపీ కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ దగ్గర బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ..నిజాం నిరంకుశ పాలనకు ఎదురించి పోరాడిన అమర వీరులకు నివాళి అర్పించి అధికారంలోకి రాకముందు అధికారికంగా నిర్వహిస్తాం అని చెప్పి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కేవలం పార్టీ పరంగా నిర్వహించడం సిగ్గు చేటని కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం సహకరించక పోవడం తెలంగాణ అమర వీరులను అవమాన పరచడమే అని రాబోయే రోజులో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అధికారికంగా నిర్వహిస్తాం అని అన్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, సేవ పక్వాడా మంథని అసెంబ్లీ కన్వీనర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,జిల్లా నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శిలు, మంత్రి సునీల్, బొంతల రవి, గోగుల రాజేష్,మండల ఉపాధ్యక్షులు గంట అంకయ్య, ఇంజమూరి సాధనందం మండల కార్యదర్శులు చీర్ల అశోక్ రెడ్డి, బొడ్డు శివ, గాలి సారయ్య,నాయకులు డోలి అర్జయ్య, చిలుముల శ్రీనివాస్,ఎర్రుకలా రాజయ్య, బొడ్డు ఆశయ్య,అజ్మి ర వేణు, లాకు నాయక్,రవి, పాడి నరేష్, గంట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

కాటారం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

బీజేపీ కాటారం మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ దగ్గర బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కేక్ కటింగ్ చెసి, మిఠాయిలు పంచుకొని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంకి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ప్రపంచం మెచ్చిన నేత మోడీని వారి స్ఫూర్తితో రాబోయే రోజులలో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం వస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్, సేవ పక్వాడా మంథని అసెంబ్లీ కన్వీనర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శులు మంత్రి సునీల్, బొంతల రవీందర్ ముదిరాజ్, గోగుల రాజేష్, మండల ఉపాధ్యక్షులు గంట అంకయ్య, ఇంజమూరి సదానందం, మండల కార్యదర్శులు చీర్ల అశోక్ రెడ్డి, బొడ్డు శివ, గాలి సారయ్య, నాయకులు డోలి అర్జయ్య, చిలుముల శ్రీనివాస్, ఎర్రుకల రాజయ్య, బొడ్డు ఆశయ్య, అజ్మీర వేణు, లాకు నాయక్, రవి, పాడి నరేష్, గంట మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో వెంటనే స్థానిక ఎన్నికల నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ప్రజా పాలన జరుపుకోవడం కాదు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కావాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలోని 28 రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన జరుగుతుంటే 29 రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో ప్రత్యేక అధికారులతో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం మేధావుల ప్రాణ త్యాగం విద్యార్థుల బలిదానం ఉద్యమకారుల పోరాటం కళాకారుల ఆవేదన 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకోవాలని 420 హామీలతో, అబద్ధాలఆరు గ్యారెంటీలతో, అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ స్థానిక ఎలక్షన్ నిర్వహించగా ప్రజాస్వామ్య పాలన తెలంగాణ రాష్ట్రం అస్తవ్యస్తంగా ఉందని వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరంగల్ కలెక్టరేట్లో జాతీయ పతాకం ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



ప్రజా పాలన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్షి త్రి, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అప్పగింత

భీమదేవరపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:




ముల్కనూర్ లో పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి ఎస్సై రాజు అప్పగించారు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన మంగరాజు అనే యువకుడు సెల్ఫోన్ పోగొట్టుకోగా సాంకేతిక సమాచారం ద్వారా సేకరించి బాధితుడికి అప్పగించామని తెలిపారు. బాధితుడు ఎస్ఐకి పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## మహిళలకు వైద్య పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. మహిళలు, యువతులు రక్తహీనతకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బొల్లం దీప్తి, లావణ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గూడూరులో ప్రజాపాలన దినోత్సవం

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. ఈమేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసారు. తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ నాగభవాని, మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపిడిఓ సత్యనారాయణ, గ్రామపంచాయతి కార్యాలయంలో పంచాయతి కార్యదర్శి అశోక్ జాతీయ జెండాలను ఎగురవేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో, అన్ని గ్రామపంచాయతి కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి జాతీయ గీతాలను, తెలంగాణ ప్రార్థన గీతాలను ఆలపించారు. ఇదిలా ఉండగా తెలంగాణ విమోచన దినం పేరుతో బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జాతీయ జెండాను ఎగురవేసారు. జాతీయ జెండాల ఎగురవేత కార్యక్రమాల్లో అధికారులతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మీఓ

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



స్కూల్ గేమ్ ఫెడరేషన్ క్రీడలకు మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక కొరకు గూడూరులో రెండు రోజుల పాటు నిర్వహించనున్న క్రీడలను ఎమ్మీఓ రవికుమార్ బుధవారం ప్రారంభించారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాల వేదికగా అండర్-17 విద్యార్థులకు నిర్వహిస్తున్న ఈ క్రీడాపోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు తరలివచ్చారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలకు ఈ ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మీఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని, తద్వారా క్రీడా కోటాలో ప్రభుత్వ కొలువులు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని స్వయంగా కబడ్డి ఆడిన ఎమ్మీఓ క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సత్యనారాయణ, అర్జున్‌రావు, పలువురు పిడిలు, పిఇటిలు పాల్గొన్నారు.

## సీతానాగారంలో విశ్వకర్మ జయంతి

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*



మండలంలోని సీతానాగారం గ్రామంలో అక్కడి విశ్వకర్మ కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ పూజలను నిర్వహించి జెండాను ఎగురవేసారు. విశ్వకర్మ కార్మికుల సంఘం అధ్యక్షుడు వలబోజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, భీష్మాచారి, శ్రీను, కృష్ణచారి, హైగ్రాచారి, వెంకన్నచారి పాల్గొన్నారు.

## భూపతిపేటలో పోషణ్ అభియాన్ ర్యాలీ

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

పోషణ మాసోత్సవ ప్రారంభం సందర్భంగా మండలంలోని భూపతిపేట గ్రామంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ మాట్లాడుతూ బుధవారం నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. భూపతిపేట రైతువేదిక నుండి ప్రధాన రహదారిపై అంగన్వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లను ఆవిష్కరించి పోషణ ఆరోగ్య తెలంగాణ నినాదాలు, పోషణ ప్రతిజ్ఞ చేసారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సూపరవైజర్లతో పాటు మూడు మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు పంపిణి చేసిన బిజెపి

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*

దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా బిజెపి, బిజెవైఎం మండలశాఖల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, బిజెవైఎం మండల అధ్యక్షుడు చెల్పూరు రాజు, జిల్లా నాయకులు చెల్పూరు వెంకన్న, మెరెడ్డి సురేందర్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలు చేయాలి

### ముగిసిన పోషణ్‌బి-పడాయిబి శిక్షణా శిబిరం

*గూడూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త*




పోణ్‌బి పడాయిబి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిక్షణా శిబిరంలో నేర్చుకున్న అంశాల ఆధారంగా అంగన్వాడీ కేంద్రాల్లో వాటిని అమలు చేస్తూ విజయవంతంగా నిర్వహించాలని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ కోరారు. మండలంలోని భూపతిపేట రైతువేదిక భవనంలో ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాలకు చెందిన 204 మంది అంగన్వాడీ టీచర్లకు పోషణ్‌బి పడాయిబి కింద మూడు రోజులు పాటు నిర్వహించిన శిక్షణాశిబిరం ముగింపు సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిడిపిఓ మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణతో పాటు ఇసిసిఇ కార్యక్రమాల్లో భాగంగా నవచేతన, ఆధార్‌శీల అంశాలను అమలు చేయాల్సి ఉండగా వాటి గురించి శిక్షణా శిబిరంలో ప్రత్యక్షంగా వివరించడం జరిగిందన్నారు. పూర్వ విద్యార్థులుగా ఉండే చిన్నారులకు అక్షర జ్ఞానంతో పాటు పోషకాహారాన్ని కూడా అందించాలన్నారు. పిల్లలకు సంబంధించి శారీరక, మానసిక, భాషా,అక్షర వైకల్యాలవంటి వివిధ వైకల్యాలను అంగన్వాడీ టీచర్లు గుర్తించి అటువంటి వారిని సాధారణ పిల్లలతో సమానంగా చూసి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తల్లిదండ్రులకు కూడా అవగాహన కలిగించి సరైన వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించాలని, వైకల్యం ఉన్నవారికి ఐడి కార్డులు జారీ చేయాలని, సదరంకు వెళ్లేందుకు అవగాహన కలిగించాలన్నారు. శిక్షణలో చెప్పిన ప్రకారం టీచింగ్ అండ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేసుకొని వాటి ద్వారా పిల్లలను ఆకట్టుకునేవిధంగా విద్యనందించాలన్నారు. మూడు రోజుల శిక్షణ విజయవంతంగా ముగించేందుకు సహకరించిన అంగన్వాడీ టీచర్లకు సిడిపిఓ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓతో పాటు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతంగా సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు క్షమించరు

*సెప్టెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*




:నిజాం, భూస్వాములు రజాకార్లకు వ్యతిరేకంగా భూమికోసం ,భుక్తి కోసం,వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటా చరిత్రను బీజేపీ వక్రీకరిస్తే తెలంగాణ ప్రజలు క్షమించరని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణి హెచ్చరించారు.బుధవారం తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వారోత్సవ ముగింపు సందర్భంగా కెనాల్ కట్టనుండి గొల్లపల్లి పెట్రోల్ పంప్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో చక్రపాణి మాట్లాడుతూ రజాకార్లు భూస్వాములు దేశ్ముకులు పట్వారిల ఆగడాలు ప్రజలందరితోటి వెట్టిచాకిరి చేయించుకొని, బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా అంటూ మహిళలపై అకృత్యాలు ప్రజలపై దాడులు చేస్తూ పంట, జుట్టు పైన విపరీతమైన పన్నులు వేసి ప్రజలను దోపిడీ చేస్తూ పన్నులు చెల్లించకపోతే కఠినమైన శిక్షలు వేసేవారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.విటికి వ్యతిరేకంగా ప్రజలను కమ్యూనిస్టులు సమీకరించి సంఘం పెట్టీ ప్రజలను చైతన్యం చేసి సాయుధ పోరాటాన్ని నడిపి తెలంగాణ ప్రాంతంలో పది లక్షల ఎకరాల భూమిని పంచి 3000 గ్రామాలలో గ్రామ రాజ్యాలుగా ఏర్పాటు చేసి 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించిన కుల మత ప్రాంతాలకు అతీతంగా జరిగిన మహత్తరమైన పోరాటం అని ఆయన కొనియాడారు. కానీ బిజెపి హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరించాలని కుయుక్తులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. నిజాం ముస్లిం అయినా గ్రామాలలో ఉండే భూస్వాములు జాగిర్దారులు పట్వారిలు మొత్తం హిందువులేనని అలాగే ఈ పోరాటంలో అసువులు బాసిన షేక్ బందగి, సోయా బుల్లాఖాన్, ముగ్ధం మొహినుద్దీన్ లాంటి అనేకమంది ప్రాణాలర్పించారని వారు గుర్తు చేశారు. బుధవారం హైదరాబాదులో మీటింగ్ పెడుతున్న బిజెపి ఈ పోరాటం పట్ల చిత్తశుద్ధి ఉంటే కమ్యూనిస్టుల పోరాటాన్ని కొనియాడాలని ఆయన హితవు పలికారు. ఈ పోరాటస్ఫూర్తితో మోడీ అనుసరిస్తున్న సహజ వనరుల లూటీకి ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఏరియా కమిటీ కార్యదర్శి గాదె రమేష్, మండల కమిటీ సభ్యులు పెండ్యాల రవి, మంద మల్లేశం, పాణి, రవి పాపయ్య, రాధ, అనిత, రమ, అమృత తో పాటు 100 మంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు, ప్రజాకంఠక

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

*సెప్టెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:హనుమకొండ బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని బుధవారం రోజున నిర్వహించారు. మొదట భరత మాత చిత్రపటానికి కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పూలమాల వేశారు.తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర సభ్యులు, సీనియర్ న్యాయవాది తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్ పూలమాల వేశారు. అనంతరం జాతీయ జెండాను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ నాడు సాయుధ రైతాంగ, తెలంగాణ తొలి, మలిదశ అమర వీరులందరకీ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాం. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసేందుకు కేసీఆర్ గారు 14 ఏండ్ల పోరాటం చేశారు. ప్రాణాలకు తెగించి ప్రత్యేక తెలంగాణను సాధించారు. సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, మరెన్నో వినూత్న సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ కి దక్కుతుంది. కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు ప్రజావ్యతిరేక పాలన. కాంగ్రెస్ పాలన నియంత పాలన, నియంతృత్వ పాలన, 20 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తోంది. 420 హామీలు, 6 గ్యారెంటీలు ఎన్నికల్లో హామీగా ఇచ్చి కాంగ్రెస్ వాటి అమలును మరిచింది. ఏ ఒక్క గ్యారంటీని పూర్తిగా అమలు చేయడం లేదు, ప్రజా సంఘాలు కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వకపోవడం కూడా ప్రజాపాలననా ? ప్రజల తరఫున వారి హక్కుల కోసం పోరాడితే అక్రమ కేసులు పెట్టడం ప్రజాపాలననా..?హామీలు ఇచ్చి వాటి అమలు మర్చడం ప్రజాపాలననా...?సమాజంలోని ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయని ప్రభుత్వం... వారు చేస్తున్నది ప్రజా పాలననా...? రాజకీయంగా మైనారిటీ వర్గాలను మోసం చేయడం ప్రజాపాలననా ?అన్నదాతలను ఆగం చేయడం, యూరియా అందించకపోవడం, రైతు రుణమాఫీ అమలు చేయకపోవడం ప్రజా పాలననా..? విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందించకపోవడం ప్రజాపాలననా...? తెలంగాణ ప్రజలకు వైద్యం అందకపోవడం, ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోవడం ప్రజా పాలన అవుతుందా..?నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఇవ్వకపోవడం కూడా ప్రజా పాలన అవుతుందా..?రాజ్యాంగం పట్టుకొని తిరిగే రాహుల్ గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటే ప్రజా పాలననా..?ఉద్యోగ అభ్యర్థులు కష్టపడి పరీక్షలు రాస్తే ఉద్యోగాలు అమ్ముకోవడం ప్రజా పాలననా..?రైతు ఆత్మహత్యలు, ఆటో కార్మికుల ఆత్మహత్యలు ప్రజా పాలననా..? అని ప్రశ్నించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, తండమల్ల వేణు, కుసుమ లక్ష్మీ మ్మనారాయణ, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు నయీమొద్దీన్, సీనియర్ నాయకులు నరెడ్ల శ్రీధర్, గనిపాక విజయ్, బండి రజినీకుమార్, రవీందర్ రావు, సదాంత్, కనకరాజు, చందర్, దూలం వెంకన్న, సోని, మహమూద్, ఖలీల్, శ్రీనివాస్, విక్రమ్, మూటిక రాజు, సర్దార్, వేణు, చాగంటి రమేష్, గౌస్ ఖాన్, మహేందర్, కోటేశ్వర్, విజయ్ రెడ్డి, ఇస్మాయిల్, బచ్చు అనిల్ కుమార్, బైరపాక ప్రశాంత్, గండ్రకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి , స్నేహిత్, సందీప్, సంపత్ రెడ్డి, సారిక, దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## పింగిలి ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

*ధర్మసాగర్ సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త)*




:పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా 5వ రోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉదయం ఉనికిచర్ల గ్రామంలో ఎయిడ్స్ ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కలిగించారు. మధ్యాహ్నం వాలంటీర్లు మాదకద్రవ్యాల నిరోధకత్వం రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ పై నాటిక సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఉనికిచర్లలో జరుగుతున్న ఈ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపును పింగిలి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమోళి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి సుహాసిని ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా సురేష్ బాబు డా సామ్యూల్ ప్రవీణ్ బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఇ.కవిత రామా రత్నమాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

*ఐనవోలు,ప్రభాతవార్త*



మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తె లంగాణ ప్రజా పాలన దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విక్రమ్ కుమార్ జాతీయ పతకాన్ని ఆవిష్కరిం చారు. డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్, ఆర్ఐలు మల్లయ్య, రాణి, సిబ్బంది ఉన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీవో నర్మద జాతీయ జెండాను ఎగరవేశారు. నందనం సొసైటీ కార్యాయ ఆవరణంలో తెలంగాణ ప్రజా పాలన దినో త్సవాన్ని పురస్కరించుకొని సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్రావు జాతీ య పథకాన్ని ఆవిర్కించారు. సొసైటీ డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, రామచంద్రం, బా బు, సంపత్, పద్మ, కుమార్, సీఈఓ సంపత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



*బీబీనగర్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జాకీర్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. అక్బర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ పరిపాలన దినోత్సవం వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రీజినల్ మేనేజర్ డి. విజయభాను**



*సెప్టెంబర్ 17, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం అత్యంత ఉత్సాహభరితంగా తెలంగాణ పరిపాలన దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రీజినల్ మేనేజర్ డి. విజయభాను జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశం కి స్వాతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంతం హైదరాబాద్ రాజధానిగా నిరంకుశ నిజాం పరిపాలనలో సెప్టెంబర్ 13, 1948 వరకు కొనసాగిందని, అప్పటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇండియన్ ఆర్మీ ని హైదరాబాద్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టడంతో ఇండియన్ ఆర్మీ దాటికి తట్టుకోలేక నిజాం నవాబు లొంగిపోవడంతో సెప్టెంబర్ 17, 1948న హైదరాబాదు రాజ్యం భారతదేశంలో విలీనం అయిందని అన్నారు. ఈ పరిణామంతో తెలంగాణలో రాచరికం ముగిసిపోయి పార్లమెంటరీ ప్రజాస్వామ్య పరిపాలన ప్రారంభమైందని అన్నారు. ఈ విధంగా స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని అన్నారు. రోజురోజుకు నూతన పరిణామాలు జరుగుతున్న ఈ తరుణంలో ఆర్టీసీలో తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి ్మ పథకం పెట్టి ఆర్టీసీకి జీవం పోసిందని అన్నారు. ఈ పథకాన్ని అమలు చేయడంలో డ్రైవర్, కండక్టర్ల కృషి ఎంతో ఉందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లి ఆర్టీసీని మరింత లాభాల బాటలో నడిపించాలని అన్నారు. అదే తరుణంలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశామని ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రత్యేక శ్రద్ధతో హెల్త్ వాలంటీర్లను నియమించామని, అలాగే హన్మకొండ డిస్పెన్సరీలో డాక్టర్ నాగబండ కీర్తి, మన్మోహన్ సింగ్ లు ఆర్టీసీ కార్మికుల హెల్త్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి మంచి ట్రీట్మెంట్ ఇస్తూ అవసరమైనప్పుడు తార్నాక హాస్పిటల్ కి రిఫర్ చేస్తున్నారని, వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. అలాగే రాబోయే దసరా, దీపావళి, క్రిస్టమస్ పండుగ, సంక్రాంతి, మరియు మేడారం జాతర ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆర్టీసీకి మంచి పేరు తీసుకొస్తూ వరంగల్ రీజియన్ ను



రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, ఈ ఈ రవీంద్రనాథ్ సింగ్, పర్సనల్ ఆఫీసర్ డి. సైదులు, ఎకౌంట్స్ ఆఫీసర్ బి. రవీందర్, ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు నాగబండ కీర్తి, మన్మోహన్ సింగ్, అసిస్టెంట్ మేనేజర్లు గోపాల్ రెడ్డి, వీరన్న, సెక్యూరిటీ విజిలెన్స్ ఎస్ ఎస్ ఐ సతీష్ కుమార్, ఏ ఎస్ ఐ సాంబయ్య, హెడ్ కానిస్టేబుల్ బాసని రవి, ఆర్ ఎం పిఏ రమేష్, ఏవో సూపరింటెంట్ సురేందర్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి మాదారపు సాంబయ్య, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎల్లయ్య తదితరులతోపాటు ఆర్ఎం ఆఫీస్ సిబ్బంది, పీఓ ఆఫీస్ సిబ్బంది, ఏవో ఆఫీస్ సిబ్బంది, డిస్పెన్సరీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, కంట్రోలర్లు, ఏడీసీలు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

*భువనగిరి రూరల్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

:బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ హాజరై మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న బ్రిటిష్ వారి పాలన అంతమై భారతదేశం నలుమూలల స్వాతంత్ర సంబరాలు జరుపుకున్నాయి. కానీ దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయిందని అప్పటివరకు బ్రిటిష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ తాను కూడా స్వాతంత్రుడిని అయ్యానని ప్రకటించుకోవడంతో హైదరాబాద్ ఇండియాలో, పాకిస్తాన్లో కలవదని స్వాతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ పరిస్థితిని ముందే ఊహించి నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో ఐక్యరాజ్య సమితి ని ఆశ్రయించడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని మిట్టడించింది దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. సెప్టెంబర్ 17నగౌడ్, సేవాపక్షం మండల కన్వీనర్ వడ్డబోయిన వెంకటేశం, కోకన్వీనర్ సపాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి

*రామన్నపేట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*

పిల్లల సంరక్షణ పట్ల అంగన్వాడీ టీచర్లు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వెల్ఫేర్ అధికారి నరసింహారావు సూచించారు. రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఏర్పాటు చేసిన అంగన్వాడీలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. నవచేతన పిల్లలు నుండి మూడు సంవత్సరాల పిల్లలకి మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లల సంరక్షణ గురించి పోషణ డిజేబుల్డ్ చిల్డ్రన్స్ గురించి అంగన్వాడీ టీచర్లు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం టీచర్లకి ఆయాలకు రెండు జతల యూనిఫాం అందించారు .ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిణి వి. వెంకటరమణ, ఏ.సీ.డీ.పీ.ఓ సమీరా మీర్జా ప్రాజెక్టు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

## అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం

*మోత్కూర్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త*



అమరుల త్యాగఫలం ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. కళాపోతన ప్రాంగణంలో మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి కాంస్య విగ్ర ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దందాలు చేసి డబ్బులు కొల్లగొట్టారు తప్ప అమరుల త్యాగాల కోసం ఏ ఒక్కరోజు కృషి చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతంలో విగ్రహంతో భవనాన్ని కూడా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతాచారి తల్లిదండ్రులు శంకరమ్మ వెంకటేశ్వర్లు మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు పిఏసిఎస్ చైర్మన్ పేదలపూడి వెంకటేశ్వర్లు, ఏపీ ఐ డి సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైల సోమిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ ్మనరసింహారెడ్డి, మండల పట్టణపార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, జి రామచంద్ర గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు లింగాల నర్సిరెడ్డి పన్నాల శ్రీనివాస్ రెడ్డి ఎండి సమీర్, అవిశెట్టి ఆవిలిమలు తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన విశ్వకర్మ యజ్ఞమహోత్సవాలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

ఐదు రోజులపాటు నిర్వహిం చిన విశ్వకర్మ పంచాహ్నిక యజ్ఞ మహోత్సవాలు బుధవారం నిత్య పూజల అనంతరం స్వామివారి శోభాయాత్రతో వైభవంగా ముగి సాయి. బుధవారం చివరి రోజు విశ్వజ్ఞ బ్రహ్మ పూజ మంటప పూజలు పూర్ణాహుతి పూజలు విశ్వకర్మ పతాక ఆవిష్కరణ, విగ్రహ ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం అందించారు.సాయంత్రం స్వామివారి విగ్రహంతో గ్రామంలోని వీధుల గుండా డి జె చప్పుల మధ్య మహిళలు మంగళహారతులతో వెంట నడుస్తూ యువతీ యువకులు కోలాటలాడుతూ నృత్యాలు చేస్తూ శోభయాత్ర నిర్వహించిన అనంతరం స్వామివారి విగ్రహాన్ని సంఘ భవనంలో ఉంచారు. బుధవారం ఉదయం స్వామివారిని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ సత్యం, కార్యవర్గ సభ్యులు దర్శించుకున్నారు. వారికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల ,పట్టణ అధ్యక్షులు బలభక్తుల కిషన్, పోలకల రాజ గణేష్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ కర్ణాకర్, యువజన సంఘం అధ్యక్షులు తిప్పర్తి రాజకుమార్, వివిధ గ్రామాల నుంచి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పెద్దలు ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఐదు రోజులపాటు నిర్వహించిన పూజాదిక కార్యక్రమాలలో విశ్వబ్రాహ్మణ పురోహితులు బ్రహ్మశ్రీ ఎదులాపురం భాస్కరాచార్యులు, రేవెల్లి తిరుపతి చార్యులు, కట్ట సత్యనారాయణ చార్యులు, కొత్తపెల్లి తిరుపతి ఆచార్యులు కార్యక్రమాలు నిర్వహించారు.

## రౌడీల్లా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి**

**ముత్తారం, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ నాయకులు రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద బుధవారం బిఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఇంటిపై కాంగ్రెస్ శ్రేణులు ఇంటి ముందు దాడికి దిగారని అన్నారు. ఇలాంటి చర్యలు సరైంది కాదని, మరోసారి ఇలా వ్యవహరిస్తే సహించేబోయేది లేదని హెచ్చరించారు. ఎన్నో ఏళ్లుగా మంథని నియోజక



వర్గాన్ని దుద్దిళ్ల కుటుంబం పాలిస్తున్నప్పటికీ చేసి అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చక, ప్రజలను, రైతులను దోవ పట్టించేందుకు కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతులకు యూరియా బస్తా దొరకక అరిగోస పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇలాంటి దుశ్చర్యలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు. పోలీసులను అడ్డు పెట్టుకొని మంథని నియోజక వర్గంలో అప్రజాస్వామికంగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. దీన్ని మంథని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు నాంసాని సమ్మయ్య, చల్ల సమ్మయ్య, కూరాకుల ఓదెలు, తిత్తుల శ్రీనివాస్, లింగం చిన్నమల్లయ్య, మధుకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## చరిత్రను మలుపు తిప్పిన సెప్టెంబర్ 17

**ఇనుగుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు సెప్టెంబర్ 17 అని తాసిల్దార్ తరంగిణి అన్నారు. మండల కేం ద్రంలోని తాసిల్దార్ కా ర్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన సందర్భం 1948 సెప్టెంబర్ 17 తెలంగాణకు విముక్తి లభించిన రోజు దానినే తెలంగాణ విమోచన దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈఓ రూపా రాణి,రైతు వేదికలో ఏవో భూక్యా మహేందర్ లు జాతీయ జెండా ఆవిష్కరించారు అలాగే మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను పంచాయతీ కార్యదర్శులు ఆవిష్కరించారు కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పక్షం రోజుల పాటు స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలు

**సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ పై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ శిశు సంక్షేమ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యం కోసం సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2తేదీ వరకు స్వస్థ్ నారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. పోషణ మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన :కలెక్టర్ బి. సత్యప్రసాద్.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహించు పోషణ మహోత్సవం కార్యక్రమంలో పౌష్టికాహార లోపాన్ని పిల్లలలో గర్భిణీలలో బాలింతలలో నివారించడం మరియు రక్తహీనతను తగ్గించడం మరియు ధైర్య మంచినీరు పరిశుభ్రత పారిశుద్యం పౌష్టికాహారం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేలా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు."వోకల్ ఫర్ లోకల్" నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహించి చిన్నపిల్లలకు మెరుగైన ఆహారపు అలవాట్లుఅలవర్చే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీల వరకు నిర్వహించే ఈ కార్యక్రమం స్పెషలిస్ట్ వైద్యులు చికిత్స అందజేయాలని సూచించారు. మాతా, శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతోపాటు మహిళలకు వచ్చే వివిధ రకాలహైపర్ టెన్షన్, డయాబెటీస్, సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అనేమియా, టిబి వంటి వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించి పరీక్షలను నిర్వహించి సూచనలు ఇవ్వాలని తెలిపారు.పక్షం రోజులపాటు నిర్వహించే స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని తెలిపారు. మహిళలు స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆడపిల్లలు మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి వ్యాధులు చూపకుండా జాగ్రత్త వహించాలన్నారు.మహిళలు ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా కూడా సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షి ంచుకోవాలని తెలిపారు. 15 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎం సి హెచ్ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డిడబ్ల్యూవో నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన జిపిఓ అధికారులు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూరు మండలం జిపిఓ అధికారులుగా నూతనంగా బాధ్య తలు చేపట్టిన 18 మంది అధికారులు బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు జిపిఓ అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ విజయకుమార్, ఎంపీడీవో వరలక్ష్మి ్క, మండల జీపిఓ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

**ఇనుగుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ పురాణాలు హిందూ మత విశ్వాసం ప్రకారం సృష్టిని బ్రహ్మదేవుడు సృష్టించి దానిని అందంగా తీర్చిదిద్దే బాధ్యతను విశ్వకర్మ దేవుడికి ఇచ్చారని నాలుగు యుగాలన్నింటిలోనూ ఆయన దేవతలకు అనేక పట్టణాలు మరియు రాజ భవనాలు నిర్మించి ఇచ్చినట్లు సత్య యుగంలో ఇంద్రుడు పరిపాలించే ఇంద్రలోకాన్ని, త్రేతా యుగంలో స్వర్ణలంకను, ద్వాపరయుగంలో ద్వారకా నగరాన్ని, కలియుగంలో హస్తినాపురాన్ని, ఇంద్రప్రస్థానం నిర్మించి ఇచ్చినట్లు అనేక పురాణాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలోజు ఈశ్వర చారి, తుమ్మనపల్లి సతీష్, పోలోజు మదనాచారి, భైరు బాలయ్య, కొయ్యడి యాకాంతం, పోలోజు బాబు, మునిగంటి సోమయ్య, మునిగంటి నాగన్న, మునిగంటి వెంకన్న, మునిగంటి శోభన్ బాబు, ఎలేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**నర్సింహులపేట, సెప్టెంబర్17 ప్రభాతవార్త**



నర్సింహులపేట మండలం పిచ్చిరాంతండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు భూక్యా రాము నాయక్ సతీమణి భూక్యా సంగీత మృతి చెందగా వారి కుటుంబాన్ని నర్సింహులపేట గ్రామ మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ కర్ర నాగన్న,మాజీ మండల యూత్ అధ్యక్షుడు బండి రమేష్,శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొల్లం రమేష్ బాబు,తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కొత్త రవీందర్ రెడ్డి,సంకపల్లి నరసింహారెడ్డి,మాజీ వార్డు సభ్యులు శంకర్,మదార్,అంకం రామకృష్ణ,మంద వెంకన్న,రేఖ శ్రీనివాస్,భారీ లింగన్న యాదవ్,సంజీవ లు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన చల్గల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ చల్గల్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెండెం రాములు గౌడ సంఘం అధ్యక్షుడు అబ్బూరి మల్లేశం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కృత్య మేలలో విజేతలు వీరే

ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన జిల్లా స్థాయి కృత్యమేల కార్యక్రమంలో విజేతలు బహుమతులు అందుకున్నారు. ఈ బహుమతులను జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి అందించి అభినందించారు. గణితములో రాజేష్ కుమార్, వెంకటేష్, తెలుగులో మహేందర్, సంధ్యారాణి, ఇంగ్లీషులో పూర్ణిమ, రాజశేఖర్, ఈవీఎస్ లో మహేందర్, యశస్వినిలు బహుమతులు గెలుచుకున్నారు.

## జెండా ఎగరవేసిన విశ్వబ్రాహ్మణులు

ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :




ములుగు జిల్లా కేంద్రంలో నేడు విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం రోజున విశ్వకర్మ ఆలయ ప్రాంగణంలో విశ్వబ్రాహ్మణులు జెండా ఎగరవేసి విశ్వబ్రాహ్మణుని స్మరించుకున్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఒక హిందూ ఋషి మరియు దైవవాది, కాలజ్ఞాని అని అధ్యక్షులు రాజన్న అన్నారు. మహా క్షేత్రమైన బ్రహ్మంగారి మఠం అనే ప్రదేశంలో వారు నివసించారని, వీరబ్రహ్మేంద్రస్వామి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సమ సమాజ నిర్మాణానికి కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం విశ్వ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘణంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘీయుల సహాయ సహకారాలతో విశ్వకర్మ జయంతిని విజయవంతం చేయడానికి ప్రతి సహాయంచేసిన విశ్వ బ్రాహ్మణులు వారందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నరసింహ చారి, శ్రీధర్ చారి, మహేష్ చారి, రాజేష్ చారి, హేమంత్ చారి, వీరాచారి, భవన్నారాయణ శ్రీనివాస్ చారి, శంకరాచారి, రమేష్ చారి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ములుగు జిల్లా నాయకుడు కోగిల మహేష్ డిమాండ్

**ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250 అడుగుల ఇంటి స్థలం మరియు 25వేల రూపాయల గౌరవ పెన్షన్ అందిస్తామన్న హామీని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే అమలులోకి తీసుకురావాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించి వారి జీవితాలను కూడా పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా కళ్లు తెరిచి ఉద్యమకారుల జీవితాలు బాగుపడే విధంగా వారికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోగిల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం ఎన్నికల్లో గెలుపు ఒక్కటే మార్గంగా హామీలను ప్రతి వర్గాన్ని మోసం చేస్తుందని ఇలాగే కాలయాపన చేస్తే ఉద్యమకారులందరం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా మరోసారి తెలంగాణ ఉద్యమాన్ని తలపించే విధంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని ముందుకు పోతామన్నారు.



## ములుగు టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు

**ములుగు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి బడే నాగజ్యోతి, జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కార్యక్రమానికి హాజరై జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ మన రాష్ట్రం స్వాభిమానానికి ప్రతీక అయిన ఈ దినోత్సవంప్రతి ఒక్కరికీ సమానత్వం, న్యాయం, అభివృద్ధి దిశగా నడిపించే స్ఫూర్తిగా నిలుస్తుందనీఈ తెలంగాణ నేలపై ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం, రైతు బాగోగులు, విద్యార్థుల భవిష్యత్తు,సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతాం అని బడే నాగజ్యోతి తెలిపారు ఈ సందర్భంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ దేశ ఐక్యత, సార్వభౌమత్వం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవం మనందరికీ ఐక్యతా స్ఫూర్తిని మరింత బలపరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోరిక గోవింద నాయక్, మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, పాలెపు శ్రీనివాస్, కొమ్మనబోయిన వేణు, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న



విజయ్, మాజీ జెడ్పిటిసిలు సకినాల భవాని, తుమ్మల హరిబాబు, మాజీ ఎంపీపీలు గండ్రకోట శ్రీదేవి సుధీర్, సూడి శ్రీనివాస్ రెడ్డి, మాసరగాని వినయ్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, డైరెక్టర్లు వేల్పూరి సత్యం, బైకాని సాగర్, మాజీ ఎంపిటిసిలు గొర్రె సమ్మయ్య, ముదుతనపల్లి మోహన్, అనుముల సురేష్, గద్దం భద్రయ్య, బుల్లెట్ ఓదెలు, మధుసూదన్ రెడ్డి, కుమ్మరి చంద్ర బాబు, కాకులమర్రి శ్రీను బాబు, కన్నబోయిన రాజు యాదవ్, పుర్రి స్వరూప, గజ్జి నగేష్, దూడబోయిన శ్రీనివాస్, పాడియా చంటి, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## ఆశాలకు ఫిక్స్ డ్ వేతనం రూ.18 వేలు ప్రకటించాలి

### ఏ ఎన్ సి టార్గెట్ విధానాన్ని ఆపాలనిఆశా యూనియన్ (సిఐటీయూ)ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతి



**ములుగు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో గ్రామాల్లో అందరికీ నిరంతరం ఆరోగ్య సేవలు అందించే ఆశాలకు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం 18 వేలు ఇవ్వాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ లో మంత్రి సీతక్క కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం 18000 రూపాయలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్నా ఆరు నెలల పి ఆర్ సి డబ్బులు తక్షణమే విడుదల చేయాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆశా కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని నాణ్యత మైన యూనిఫామ్లు తక్షణమే అందజేయాలని మట్టి ఖర్చులు ప్రమాద బీమా సంబంధించిన విషయాలపై జీవో జారీ చేయాలని ఆశా ల సమస్యలపై ముఖ్యమంత్రి గారితో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. పని భారం పెరిగిందని అన్నారు. ఏ ఎన్ సి టార్గెట్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని పని భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవిత, నాగమణి, మాధవి, మంజుల, యశోద, రమాదేవి, సుజాత, రాణి, జ్యోతి తో పాటు 50 మంది ఆశా లు పాల్గొన్నారు.

## మంగపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు.

మంగపేట సెప్టెంబర్17, ప్రభాతవార్త.

మంగపేట మండలంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పర్యటించారు. మంగపేట మండలంలో బ్రాహ్మణపల్లి, లో కొలువై ఉన్న నాగులమ్మ ను దర్శించుకొని గుడి అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు, అదే విధంగా దోమెడ గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి అభివృద్ధి కోసం సాయ సహకారాలు అందిస్తానని అన్నారు, అదే విధంగా రామచంద్రునిపేట గ్రామానికి చెందిన పోటూరు శ్రీకాంత్ ఇటీవలే మృతి చెందగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మణ్ నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశ నాగరమేష్, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, జిల్లా మహిళ నాయకురాలు కొమరం ధనలక్ష్మీ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ ,పార్టీ నాయకులు యడ్లపల్లి



నరసింహరావు, చిట్టిమల్లు సమ్మయ్య, కుర్బన్ అలీ, కోరం సంతోష్, శ్రీనివాస్ చారి, కర్రీ శ్యాంబాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, పబ్బోజు సత్యనారాయణ ,మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం ,మహిళా మండల అధ్యక్షురాలు గోన్నల లక్ష్మీ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కర్రీ శ్రీను, బియ్యని శ్రీను,గొడుగు నరేష్ యర్ర వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు రూప భద్రయ్య, కోరం లక్ష్మయ్య, పాండ శ్రీను, వెంకట్ రెడ్డి, సాంబశివరావు, పుల్లారావు, యాగ్గడి అర్జున్, ఉడుగుల శ్రీనివాస్, పొదెం రాంబాబు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పరిపాలన దినోత్సవం వేడుకలు

**ప్రభాతవార్త వాజేడు** తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవం వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ అమర వీరులకు ఘనంగా నివాళు లర్పించారు. మండల కేంద్రంలోని



తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్, మండల విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మహేందర్ లు జాతీయ జెండాను ఎగరవేశారు.

## ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో**

**ప్రభాత వార్త,** ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్. శబరీష్. పి ఐపిఎస్



ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, డిసిఆర్బి డిఎస్పి కిషోర్ కుమార్, ములుగు డిఎస్పి రవీందర్, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 19న చలో గిరిజన సంక్షేమ కమిషనరేట్ ను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 17: హైదరాబాదులో ఈనెల 19 శుక్రవారం రోజునగిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని , టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పో డెం సమ్మయ్య ,రెడ్డి వాసుదేవా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనసంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయడంలో, ఆశ్రమ పాఠశాల మరియు ఉపాధ్యాయుల ఇతర సమస్యల పరిష్కారంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా సమస్యల సత్వరమే సమస్యలు పరిష్కారించాలనే డిమాండ్‌తో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు గత 3 నెలలుగా ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించాలని, గత సరౌ నుండి అనేక ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కమిషనర్, సెక్రటరీ మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికి స్పందన లేకపోవుటచే అనివార్యంగా పోరాటం చేయవల్సి వస్తోందని, ఇందుకు కమీషనర్ కార్యాలయమే కారణమని అభిప్రాయ పడుతున్నాం అని అన్నారు. అప్పటికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రానిచో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అభిప్రాయ వ్యక్తం చేశారు.

## ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎస్ఎన్ఎస్ పీపు,

మంగపేట సెప్టెంబర్17, ప్రభాతవార్త.



బుధవారం నుండి అక్టోబర్ 2 తారీకు వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని దీని యొక్క యొక్క ముఖ్య ఉద్దేశం ఏంటంటే స్పెషలిస్ట్ డాక్టర్స్ వారికిచ్చిన డేట్స్ ప్రకారము వైద్య శాలకు వస్తారు, ఆతేదీల్లో ఆడవారికి( గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న ఆడవాళ్ళు) సర్వీసెస్ ఇవ్వబడును, అలాగే చిన్నపిల్లల ను కూడా చూడబడును, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో18న గైనాకాలజిస్ట్,20న పీడియాట్రిషన్( చిన్నపిల్లల డాక్టర్)24న జనరల్ మెడిసిన్30న చెవి ముక్కు గొంతు డాక్టర్‌పైన చెప్పిన తారీకులలో స్పెషలిస్ట్ డాక్టర్స్ వస్తారు, దానికి సంబంధించిన సేవలను వినియోగించుకోవాలని, ఆశాలందరూ కూడా గ్రామాల నుంచి అందరిని పంపించవలసిందిగా బుధవారం సమావేశం పెట్టి తెలియజేయడం జరిగింది, అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది ముందు రోజు గ్రామాల్లో చాటింపు వేయించాలని సమాచారం ఇవ్వడం జరిగింది..పై సేవలు అన్నిటినీ ఆడవాళ్ళందరూ వినియోగించవలసిందిగా కోరారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ యమున, పద్మ ఆశాలందరూ పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవాన**బుధవారం మండల కేంద్రంతోపాటు, మండలంలోని (18) గ్రామపంచా యతీల్లోని, పసర పోలీస్ స్టేషన్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పసర గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్, చౌరస్తాలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజా పాలన దినోత్సవం సందర్భం గా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజన్ కుమార్ స్రుజన్ కుమార్, ఎం.పి.డి.వో. జంపాల మమత,పసర ఎస్. ఐ. అచ్చు కమలాకర్, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులు,పసర సెక్రెటరీ శరత్ కుమార్, వివిధ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ముద్ద బోయిన రాము, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, తక్కళ్లపల్లి దేవేందర్రావు, మాజీ సర్పంచ్ పాయం నారాయణ, మడి సాయి బాబా, లింగారెడ్డి, పులిగుజ్జు వెంకన్న, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సారు,,,మాపిల్లల గతేంటీ,,?

తాళం పడినబడి, పై చదువుకై వెళ్లిన పంతులు,గాలికి దుబారైన పిల్లల బతు కులు,తల్లిదండ్రులు మోర్రోని మొత్తు కున్నా ,పట్టించుకునేదెవరు,? ఒకటినుంచి 5 వరకు తరగతు ల నిర్వహన,, చదువులమ్మబడికి తాళం బతుకు చీకటి మయం,

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 17)** కలెక్టర్ సారూ,,,మాపిల్లల గతేంటి? అని కొత్తూరు( జంపంగ వాయి) గ్రామంలోని బడిపిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తు న్నారు. అక్షరాలు నేర్చి పిల్లలను విజ్ఞానవంతును చేయవలసిన బడిపంతులు బడికి తాళం వేసివెళ్లిపోయారు. బడిమూతబడింది. ఇది ఎక్కడో మారు మూల గ్రామం అయితే ఎవరిదృష్టిలో పడకపోవును. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారానికి కూతవేటున ప్రధానరోడ్డు పై ఉన్న ప్రాథమిక పాఠశాల నడుస్తుంది. మూడుతరగతులకు ఇద్దరు ఉండవలసిన బడిలో ఒకరే ఉపాధ్యాయుడు పనిచేస్తున్నారు. ఈసంఘటన వెలుగులోకి రావడంతో జిల్లాలోనే సంచలనం కలిగిస్తుంది.ఈవిషయం తెలిసి ప్రభాతవార్త కొత్తురు,బడిని మంగళ వారం సందర్శించింది. వివరాల్లోకి వెళ్లితే, పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. ..దీనంగా మారిన కొత్తురు బడి,,!!!!!!!!!!నాలుగు అక్షరాలు నేర్చి,పిల్లల బతుకులు బంగారు బాట



వేయవలసిన కొత్తురు బడిమూతబడింది. దీనిపరిస్థితి దీనంగా మారిందనే ఆరోపనలు వస్తున్నాయి. చదువులమ్మబడిలో చదువుకోవలసిన పిల్లలు ఉపాధ్యా యుడు లేకపోవడంతో బజారుల వెంబడి గాలికి తిరుగు తున్నారు. ఆట,పాటలతో చదువుకోవలసిన పిల్లల బతుకులు అంధకారం అవుతున్నాయని పేరెంట్స్, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బడికి పోవలసిన పిల్లలు బజారుల వెంబడి తిరిగుతున్నారని తల్లిదండ్రులు బాధను వెల్లడించారు. బడిమూతబడటం నడవ వలసిన బడితెరవక పోవడంతో బడికి వచ్చేపిల్లలు ఇక్కడికి వచ్చికాసేపు ఉండి ఆడుకుని ఎంతకీ బడితెరవక పోవడం తో బిక్కమొకం వేసుకుని పోతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 17:



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమును జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, దాని కనుగుణంగా నడుచుకున్నప్పుడే విజయతీరాల వైపు వెళ్తారని విద్యార్థులను ఉద్దేశించి పేర్కొన్నారు. అనంతరం అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనను కలిగి ఉండాలని అప్పుడే విజయం వారిని వరిస్తుందని పేర్కొన్నారు. తర్వాత ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, వారు సాగించిన భూ పోరాటమును విద్యార్థులకు వివరించారు. తెలంగాణలో అమరులైన అమరుల సాక్షి గా వారి అడుగుజాడల్లో నడిచి అభివృద్ధి చెందిన తెలంగాణను సాధించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.జ్యోతి, కనీసం ఫాతిమా, సంపత్ రమేష్ భాస్కర్ జీవవేణి భారతి శ్రీకాంత్ శ్రీధర్ శేఖర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది పెద్ద ఎత్తున విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఉల్లాసభరితం చేశారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు

ప్రభాతవార్త ఏటూరునాగారం సెప్టెంబర్ 17: మండల కేంద్రంలో బిజెపిమండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో భారత ప్రధానినరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సందర్భంగా కేక్ కట్ చేసి బాణ సంచ కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సామాజిక వైద్య శాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్ల బుచ్చయ్య గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గండేపల్లి సత్యం దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్ ములుగు జిల్లా కార్యదర్శి ఇక మహాలక్ష్మి స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ మండల ప్రధాన కార్యదర్శిలు కందడి ఎలేందర్, కర్నే సంపత్ మండల మహిళా అధ్యక్షురాలు పలకగంగ సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య,



ఇరుస వడ్ల భూమయ్య మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి, దుర్గం దుర్గారావు,అటిక నాగేశ్వరరావు మండల కార్యదర్శిలు నరాల రవి ,ఎట్టి లక్ష్మయ్య,ఇర్స వట్ల జగన్ మండల యువమోర్చా అధ్యక్షులు పెయ్యాల రాకేష్ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి లొట్ల పిట్టల అజిత్ మండల నాయకులు ఆత్మూరి ప్రేమలత ,పూణెం రమేష్ , దుర్గం శ్రావణ్, చెన్న నరేష్ బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ, పడిదల సురేందర్, బోడ రాజు, ననుబోతుల మనోహర్ , వలస రాజేష్, శ్రీరామ్ రవి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ

**గోవిందరావుపేట ప్రభాతవార్త** బుధవారంమండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్రజాపాలన దినోత్సవం సందర్భముగా మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ మరియు ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ ప్రజలందరికి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ,ఆపరేషన్ పోలో కింద “పోలీసు చర్య“ తర్వాత హైదరాబాద్ సెప్టెంబర్ 17, 1948న ఇండియన్ యూనియన్‌లో విలీనం అయింది. కొందరు దీనిని నిజాం పాలన నుండి విముక్తిగా అభివర్ణిస్తుండగా, మరికొందరు దీనిని ఇండియన్ యూనియన్‌తో విలీనం అని పిలుస్తారని,తెలంగాణ ప్రజలందరికీ ప్రజా పాలన మరియు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ దినోత్సవం

**ప్రభాత వార్త వాజేడు** మండల కేంద్రం లో విశ్వ కర్మ జన్మదిన సందర్భంగా విశ్వకర్మ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలం లోని విశ్వకర్మ లు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచానికి వృత్తి విద్యా కలలను పరిచయం చేసిన మొదటి ఇంజనీర్ అని ఆధునిక ఆర్కిటెక్చర్ అని కొనియాడారు విశ్వకర్మ లు ఈ దేశానికి 1000 రకాల కళలు పరిచయం చేశారాని వారు లేకుండా ఈ ప్రపంచాన్ని ఊహించుకోవటం కష్టం అని అన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు విక్రాంత్, తల్లడి ఆదినారాయణ, బిజెపి నాయకులు దంతులూరి గిరీష్ పాత్రికేయులు వరప్రసాద్, దావూద్, విశ్వకర్ములు వేల్పూరి శ్రీనివాస్, కొత్తగట్టు శ్రీనివాస రావు,నాయకులు , యాలం సుబ్బయ్య,షణ్ముఖ చారి, కల్లూరి వినోద్, చెన్నం ఎల్లయ్య, అనుముల సంజీవ్, బోదెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు

